
జ్యోతి

ఏప్రిల్ - 68





డి.వి.యస్.ప్రొడక్షన్స్
తప్పక చూడండి!
మృదు-మధురమైన శృంగారమూ
పన్నీటి జల్లులాంటి హాస్యమూ కలిసి
వెల్లువలా ప్రవహించిన ఆనందసాగరం
తిక్క శంకరయ్య
నిర్మాత: డి.వి.యస్.రాజు
దర్శకత్వం: డి.యోగానంద్
ఛాయా: జి.కె.రాము
ఆర్ట్: తోట
నృత్యం: వెంపటి-చిన్ని-సంపత్
ఆంధ్ర.సీడెడ్ విజయ
మైసూరు సదరన్ మూవీస్
నైజాం ఉషా
VIJAYA
STUDIO Ketha

తొలిమాట

బ్రతకలేక బడిపంతులన్నారు. కాని, ఈ రోజుల్లో బ్రతకగలవాడే బడిపంతులు పని చెయ్యాలి. 'కండగలిగితే తిండిగలదోయ్—కండగలవాడేను మనిషోయ్' అన్న సూక్తికి ఉదాహరణ. (100)

☐

రోడ్ సైడ్ రోమియోలకు గుణపాఠం (85)

☐

చిత్రలోకంలో విచిత్రాలు (81)

☐

తెలియక చేసినా తప్పు తప్పే. దాని ఫలితం ఒక్కొక్కసారి హృదయానికి మానని గాయం చేస్తుంది. (50)

☐

ప్రసిద్ధ వ్యక్తుల ఛలోక్తులు (96)

☐

పేపరులో పేరుకోసం ఎన్ని తిప్పలు? (17)

వాసిరాజు ప్రకాశం

సుచిత్ర మాసపత్రిక
బకింగ్ హాంపేట పోస్టు
విజయవాడ-2

విడిప్రతి వెల
80 పైసలు

ఏడాది చందా
9-50 రూపాయలు

సంపుటి 6
ఏప్రిల్ 1968
సంచిక 4

మేనేజింగ్ ఎడిటర్
వి. వి. రాఘవయ్య

ముఖచిత్రం :
ఉదయశ్రీ పిక్చర్స్ వారి
'అమాయకుడు'లో దృశ్యాలు

ఉత్తరాలు

మార్చి నెల జ్యోతిలో అత్యంతం ఆకర్షించిన శీర్షిక "రాగరంజని." ఈ నాటికి మా కోరిక ఫలి చింది. ఏనాటినుండో "లత" కోసం ఎదురు చూస్తున్నాము. పి. బి శ్రీనివాస్ చాలా అద్భుతంగా వ్రాశారు.

చిన్నచిన్న కథల పోటీలో మీరు చేసిన మార్పు మాకు నచ్చలేదు.

సోమయాజుల లలిత, లక్ష్మి,
విశాఖపట్నం.

శ్రీనివాస్‌గారు లత పాడిన పాటలను వరుసగా వ్రాస్తూ "టింటింకర్‌తే ప్యారే" (చిరాగ్ కహా, రోష్‌నీకహా) అని వ్రాశారు. కాని పాట మొదటి చరణం "టింటిం కర్‌తే తారే" అని ఉండాలి.

ఎల్. గ్లాడ్‌స్టన్, భీమవరం.

మార్చి జ్యోతిలో పద్మశ్రీ రామారావు గురించి పలువురు ప్రముఖులు వెలిబుచ్చిన అభిప్రాయాల్ని ప్రచురించడం ముదావహం. "రాగరంజని" లో "జతలేని లత" వ్యాసం మా లాంటి సంగీతప్రియుల హృదయాలపై పన్నీరు చిలికినట్లుంది. గాయకుడుగా శ్రోతల్ని ఆకట్టుకున్న "గాన సమ్రాట్" వ్యాస రచయితగా కూడా మమ్మల్ని అలరించారు. అయితే ఒక చిన్న పొరపాటు. "ముఝే నా బులా" పాట "స్వర్ణ సుందరి" లోదని వ్రాశారు కానీ అది "సువర్ణసుందరి" లోనిది.

ఎస్. సత్యనారాయణ,
ఖర్గపూర్.

శ్రీ పి.బి. శ్రీనివాస్ "లత" గూర్చి వ్రాసిన వ్యాసం అంతా బాగానే వుందికాని, కొన్ని "కమిట్ మెంట్స్" మాత్రం "ఓపెన్ ఫర్ ఆర్గ్యుమెంట్." ఒక సందర్భంలో, "అందాజ్" లో పాట గురించి వ్రాస్తూ "ఆ పాట విని మతులు పోగొట్టుకోని సన్మతులుండరు" అన్నారు. ఆ మాటలు అనటానికి శ్రీనివాస్‌గారికి జనంమీద ఉన్న హక్కు ఏమిటి ? ఆ పాట బాగుండవచ్చు (నిజానికి ఆ పాట నాక్కూడా చాలా ఇష్టం) కాని అది నచ్చనివాళ్ళందరిది "సన్మతి" కాదనడం బాగాలేదు.

ఎ. ఎస్. ప్రసాద్,
రాజమండ్రి.

"గోమతి" సీరియల్‌లో రచయిత్రి "గోమతి" పాత్రను చాలా ఉదాత్తంగా పోషిస్తున్నారు. ప్రకృతి సౌందర్యాన్ని "ఇంప్రెషనిస్టిక్" రీతిలో నవలకు తగు పూర్వరంగంగా ఉపయోగించుకోవడంలో రచయిత్రికి గల నేర్పు గమనించతగినది. భాష స్వచ్ఛంగా అప్పుడే విచ్చిన గులాబివలె సుకుమారంగా ఉంది.

ఇలాంటి ఇతివృత్తంతో కూడిన నవలలంటే నాకెంతో ఇష్టం

కుమారి బి. బాలామణి,
నెల్లిపర్తి.

నమస్తే. నమారుగా ఒక ఏడాది క్రితంనుంచీ జ్యోతిలోని కథలస్థాయి దిగజారిపోయిందని అభిప్రాయపడుతున్న నా అభిప్రాయాన్నిమార్చి, ఈ ఉత్తరాన్ని రాయడానికి ప్రేరేపించింది 'మార్చి' నెల సంచిక.

గొల్లపూడి మారుతీరావుగారి 'రోమన్ హాలీడే' కథావీధిలో మెలురాయి. కథలో లోపించిన సహజత్వాన్ని మరిపింపజేసింది ఆయన శైలి. ఈ మధ్యవచ్చే క్రొత్త రచయితలు ఇంకా పాతరచయితల స్థాయికి చేరుకోలేక పోయారని ఈ కథ చక్కగా నిరూపించిందని "నేను అన్నలు చెప్పను." (సారీ మారుతీ రావుగారూ. మీ వాక్యం వాడాను) ఇక 'గులాబీ' పువ్వులాగే థీమ్ పాతదే అయినా జయంతిగారు చెప్పే విధంలోని చక్కని లాజిక్ దానికి చిక్కని పరిమళాన్నిచ్చింది. అలాగే 'చలిమంట'లోని కొస మెరుపు కథకి ప్రాణం— ఇవీ నాకు నచ్చినవి.

పి. బి. శ్రీనివాస్ అన్నా ఆయన పాటలన్నా నాకు చాలా ఇష్టం. కాని ఆయన 'జతలేని జత' వ్యాసంలోని ఆత్మనింద, పరస్తుతి నాకు నచ్చలేదు. నాకు నచ్చనిది ఇంకోటి కూడా వుంది. అది ఇంత మంచి కథలని మీరు ఇప్పటిదాకా ప్రచురించక పోవడమే.

కె. రఘురామం,
హైదరాబాదు.

'జ్యోతి' మార్చి సంచిక పున్నమి చంద్రుని నిండుదనాన్ని కలిపుంది "హిమబిందు", "గులాబీ" లాంటి కథలతో, 'ప్రముఖుల హాస్యాలు' 'చిత్ర (వి) చిత్రాలు' 'రాగరంజని' లాంటి సర్వజన రంజకమైన శీర్షికలతో నేటి మన రాజ్యాంగ పరిస్థితిపై మీ సంపాదకీయంతో మమ్మెంతగానో ఆకర్షించింది.

వి. వి. స్వామి,
కరీంనగరం.

హిమబిందు' కథానిక చాలా బాగున్నది రచయిత్రి 'తటవర్తి'కి నా అభినందనలు. చిత్ర విచిత్రాలు చదివితే కడుపు చెక్కలా నవ్వొచ్చేస్తూంది. మీరు ప్రచురించే రచనలు ఇదివరలో కంటె ఇప్పుడు చాలా బాగుంటున్నవి.

పసల రఘునాధరావు,
తాడేపల్లిగూడెం.

మార్చి నెల 'జ్యోతి' సంచిక చాలా బాగున్నది. అందులో 'చలిమంట' కథ మరీ బాగున్నది. రచయిత ఎం. ఎస్. ఎన్. శేషగారికి నా అభినందనలు.

చోడగిరి వెంకట్రావ్,
తాడేపల్లిగూడెం.

□□□

రాజకీయాలు

స్పీకర్ల విధులు: బాధ్యతలు

ప్రపంచంలోని ఉత్తమోత్తమ రాజ్యాంగాలలో ఒకటిగా, మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి 'శ్రీరామరక్ష'గా, దాదాపు నిర్దుష్టమైనదిగా మనం ఇన్నాళ్లూ భావిస్తూ వచ్చిన భారత రాజ్యాంగం ఈ మధ్య తరచుగా అగ్నిపరీక్షలకు గురి అవుతోంది.

నిజమే. మన రాజ్యాంగం గొప్పదే; దాదాపు నిర్దుష్టమే. కాని, పూర్తిగా నిర్దుష్టంకాదు. దాదాపు ఏ అవాంతర సన్నివేశాన్ని ఎదుర్కొనడానికయినా దానిలో స్పష్టమైన సూత్రాలు వున్నాయి కాని, సుమారు పద్దెనిమిదేళ్ళ తరవాత కొన్ని కొత్తచిక్కులు ఎన్నడూ అనుకోనివి పొడచూపుతున్నాయి. రాజ్యాంగ వేత్తలను గందరగోళ పెడుతున్నాయి.

పశ్చిమబెంగాల్‌లో స్పీకరు ప్రవర్తనతో ఈ గందరగోళం ప్రారంభమైంది. అసెంబ్లీ కొనసాగకుండా స్పీకరు జయప్రదంగా అడ్డుపడగలిగాడు స్పీకరు సానుభూతి అధికార పక్షంవైపున కాక, ప్రతిపక్షంవైపున వుంటే ఎన్ని చిక్కులయినా కల్పించగలడని దీనివల్ల స్పష్టమైంది.

అదేపరిస్థితి పంజాబులో కిందటి నెల ఏర్పడింది. తనపై వచ్చిన అవిశ్వాస తీర్మానాలకు కోపగించి స్పీకరు బడ్జెట్ చర్చ జరుగుతున్న అసెంబ్లీని రెండు నెలలపాటు వాయిదా వేశాడు. రాజ్యాంగంలో తనకున్న అధికారాలను వినియోగించి గవర్నరు ముందు అసెంబ్లీని ప్రొరోగ్ చేసి, తరవాత ఆర్డినెన్సు ద్వారా సమావేశం చేసి బడ్జెట్టు చర్చ ముగిసేవరకు వాయిదా పడరాదని ఆదేశించవలసి వచ్చింది. అయినప్పటికి స్పీకరు అసెంబ్లీని



తిరిగి వాయిదా వేశాడు. అతని వాయిదా చెల్లనేరదని చెప్పి అధికార పక్షం డిప్యూటీ స్పీకరు సహాయంతో అసెంబ్లీ సమావేశాన్ని కొనసాగించి బడ్జెట్ వ్యవహారాన్ని ఒక గంటలో ముగించింది.

ఈ ఉదంతంతో రాజ్యాంగం ప్రకారం స్పీకరుకున్న అధికారాలేమిటి అన్న వివాదం మరొకసారి రచ్చకెక్కింది. స్పీకరుగా ఎన్నికయిన వ్యక్తి అతని ఎన్నికకు ఏ పార్టీ మద్దతు కారణమైనప్పటికీ, నిష్పక్షపాతంగా, పార్టీలకు అతీతంగా వ్యవహరించాలనేది సుస్పష్టమే. శాసనసభ సమావేశానికి అధ్యక్షత వహించి, కార్యక్రమాలను నియమబద్ధంగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా నడిపించడం అతని విధి. కాని, ఒక చిక్కు ఏమిటంటే అతని అధికారాలను సందేహానికి తావు లేకుండా రాజ్యాంగం నిర్వచించలేదు. అందుచేత స్పీకరుకు సంబంధించిన రాజ్యాంగ సూత్రాలను రకరకాలుగా వ్యాఖ్యానించడానికి వీలు కలుగుతోంది.

శాసనసభకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణలో స్పీకరుకు అనియమితమైన అధికారాలున్నాయా? తన ఇష్టంవచ్చినట్టు సభను వాయిదా వేయవచ్చునా?

గవర్నరు అధికారాలేమిటనే విషయంకూడా ఈ మధ్య చర్చనీయాంశమైంది. పశ్చిమబెంగాల్‌లో అజయ్‌ముఖర్జీ ప్రభుత్వానికి, గవర్నరుకు మధ్య వివాదం వచ్చింది. అలాగే పంజాబులో స్పీకరు వాయిదా వేసిన అసెంబ్లీని గవర్నరు ముందు ప్రొరోగ్‌చేసి తరవాత సమావేశం చేసి వాయిదా పడకుండా చూడడానికి ఆర్డినెన్సు జారీచేయవలసి వచ్చింది.

మొత్తంమీద ఈ గందరగోళాన్ని సరిచేయడానికి త్వరలో ప్రయత్నం జరగాలి. స్పీకర్ల విధులను, అధికారాలను సందేహానికి అవకాశం లేనివిధంగా నిర్వచించాలి. లేకపోతే బెంగాల్, పంజాబులలో జరిగిన ఉదంతాలు మిగిలినచోట్ల కూడా జరుగుతూపోతే, మాటిమాటికి రాజ్యాంగ ప్రతిష్టంభన తప్పదు.

* * *

బీహారులో తిరిగి ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడింది. మహామాయా ప్రసాద్ ప్రభుత్వాన్ని పడగొట్టి కాంగ్రెసు మద్దతుతో ఏర్పడిన శోషిత్‌దళ్ ప్రభుత్వం 47 రోజుల పాటు సాగింది. ఇంతలో కాంగ్రెసు నుంచి చీలిపోయిన కొందరు ఫ్రంట్‌తో కలిసి శోషిత్‌దళ్ మంత్రివర్గాన్ని అవిశ్వాసతీర్మానంద్వారా పడగొట్టారు. దీనితో యునైటెడ్ ఫ్రంట్‌కు తిరిగి మెజారిటీ వచ్చింది. కాంగ్రెసునుంచి చీలిపోయిన వారి నాయకుడు శ్రీ భోలాపస్వాన్ శాస్త్రి ముఖ్యమంత్రిగా కొత్తమంత్రివర్గం ఏర్పడింది.

ఈ కొత్తమంత్రివర్గం ఎన్నాళ్ళుంటుందో చెప్పలేము. శ్రీ భోలా

పస్వాన్ ప్రస్తుతానికి ఫ్రంట్ నాయకుడుగా ఎన్నికైనప్పటికీ. ఆయన్ని మిగిలినపార్టీలు ఎన్నాళ్ళు సమర్థిస్తాయి, వాటినాయకులకు, ఆయనకు విభేదాలు రాకుండా ఎన్నాళ్ళు ఆగుతాయి అన్నది అనుమానం. ఫ్రంట్ పార్టీలలో ఒకటయిన భారతీయ క్రాంతిదళ్‌లో అప్పుడే లుకలుకలు పుట్టాయి. శాసనసభ్యులు పార్టీలు మారే జాడ్యం కొనసాగినంతవరకు ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఎన్నాళ్ళుంటుందో ఎప్పుడూ సందిగ్ధంగానే వుంటుంది.

ఈ రాజకీయ సంక్షోభాలు ముఖ్యంగా అయిదు రాష్ట్రాలలో — పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, హరియానా, పంజాబు — జరుగుతున్నాయి. కాంగ్రెసుకు మెజారిటీ రాకపోవడం, వచ్చినా ఏ కొద్దిమంది శాసనసభ్యులు పార్టీమారినా ప్రభుత్వాలు కూలిపోవడం, మిగిలిన పార్టీలు తమలో తాము కుమ్ములాడుకుని తమ ప్రభుత్వాలకు తామే ఎసరు పెట్టుకోవడంతో ఈ సంక్షోభాలు ఏర్పడుతున్నాయి. ప్రజలు ఏ పార్టీని అసందిగ్ధమైన మెజారిటీతో గెలిపించకపోవడం ఇందుకు ముఖ్యకారణం. కాగా, కాంగ్రెసులో ప్రబలిన అవకాశవాదం, అంతర్విభేదాలు మరొక కారణం. పార్టీల మార్పిడి జాడ్యానికి

కాంగ్రెసువాదులే ప్రధాన కారణం. అందుచేత వచ్చే ఎన్నికలనాటికి కాంగ్రెసు చాలా రాష్ట్రాలలో శుభ్రంగా తుడుచుకుపోయినా ఆశ్చర్యం లేదు.

* * *

రైలు ఛార్జీలతోపాటు రైలు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. రైల్వేసిబ్బంది సామర్థ్యం మాత్రమే తగ్గిపోతోంది. చిన్నవైతేనేం, పెద్దవయితేనేం రైలు ప్రమాదాలు పరిపాటి అయిపోయాయి.

క్రిందటి నెల ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక ఘోరప్రమాదం జరిగింది. నెల్లూరు సమీపంలో తిరుపతి వెడుతున్న బస్సును పట్టాలమీద వుండగానే ప్యాసెంజర్ రైలు బండి ఢీకొట్టింది. లెవెల్ క్రాసింగులు దేశంలో కొన్నివేలు వున్నాయి. వీటివద్ద సరియైన ఏర్పాట్లు లేకపోవడంవల్ల ఎన్నెన్ని ప్రాణాలు బలి అవుతున్నాయో చెప్పలేము. ఏర్పాట్లు వున్నచోటకూడా ప్రమాదాలు జరిగిపోతున్నవంటే దానికి సిబ్బంది సామర్థ్యలోపం మరొక కారణం ఏముంది?

అలాగే హుబ్లీ సమీపంలో ఒక బండి స్టేషనులో వుండగానే మరొక రైలువచ్చి ఢీ కొట్టింది. ఒక బండి స్టేషనులో వుండగానే మరొక దాన్ని ఎలా రానిచ్చారో, లేక అది వచ్చే టైముకు ఈ బండిని స్టేషనులో ఎందుకు వుండనిచ్చారో ఆశ్చర్యకరం. రైల్వేశాఖ ఎంత గుడ్డి దర్బారుగా సాగిపోతున్నదో 54 మందిని బలిగొన్న ఈ దుర్ఘటన తెలుపుతోంది. పట్టాలను దాటుతున్న ప్రయాణీకుల మీదుగానే రైళ్ళు పోతున్నవంటే ఎవరిని ఏమనాలో తోచడం లేదు.

ప్రమాదం జరిగినప్పుడల్లా ప్రభుత్వం ఒక ఎంక్వైరీ జరుపుతుంది. ఎంక్వయిరీ నివేదిక దానికి అందుతుంది. దాన్ని రైల్వేశాఖలో ఎవరయినా చదవనయినా చదువుతారో బుట్టదాఖలు చేస్తారో మటుకు తెలియదు. ఎందుకంటే ప్రతి నివేదికలోను ప్రమాదాలు జరక్కుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఏవో సూచనలుంటాయి. కాని, రోజు రోజుకూ జరిగే ప్రమాదాల్ని చూస్తుంటే వాటిని ఎవరూ ఖాతరు చేయడం లేదనే అనుకోవలసి వస్తోంది.

షేక్ అబ్దుల్లా

షేక్ అబ్దుల్లాను నిర్బంధంలో వుంచినన్నాళ్లు ఆయన్ని విడుదల చేయాలన్న వాదం బలంగా వినిపిస్తుంది. తీరా విడుదల చేసిన తరవాత ఆయన్ని మళ్ళీ నిర్బంధంలోకి తీసుకోవాలని వాదం బయలుదేరుతుంది.

మనదేశంలో రాజకీయవేత్తలకు

ఇదొక పరిపాటి అయింది. ఇప్పుడు షేక్ అబ్దుల్లాను తిరిగి నిర్బంధంలో వుంచాలని, ఆయనకు వాగ్బంధం చేయాలని ఒక వాదం క్రమంగా బలపడుతోంది.

ఈ వైరుధ్యానికి షేక్ అబ్దుల్లా బాధ్యత అంతగా లేదనే చెప్పాలి. ఆయన తన అభిప్రాయాలను ఎప్పుడూ దాచుకోలేదు. నిర్బంధంలో వున్నప్పుడు కూడా ఆయన స్నేహితులద్వారా బయటికి వచ్చే సమాచారాన్ని బట్టి కాశ్మీర్ విషయంలో ఆయన భావాలు ఏమీ మారలేదని తెలుస్తూనే వుండేది. అయినా, ఆయన్ని విడుదల చేయాలనే ఒత్తిడి క్రమంగా ఎక్కువ కావడంతో కేంద్రప్రభుత్వం ఆయన్ని విడుదలచేసింది. ఇప్పుడు వాక్స్వాతంత్ర్యం లభించడంతో అబ్దుల్లా బహిరంగంగా, నిర్మొగమాటంగా తన అభిప్రాయాలను తాను వెల్లడిస్తున్నారు.

అయితే, ఆయన అభిప్రాయాలేమిటనేదే ఎవరికీ స్పష్టంగా పట్టనిది. కాశ్మీర్ సమస్య పరిష్కారానికి కీలక సూత్రం ఆయన చేతుల్లో వుందని నమ్మేవాళ్ళు కొందరున్నారు. కాని, అదేదో ఆయనగాని, ఇతరులుగాని చెప్పలేకపోతున్నారు.


అబ్దుల్లా మన వేదాంతుల్లాగా 'నేతివాదాన్ని' (ఇది కాదు, ఇది కాదు) ఆశ్రయించినట్లు కనబడతారు. కాశ్మీర్ సర్వస్వతంత్ర రాజ్యంగావుండాలా? అంటే అది కాదంటారు. పోనీ పాకిస్తాన్‌లో చేరాలా? ఉహూ. ఇండియాలోనే వుండాలా? అబ్బే, అదీకాదు. ప్లెబిసైట్ నిర్వహించి కాశ్మీరీల అభిప్రాయం కనుక్కోవాలా? 'ఉహూ. దానివల్ల సమస్య పరిష్కారంకాదు. ఇంకా ఇతర మార్గాలున్నా' యని అబ్దుల్లా అంటారు. అవన్నీ తన మనస్సులో వున్నాయంటారు. కాని, అవేవో చెప్పరు. ఇండియా, పాకిస్తాన్, కాశ్మీర్ కలిసి సామరస్యపూర్వకంగా, ఎవరికి కష్టం కలగకుండా వివాదాన్ని పరిష్కరించాలంటారు, కాని, ఎలా సాధ్యమో చెప్పరు.

తాను ఇంకా చీకటిలో తచ్చాడుతున్నానని, తనకే పరిష్కార సూత్రం తెలియడంలేదని, తన వాదానికి కాశ్మీరీలను మళ్ళించడానికి ప్రయత్నిస్తున్నానని ఈమధ్య శ్రీనగర్‌లో ఒక సభలో అబ్దుల్లాయే స్వయంగా అంగీకరించారు. కాశ్మీర్ వివాదం చాలా క్లిష్టమైంది గనుక, ఆయన అయోమయ పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. కాని, ఆయన ప్రకటనలలో కొన్నింటిని మాత్రం ఏ విధంగాను అర్థంచేసుకోవడానికి వీలులేక పోతున్నది.

కాశ్మీర్‌ను ఇండియా బలవంతంగా ఆక్రమించి వున్నదని ఆయన ఈమధ్య ఆరోపించారు. ఇది చాలా తీవ్రమైన ఆరోపణ. కాశ్మీర్‌లో భారత సేనలున్నమాట నిజమే. కాని, మన సేనలు అన్ని రాష్ట్రాలలోను వున్నాయి అందులో విశేషం ఏమున్నది? అంతమాత్రాన ఇండియా అస్సాంనో, బెంగాల్‌నో, మహారాష్ట్రనో ఆక్రమించి వుందని ఆరోపిస్తే చెలుతుందా? సందుదొరికితే కబళించాలని పాకిస్తాన్ వేచి వున్న కాశ్మీర్‌వంటి రాష్ట్రంలో సేనలు వుండకూడదని అబ్దుల్లా అభిప్రాయమా?

ఇటువంటి తలతిక్క ప్రకటనలు విన్నప్పుడు అబ్దుల్లాకు తిరిగి వాక్స్వాతంత్ర్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్న ఆలోచన తిరిగి కలుగుతూ వుంటుంది. కేంద్రప్రభుత్వానికి ఒక దృఢమైన వైఖరి లేని లోపం కూడా కనబడుతూ వుంటుంది.

□□□



పేపరులో పేరు

ఆపద్రగారు తమ గళ్ళనుడికట్టులో ఇచ్చారో లేదోగాని, ఇది ఇవ్వవలసిన క్లూ: "పేపరులో మనకి ఇష్టమైంది ఏమిటి?" అని ప్రశ్న వేసి రెండు ఖాళీలు ఇస్తే "పేరు" అని ఠకీమని రాసెయ్యచ్చు. ఎందుకంటే పేరులో పేపరు లేదుకాని, పేపరులో పేరుంది. దాన్నిగురించి రెండు ముక్కలు మనవి చేస్తాను.

"పేపరులోన నేమి పెన్నిధి యున్నది" అని గిరీశం అంటే అన్నాడుకాని నిజానికి పేరులోనే పెన్నిధి అంతా వుంది. ఎవడి పేరు వాడికి రాముని సన్నిధికంటె పెన్నిధి.

అవును. ఎవడిపేరు వాడికి బావుంటుంది — అది ఎంత చెత్తపేరయినా సరే. తన పేరు ప్రపంచంలో శాశ్వతం కావాలని ప్రతివాడు కోరుకుంటాడు. దాన్నే "పేరు" తెచ్చుకోవడమంటారు - అది చెడ్డపేరయినా మంచి పేరయినా.

కొందరు మాట్లాడుతున్నప్పుడు "నేను" అనే బదులు తమ పేరునే మాటిమాటికీ ఉపయోగిస్తారు. ఇది వినేవారికి బోరుకొట్టగల పద్ధతి. అయినా మానరు. నాకు తెలిసిన ఒక ప్రసిద్ధ నవలారచయిత్రి సంభాషణలో రెండేసి నిమిషాలకొకసారి తన పేరును తనే ఉచ్చరించకుండా మాటాడలేదు.

మరికొందరు అసమానం సంతకాలు చేస్తూ కాగితాలు ఖరాబు చేస్తారు. తమ్ముకాము అద్దంలో చూసుకున్నట్టు తమ పేరును ఎదురుగా చూసుకోవాలని వారి తాత్పర్యం.

ఇంకా కొందరు అచ్చులో పేరు చూసుకుంటేగాని తృప్తిపడరు. అందుకని అవసరం వున్నా లేకపోయినా విజిటింగ్ కార్డులు, లెటరుహెడ్డు కొట్టిస్తారు.

దీనితో కూడా చాలమందికి తృప్తి కలగదు. తమ పేరు ఎలాగయినా పేపర్లలోకి ఎక్కాలని కోరుకుంటారు. అందుకనే కొందరు పేపర్లకి కథలు రాసి పంపిస్తారు. కొందరు గేయాలు రాస్తారు. కొందరు సంపాదక లేఖలు రాస్తారు. కొందరు స్వయంగా పేపరు పెడతారు. కొందరు తొమ్మిది గంటలసేపు ఏకబిగిన డాన్సు చేస్తారు. కొందరు 72 గంటలపాటు విడవకుండా పియానో వాయిస్తారు. కొందరు ఎన్నిసార్లు ఓడిపోయినా మళ్ళీమళ్ళీ ఎన్నికల్లో

నిలబడుతూ వుంటారు. కొందరు ఎరువుల ఫ్యాక్టరీలు పెడతామని లైసెన్సులు తీసుకుంటారు. కొందరు సినిమాలుతీస్తారు. కొందరు రోదసీ యాత్ర చేస్తారు. కొందరు ముఖ్య మంత్రులవుతారు కొందరు అమెరికా వెడతారు. కొందరు గంగలో దూకుతారు కొందరు వర్ణాంతర వివాహం చేసుకుంటారు. కొందరు భూమి లోపల పదేసిరోజులు సజీవ సమాధి అవుతారు. కొందరు అమెరికా అధ్యక్షులవుతారు. కొందరు నీటి మీద నడస్తామంటారు. కొందరు విమానప్రమాదాల్లో చచ్చిపోతారు. కొందరు పువ్వులమొక్కలు పీకేస్తారు, కొందరు నిరశనదీక్ష పడతారు. కొందరు మద్యనిషేధం వుండాలంటారు. కొందరు పోస్టుకార్డుల వెల పెంచేస్తారు. కొందరు దేశసేవ చేస్తారు. కొందరు వెధవ్వేషాలేసారు. కొందరు నూటయాభైఏళ్ళు బతుకుతారు. కొందరు ఆత్మహత్య చేసుకుంటారు.

దేనికిదంతా ? పేపరులో పేరు పడడం కోసమే కాదా ?

అవును. మీరనుకుంటోంది నిజమే. పేపరులో పేరు పడడం కోసమే ఈ ముక్కలు నేను రాయడము జరిగింది. సంపాదకుల దయ వుంటే నా కోరిక నెరవేరుతుంది.

కాని, ఒకటిమాత్రం చెప్పగలను. ఈ మధ్య సన్‌మోహన్‌దాసు అనే వాడు సుప్రీంకోర్టులో చొరబడి ఒక జడ్జిగారిని కత్తిపెట్టి పొడిచాడు. ఏదోవిధంగా పేరుతెచ్చుకోవడం కోసమే ఆ పని చేశానని వాడు ఒప్పుకున్నాట్ట. వాడు అనుకున్నట్టే వాడిపేరు అన్ని పత్రికలు ప్రకటించాయి. వాడు జైల్లోపడితే పడ్డాడు కాని, వాడి ఫొటోమటుకు పేపర్లో పడింది.

నేను చేసినపని అంతకంటె ఘోరం, నేరం కాదనుకుంటాను.

— ఎ. జి. కె. మూర్తి



అపరిచిత

అప్పటికే వీధి దీపాలు వెలుగుతున్నాయి ఈ దినం కాస్త ఆలస్యం అయింది అనుకున్నాను. సనాతనకాల రాజ్యవైభవాన్ని అప్పటికి ప్రస్ఫుటిత పరిచే శిథిల శిలపై కూర్చుని హంపీ శిలా విగ్రహాలను చిత్రించటం, ఎంత సొగసైన అనుభవం! ఆ అనుభూతిలో కాలాగతి సైతం తెలియలేదు. సాయం సమయ సూర్యభగవానుని పసిడి కిరణాల కాంతిలో, తమ నెలవులకై వెడుతున్న పక్షుల కలకలా రావములతో ప్రకృతి చూడముచ్చటగా ఉన్నది

మూడు వంతులు పూర్తి గావింపబడిన చిత్రపటం నాచేతి సంచిలో

విద్యార్థుల చిన్న కథల పోటీలో
బహుమతి పొందిన కథ

వ్రేలాడుతున్నది. ఎడమ చేతిలో ఇంపీరియల్ సైజు డ్రాయింగ్ బోర్డు, సంచిలో రంగుల పెట్టె, కుంచెలు, నీటికై ఉపయోగించే సీసా, చిత్తు కాగితాలూ – కొండదిగివచ్చి ఏదో స్టేట్ బస్ అందుకుని హోస్పేట చేరేప్పటికి ప్రొద్దుపోయింది.

నే బసచేసిన హోటలు బస్టాండుకు దగ్గరగానే ఉంది. మూడవ అంతస్తులో ఆఖరిగది.

పోయిన తక్షణం కాస్సేపు విశ్రాంతి తీసుకోవాలి. ఆ తరువాత చిత్ర పరిసమాప్తి. పిమ్మట భోజనం. హోటల్ వాళ్ళు తమ పనితనమంతా చూపించి, అనవసరంగా హెచ్చించిన మేడ మెట్ల సంఖ్య ఎంతో చూడాలనిపించి, ఒక్కొక్క టే లెక్కిస్తూ పైకి వెళ్ళటం ఈ మూడురోజుల నుండి జరుగుతున్న నిత్యకృత్యం. కాని మధ్యలోనే ఏదో ఆలోచించటం లేక ఎవరికైనా 'డామ్' ఇవటం లాంటివి జరటం, నా లెక్క పొలుపోటంకూడా పరిపాటయింది రివాజుగా లెక్కిస్తూ మూడవ అంతస్తు సమీపిస్తుండగానే.. రవి ఎదరయ్యాడు. అదే హోటల్ కుర్రాడు. నన్ను చూడగానే సుపరిచితమైన ఒక చిరునవ్వు విసిరాడు.

"ఈదినం హంపీ వెళ్ళారాసార్?" మా వాడి మొదటి ప్రశ్న.

"అవున్రా బాబూ" అన్నాను.

వాడి చూపులు అప్పుడే సంచిలోని డ్రాయింగ్ పేపరుపై ఉన్నాయి.

"ఏం వ్రాశారు ? చూపిస్తారా?" అన్నాడు.

"ఇప్పుడొద్దు. రేపు ప్రొద్దుటే చూద్దువుగానీలే" అని నారూముకేసి నడిచాను.

స్విచ్ ఆన్‌చేసి, బోర్డును గోడవారగా ఉంచి, సంచిని టేబుల్‌పై పెట్టి, ఒక్క ఉదుటున వెళ్ళి మంచంపై పడ్డాను.

ఒక్క నిమిషం...

తలుపుపై వేళ్ళతో కొట్టిన టుక శబ్దం. కాస వినుగ్గానే – "ఎవరది?" అన్నాను.

అదే రవిగాడి గొంతు.

"నే నే సారె... లోపలికిరానా?" అన్నాడు.

వీడొకడు జీడిలా పట్టుకున్నాడు. ప్రొద్దున చూపిస్తానో బాబో అని మొత్తుకున్నా మళ్ళీ వచ్చాడు.

"రావోయ్! ప్రొద్దున రమ్మని

చెప్పలా?" అన్నాను. లోపలికొస్తూ వాడు నా కంఠంలోని అసహనాన్ని గుర్తించి తక్కువ

"అందకోసం కాదుసార్ నేను రావటం" అన్నాడు.

"మరి...?" ఇంకా కంఠంలో అసహనం ఉట్టిపడుతూనే ఉంది.

"మధ్యాహ్నం, మీకోసం ఎవరో వచ్చారు... మీరు రాత్రికిగానిరారని చెప్పాను... వచ్చిన తరువాత తెలపమన్నారు అప్పుడే చెప్పాల్సింది మరిచానుసార్. ఇప్పుడు జ్ఞాపకంవచ్చి.. "

నా కాశ్చర్యమైంది. నన్ను చూడాని కెవరువచ్చి వుంటారు చెప్మా. ఈ ఊళ్ళో నాకెవరూ పరిచయస్థులుగానీ, స్నేహితులుగానీ లేరు బంధువులంతకంటే లేరు. అంతలో ఆ నూతన వధూవరులజంట జ్ఞాపకానికి వచ్చింది.

మొన్న కొండపైనుండి డామ్ దృశ్యాన్ని చిత్రిస్తున్నపుడు వారి పరిచయమైంది.

అతడు ఆర్ట్స్ కాలేజీలో లెక్చరర్ట. పేరు భూపాల్ ... అహా హా భోపాల్ ...హా ... ఏదో ఒకటి మట్టిగడ్డ నవదంపతులట. ఆ అమ్మాయి మాత్రం అందంగా ఉంది– పేరు... పేరు కూడా ఎంతో ముద్దుగా వుంది – కౌముదీట.

ఆ దంపతులిరువురూ ఇంకా నా బాలాకృతి మాత్రమే దాల్చిన చిత్రాన్ని చూచి ఆకర్షితులై, వారే ముందుగా నన్ను పరిచయం చేసుకొన్నారు.

ఆ అమ్మాయి ఎంతో కుతూహలంగా పెయింటింగ్ గూర్చి నివేవో రకరకాల ప్రశ్నలు వేసింది. నన్ను తమ ఇంటికి ఆహ్వానించారు. నా అడ్రసు కూడా తీసుకున్నారు.

నేను మెడిసిన్ చదువుకున్నానని చిత్రలేఖనకై, వివిధ, అపురూప దృశ్యములకై వచ్చానని, మా కాలేజి ఎగ్జిబిషన్ అరు పోటీలలో ప్రథమబహుమతిని పొందించాలన్న ఉద్దేశ్యంతో ఇక్కడికి వచ్చానని చెప్పినపుడు –

"అందుకోసం ఇక్కడికి వచ్చారా...?" అని ఆ అమ్మాయి చాలా ఆశ్చర్యపడింది..

క్రొత్తమోడల్ చీర, చేతులులేని జాకెట్టు ఎత్తికట్టిన కేశాలంకరణ– అబ్బ! చాలా అందంగా ఉంది.

ఆయనే – ఆదే ఆ లెక్చరర్ వచ్చి ఉంటాడు.

"తెలగా పొడుగ్గా ...ఉన్నారు. మధ్యపాపిట... వెంట్రుకలను వెనక్కి దువ్వారు. సన్నని మీసకట్టు. ఔనా..." అన్నాను కుతూహలంగా వానివైపు చూస్తూ–

యు. జి. రఘువీర్
పి. పి. సి. (మెడిసిన్)
మైసూరు మెడికల్ కాలేజ్,
మైసూరు

"మిస్...? అని, ఆగి పక పక నవ్వటం మొదలెట్టాడు వెధవ.

"ఎందుకోయ్ అంత నవ్వు?" అన్నా కాస్త దబాయింపుగా.

వాడు నవ్వాపుకుంటూ "వచ్చింది మగవారు కాదు సార్ — లేడీసు—" అన్నప్పుడు, నాకింకా ఆశ్చర్యమేసింది.

అలాగైతే — కౌముదే వచ్చిందేమో...?

"వారెలా ఉంటారో చెప్తావా?" అన్నాను.

వాడు ఏం చెప్పాలా అని కాస్సేపు ఆలోచించాడు. తరువాత తలపై చేతులుంచుకొని—

"నే నంత పరీక్షగా చూళ్ళేదు సార్... అయినా తెల్లగా, పొడుగ్గా..."

(ఐతే అమే అయి ఉండాలి. లెక్చరర్ భార్య కౌముది) "కాస్త వయస్సయింది కదూ... తల నెరిసింది..." విషయం రాబట్టాలన్న ఊహతో అలా అన్నాను.

"ఐతే అయి ఉండొచ్చుసార్! నేను సరిగా చూళ్ళేదు. వస్తాసార్. క్రింద మేనేజర్ పిల్చి వాయిస్తారు" అంటూ రవిగాడు వెళ్ళిపోయినప్పుడు కాస్త వినుగనిపించింది.

భోజనం చేసేప్పుడు కూడా అదే యోచన. ఎవరై ఉంటారబ్బా? ఎవరై ఉంటారాని?

భోజనానంతరం డ్రాయింగ్ పేపరును బోర్డుపై ఉంచి, పిన్నులుగుచ్చి—ప్చ... ఎవరై ఉంటుందామె? కుంచె పట్టుకొని కూర్చున్నా, ఎందుకో "మూడ్" రాలేదు. రంగుల పెట్టె మూసిపెట్టి మంచంపై వాలాను.

కౌముదే అయి ఉంటుందని ఎందుకో మనసులో దృఢమయిన నమ్మకం కలిగింది.

ఎందుకొచ్చింది, ఒక్కర్తే...? తమ అహ్వానాన్ని జ్ఞాపకం చేయటానికి వచ్చి ఉంటుందా? లేక...?

ఆ రూపు..., అలంకరణ... మాటిమాటికి కంటికి కట్టినట్లు అగుపించసాగింది.

ఎప్పుడు నిద్రపట్టిందో, లైటు అలాగే వెలుగుతోంది. లేచేప్పటికి తలభారంగా ఉంది. లేచి, లైటు ఆర్పేశాను.

నిన్నటిరాత్రి రవిమాటలు మళ్ళీ మదిలో ఒక్కసారి మెదిలాయి. నవ్వొచ్చింది. ఎవరో ఏమో? నేనెందుకు తల పాడు చేసుకోవాలి? ఆ యోచన విడవటానికి ప్రయత్నించాను.

స్నానం, ఫలహారం పూర్తిచేసుకొని, దినపత్రిక చదువుతూ వసారాలో కూర్చున్నా. ఈ రోజు చక్కెర ఫ్యాక్టరీ చూడాలనుకొన్నాను. కాని ఏదో సోమరితనం.

నిన్న వచ్చిన అమ్మాయి, మళ్ళీ ఈ దినమెందుకు రాకూడదు? భోజనాల వేళైంది. భోజనమూ అయింది. భోజనానికి వెళ్లేటప్పుడు తలుపులు వారగా వేసి వెళ్లాను. లాక్ చేయలేదు. ఒకవేళ ఆమె వస్తే లోపల కూర్చోవచ్చు కదా అని. ఊహూ... ఎవ్వరూ రాలేదు.

మధ్యాహ్నం వినుగనిపించింది. కాని నిన్న ఆమె ఇదే వేళకే వచ్చింది! ఏమైనా అవనీ. చిత్రం వేస్తూ కూర్చుంటే సరి. కాలం వేగంగా నడుస్తుంది. కుంచె పట్టుకొని కూర్చున్నాను.

చిత్రంకూడా ముగిసింది ఎవరూ రాలేదు. వినుగు ఎక్కువైంది.

ఏదో టాకీసులో "సుమంగళి" సినిమా ఉందని వాల్ పోస్టర్సు చూశాను. చూసిన సినిమా అయినప్పటికీ ఇంకొకసారి చూడాలనిపించింది. ముందు వెనక చూడకుండా పిక్చర్‌కి వెళ్ళాను.


మొదటి ఆట వదిలేటప్పటికి తొమ్మిదిన్నర అయింది. మా రవిగాడు నన్ను తలుపు దగ్గర చూడగానే ఒక్క ఉదుటున నా దగ్గరికి వచ్చి—

"ఏంసార్... ఎక్కడికి పోయారు మీరు? మళ్ళీ వచ్చి పోయిందామె. పాపం!..."

గుండె గుభేలు మంది. ఎంత అన్యాయం జరిగింది! చేతికి చిక్కిన ముద్ద, నోటి కందనట్లైంది పని. సినిమాకు పోకుండావుంటే ఎవరో ఆ అమ్మాయి బయటు పడిపోయేది గదా అని అనుకొన్నాను.

రాత్రి రవిని పిలిచి ఓ మూల కూర్చోబెట్టుకొని—

"ఒరే రవీ! నా కోసం ఎవరో వచ్చారన్నావ్. ఎవరై ఉంటారబ్బా? వారెలా ఉంటారో నీవు కాస్త నిదానంగా తెలియపరిచితే, నేను తెలుసుకోగలను" అన్నాను మెత్తగా.



4! "ఓహో...అదా...?" అన్నాడు వాడు.

అబ్బ...జాణ ... "నిదానంగా, విపులంగా తెలుపు. రేపు సినిమాకి వెళ్దాంగాని...!" అన్నాను.

"అదే సార్, చెప్పాను గా "లేడీస్" అని! కాని మీరు చెప్పినట్లు వారు ముదుసలి కాదుసార్! ఇంకా యంగూ! ఈ దినం బాగా చూశాను.

తెల్లగా, వలచగా, పొడుగ్గా... వచ్చచీర కట్టారు. రెండు జడలు... హూ.. ఒకటి.

ఎడమచేతికి వాచీ...చాలా సేపు మీ రూము కెదురుగా నిల్చున్నారు.

"ఊఁ ఊ!" అని ఉత్సాహపరిచాను నేమా ఉత్సాహంతో.

"ఈ రూములో ఉన్నవారు ఎప్పుడొస్తారు అని అడిగాం. ఇప్పటి వరకూ ఉన్నారండీ!...ఇప్పుడే వెళ్ళిపోయారులాగుంది అన్నాను."

"ఊఁ" నా కుతూహలం తీవ్రతరమై పోతోంది.

"నిన్న కలవలేదు. ఈ దినం వచ్చినా లేరు" అన్నారు వారు.

"నేను అనుమానంగా వారు

మీకు తెలుసా అని అడిగాను"— అని ఆగాడు రవి.

"హూఁ తరువాత...తరువాత?" అని నేను కుర్చీముందుకు జరిగి ఉత్సాహంగా అడిగాను.

"దానికి వారు 'నా స్నేహితులు' అని చెప్పారు సార్! చాలాసేపు ఉంచున్నారేమో, మళ్ళీ నేను పైకి వచ్చేప్పటికి వారు వెళ్ళిపోయారు" అని ముగించాడు వాడు.

"ఛీ!...ఛీ!!..." అని తలకొట్టుకున్నాను.

వరండాలో ఆఅమ్మాయినిల్చున్న స్థలాన్ని చూపించి వెళ్ళిపోయాడు రవి. నేను చాలాసేపు అక్కడనే నిలుచుండిపోయాను.

ఆ రాత్రి కూడా నిద్ర చాలాసేపటిక్కాని పట్టిందికాదు ఆ 'అపరిచిత' కలలో కూడా వచ్చి ఎదురుగా నిల్చున్నట్లు జ్ఞాపకం.

వరుసగా రెండు దినాలు వచ్చినమ్మాయి ఈ దినం కూడా రాకమానదు అని నా నమ్మకం. హోటల్ వదలివెళ్ళరాదని, ఏదో నవల పుచ్చుకుని, రూములో నే కూర్చుండిపోయాను.

మధ్యాహ్నమైంది, సాయంకాలమైంది, రాత్రికూడా అయింది. నిద్ర ముంచుకొచ్చింది, కాని ఆ 'అపరిచిత' రాలేదు.

నాలుగవ దినం.

ఉదయం కాఫీ తాగుతుండగా— ఎలాగూ కౌముది ఇంటి అడ్రసు తెలుసు. ఎందుకు పోయి అనుమానం తీర్చుకోరాదు అనుకొన్నా.

అనుకొన్నదే ఆలస్యం, సెలూన్‌కు పోయివచ్చి, నీటుగా తలదువ్వుకొని, పైజమా, జుబ్బా ధరించి – ఎందుకో మనసొప్పలేదు– జుబ్బా, పైజమా వదలి ప్యాంట్, షర్టు టక్‌ప్ చేసకొని బయల్దేరాను.

తనీసం హోటలుకు మూడు మైళ్ళదూరం ఉంటుంది వారి ఇల్లు. ఇల్లు తెలుసుకోవటం పెమంత కష్టం కాలేదు. లెక్చరర్ వరండాలో కూర్చొని ఏదో పుస్తకం చదువుతున్నారు కాంపౌండు గేటు శబ్దం కావటంతో తలఎత్తి నన్ను చూశారు. వారికి చాలా ఆశ్చర్యమూ, సంతోషమూ అయింది.

'హల్లో! రండి, రండి..." అని లోపలికి దారితీశారు.

చాలాసేపు కళా, సాహిత్యం, రాజకీయ చర్చలు గావించాము.

కౌముది బయటకు రాకూడదా? కాఫీకూడా జవాన్ తెచ్చాడు!

ఆఖరికి మనస్సు నిలువక—"మీ శ్రీమతిగారు..." అని రాగం తీశాను.

"ఓహో!...మరిచానునుమండి. వాళ్ళ ఊరెళ్ళి నాలుగు రోజులైంది. చూడండి నేనొక్కణ్ణే" అన్నారు.

అలాగైతే నన్ను వెదుక్కొంటూ వచ్చిన ఆ 'అపరిచిత' కౌముదికాదు. అలాగైతే ఎవరామె...?

ఒకప్రక్క నిరాశ, ఇంకోప్రక్క ఉత్సాహం అధికమయింది.

దారిలో కూడా అదే యోచన!

రూముచేరాను. "హుష్ అంటూ

పనీ పాటా లేని పరమేశం గారు ఒకరోజున తీరుబాటుగా బ్లేడ్ల కంపెనీకి ఒక ఉత్తరం రాశాడు.

"మీ బ్లేడులు నేను మీ కంపెనీ పుట్టిం దగ్గర్నుంచీ వాడు తామని అనుకున్నా, నాకు గడ్డం పుట్టినప్పటి నుంచే వాడు తున్నాను. అయినా అవినాకు చాలా సంతృప్తినిచ్చేయి. మీ బ్లేడుల కన్నా మంచివని పేపర్లో చూసి ఒకటి రెండుసార్లు వేరేరకం బ్లేడులు కొందామని అనిపించింది గాని ఎందుకో అలా చెయ్యలేదు. ఎందు కంటే మీ బ్లేడు చాలా రోజు లొస్తుంది. అంతెందుకు — ఇవాళ నేను గడ్డం చేసుకున్న బ్లేడు నేను ఆర్నెల్ల నుంచీ వాడుతున్నాను, ఇంతకంటే ఏం చెప్పగలను!"

బ్లేడ్ల కంపెనీ వారు అతనికొక పార్సెల్ పంపేరు. ఉత్తరంలో "మీకు ఆర్నెల్లకు సరిపడ్డ బ్లేడులు పంపుతున్నాము" అని వుంది.

పార్సెల్లో ఒక బ్లేడు వుంది.

కుర్చీలో కూలబడ్డాను ఒక్కసారి కళ్ళు నులుముకొని తెరవగానే, ఉండలా చుట్టిన ఓ కాగితం ఆకర్షించింది నాదృష్టిని. గబుక్కున లేచి తక్కున అందుకొన్నా ఆ చీటీని. మడతలు విప్పి తెరిచాను. ముత్యాల్లాంటి పదివరుసలు! గుండె దడ... దడ — మంది. చదవసాగాను.

"నారాజా! (ఓ. మైగాడ్)

రెండు దినాలుగా మిమ్మల్ని చూడాలని వచ్చాను. కాని కలవ లేదు (ఔను, నాకు తెలుసు) చాలా విసుగనిపించింది (అయ్యో పాపం!) నాపై మీ కెందుకంత కోపం? (నాకా?) ఊరికి వచ్చినవారు ఇంటికి రాకుండా హోటల్లో దిగటమా? (మీ ఇంటి అడ్రసు ఎవరికి తెలుసు మహారాణి?) మా నాన్న ఏమైనా అనుకొంటారనా? అలాంటి దేమీ లేదు. వారు చాలా సోషియల్ మెంటాలిటీ గలవారు. మన విషయం ఇప్పుడిప్పుడే సూక్ష్మంగా తెలిపాను. నామాటకు వారెప్పుడూ అడ్డుచెప్పరు. మన పెళ్ళికి తప్పకుండా అంగీకరిస్తారు.

మధ్యాహ్నం రెండింటికి డ్యామ్ దగ్గర వెయిట్ చేస్తుంటాను. తప్పకుండా రావాలి డార్లింగ్.

ఇట్లు
నీ కామిని."

అదృష్టమంటే నాదే అనిపించింది. పెళ్ళి అయేదీ, కానిదీ తరు

వాత విషయం. మొదట ఈదిన్నారి ఎవరో చూడాలి, అనుకొన్నాను.

నాలుదినాల తలభారం తొలగిపోయింది. హుషారుగా ఈల వేసుకొంటూ భోజనానికి వెళ్ళాను. మళ్ళీ మావాడు పరిగెత్తుకొచ్చాడు.

"సార్. మరిచిపోయాను."

"మరేం భాగోతం తెచ్చావ్ రా నాయనా" అన్నా నవ్వుతూ.

"ఏం లేదు సార్. ఎవరో రాజీవ్ట మీకోసం వచ్చారు..." అని నిలిపివేసి నా ముఖం పట్టి పట్టి చూస్తూ—

"మొగాడ సార్!" అన్నాడు.

"యూ! ఫూల్! నా కామాత్రం తెలియదనుకొన్నావా?" అన్నా రానికోపంతో, వచ్చే నవ్వాపుకొంటూ. ఈ రాజీవు డెవడు నాయనా? అనుకొన్నా మదిలో. మౌనంగా భోజనం ముగించి, కిళ్ళీ వేసుకుని రూమువైపు బయల్దేరాను. తలుపు దగ్గర ఒక "అప్ టు డేట్ యంగ్ మాన్" నిలబడ్డాడు. నేరో ప్యాంట్, టెరిలిన్ షర్టు టక్ చేశాడు. టై, పాయింటెడ్ షూస్, నల్లకళ్ళజోడు, షోగ్గా తయారయాడు. నొక్కులజుట్టు ... సందేహంలేదు. కాలేజీ విద్యార్థి అయ్యుండాలి. ఇతనేనా రాజీవ?

"ఎవరు కావాలండీ?" అన్నా సౌమ్యంగా.

"చూడండి... మీరు ఈ రూము వారేనా" అన్నాడతడు అతి సౌమ్యంగా.

నేను లోపలి కాహ్వానిస్తూ "అవునండి" అన్నాను.

అగ్రోజులక్రితం నేను ఈ రూములోనే ఉన్నానండి. ఇప్పుడు వేరే హొటల్లో ఉన్నాను. ఇక్కడ అంత అనుకూలంగాలేదు. ఇక్కడబాగుంది" అన్నాడు.

"సంతోషం! నాకు ఇక్కడ బాగానేఉంది!" అన్నాను కళ్ళువిరిచినట్లు. పిడికెడో అధికప్రసంగి అనుకొన్నాను.

"అందుక్కాదండి. ఈ రూము అడ్రసు మావాళ్ళ కిచ్చాను. ఎవరయినా వచ్చారా...!" అని రాగాలు పోయాడు.

మాఖ పై కొస్తినట్లుంది.

"ఏమైనా పోస్టు గీస్టు" అన్నాడు మళ్ళా. "పోస్టేమీ లేదు. కాని ఒక చీటి!" అంటూ జేబునుండి తీసిన వెంటనే తక్కున లాక్కున్నాడు. సాంతం చదివేప్పటికి అబ్బాయి మొగం చాటంతయింది.

"ఓ! మైగాడ్...! రెండింటికి డ్యామ్‌దగ్గర!" అంటూ థ్యాంక్సయినా చెప్పకుండా సుడిగాలిలా వెళ్ళిపోయాడు.

ఎందుకోగాని మెదడులో విపరీతమయిన గందరగోళం బయల్దేరింది. మూలనున్న కుర్చీలో కూలబడ్డాను. అప్రయత్నంగా అనాలోచితంగా నానోట ఏవో పదాలు వెలువడ్డాయి.

"ఏమండీ? మీలో మీరే మాట్లాడుతున్నారు?" అన్న రవి పిలుపుతో ఉలిక్కి పడ్డాను.

"సినిమా చూశ్శేదు కదూ? చూస్తావా రవీ? ఏమన్నానేమిటి?" అన్నాను సర్దుకొంటూ.

"అపరిచిత!" □□□

ఇది అన్యాయం

వెనుకటి రోజుల గొంతుక ఏదో వచ్చి నన్ను
విద్యున్మయం చేస్తోంది
చంపేస్తోంది.
గడ్డకట్టుకు పోయిన కాసారంలో మంచుని
కరిగించి - కల్లోలాన్ని రేపుతోంది.
ఇది అన్యాయం -
నాకు చచ్చిపోయే అధికారం ఉంది
జడత్వం నా జన్మహక్కు
చీకటి నా జీవిత భాగస్వామి.
సరదాగా హాయి హాయిగా
చల్లగా వొచ్చి
నిద్దరపోతున్న నన్ను లేపి కూర్చోబెట్టి
నిండు గుండెల్లోంచి నెత్తావి కొత్తదనాలు పలికి
పండిన ప్రణయంలాంటి పెదవుల్ని
ఎండిపోతున్న నా నోటికి అందించి
గుండ్రంగా శరీరాన్ని ఆక్రమించి
కోరికల అగ్ని పర్వతాలను బద్దలు చేస్తున్న
చిలిపివాడా -
ఇది అన్యాయం.

— జానకి

టోకున ఆరుద్ర జోకులు

ఆరుద్ర, రామలక్ష్మి ఆరుద్ర కలిసి ఒక ఇంటికి విందు భోజనానికి వెళ్ళారు. విందు పూర్తికాగానే సమగ్రాంధ్ర సాహిత్య రచనోద్యోగ పర్వంలోకి వెళ్ళిపోవటానికి ఆరుద్రగారు తొందరపడుతున్నారు. రామలక్ష్మిగారు ఇంట్లో ఆడవాళ్ళ దగ్గర సెలవ తీసుకుంటూ ఎంతకీ రావటంలేదు. ఆరుద్ర వాకిట్లో గట్టిగా స్వగతం చెప్పుకుంటున్నారు.

"ఈ ఆడవాళ్ళు సెలవతీసుకోవటమంటే మన్వంతరాలు గడుస్తాయి - వయసమయే ప్రియతమ నను మరచి పోవుమా — అని పాట కూడా వినబడుతుంది."

♦ ♦

"పాట కట్టే రచయితల ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఆటకట్టుగా కనబడుతోంది మాస్టారూ."

♦ ♦



తెలుగు సినిమాల్లాగే హాలీవుడ్ సీక్రెట్ ఏజెంటు పిక్చర్లుకూడా ఒకే 'టైప్'లో రావటం బాగాలేదంటుంటే ఆరుద్ర ఒక 'రిమార్క్' ప్యాన్ చేశారు.

ఇంగ్లీషులో వస్తున్న ఏజెంట్ సినిమాలు రాసేది 'రైటరు' కాదు. 'టైప్ రైటరు' - మరి-అందుకే ఒకే టైప్‌లో వుంటాయి—

♦ ♦

శ్రీశ్రీ కవిత్వం బావున్నదంటే మనతో ముదిగొండ శివప్రసాద్ ఏకీభవించరు—

శ్రీశ్రీ కవిత్వం బాగాలేదంటే మనతో ఆరుద్ర ఏకీభవించరు—

ఆరుద్ర, శివప్రసాద్‌తో ఒకసారి అన్నారు. "బావుంది సార్! ఏకీభవించక పోవటంలో మనిద్దరం ఏకీభవిస్తున్నాం"—

—ఎం. వి. ఎల్.

మహోదయం

నేలకన్నె నెత్తురు మొయ్యదు
కాలం కన్నీరు కురియదు
శాంతి తన హద్దు చెఱప నియ్యదు
నాగరికత మొగం ముడువదు

శేముషీ శిఖరం మీద క్రొత్త సూర్యుడు
దంతుల ముఖాలమీద సంతోష సాగరాలు
భూగోళాల మీద రంగురంగుల శకుంతాలు
కోరికల మీద సరికొత్త లతాంతాలు

డబ్బులేనివాడి తబ్బిబ్బు తొలగుతుంది
ఇంటింటా ఒక కామధేనువు మెలగుతుంది
సరస్వతికి లక్ష్మీదేవి లొంగిపోతుంది
జీవిత నిఘంటువులో 'ఆకలి' ప్రాతపడుతుంది

మూఢ విశ్వాసాల ప్రభుత్వం
సమాజానికి సామ్రాజ్య మప్పగించి, పోతుంది
అంకెలు పెంచే కట్నం తాలూకు అజ్ఞానం
బట్టబయలై పోతుంది
లంకెలు వేసే లంచం తాలూకు రాయబారాలు
పరిహాసం పాలైపోతాయి
డబ్బు గడించే వందిరిసంఘం మరణశయ్యగా
మారిపోతుంది!
బళ్ళో సోమరిపోతుల అనాగరిక వినోదాలకు
స్వస్తి అవుతుంది

తంతువులు సవరించుకుంటాయి హృదయాలు
చిక్కదనం కోసం సమ్మె చేస్తాయి పాలు
మాయలోంచి, స్వప్నచ్ఛాయ లోంచి మనిషి
మళ్ళీ వాస్తవానికి బయలు దేరుతాడు!

—మిరియాల రామకృష్ణ

పనికిరాని పరిజ్ఞానం

సూర్యుడి బరువు సెకండుకు 40 లక్షల టన్నుల చొప్పున తగ్గిపోతోంది.

*

హైడ్రోజన్ అణువు పరిమాణం ఎంతో తెలుసా? అంగుళాన్ని నూరు కోట్ల భాగాలుగా చేస్తే, ఒక భాగమంత.

*

మనకు తెలిసిన నక్షత్ర మండలాలన్నిటితో కలిపి ఈ సమస్త విశ్వం యొక్క వెడల్పు (మీరు చిరాకు పడరంటేనే చెబుతాను-) నూరు కోట్ల లక్షల కోట్ల మైళ్ళు.

*

బ్రిటిష్ కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసరు ఒకాయన వేసిన అంచనా ప్రకారం మన భూమి వయస్సు 430 కోట్ల సంవత్సరాలు.

*

హిప్పోపొటమస్ అనబడే నీటి గుర్రం బరువు సాధారణంగా 2500 కిలో గ్రాములు. అప్పుడే పుట్టిన హిప్పో పిల్ల బరువు 50 కిలోగ్రాములుంటుంది.

వానరజాతి నరజాతిగా పరిణామం చెందినది ఆఫ్రికాలో అని, మొదటి మానవుడు సుమారు రెండు కోట్ల ఏళ్ళ కిందట ఆఫ్రికాలో పుట్టాడని డాక్టర్ లోవిస్ లీకీ అనే శాస్త్రజ్ఞుడు ఈమధ్య ప్రకటించాడు.

*

పిల్లలకు పాలిచ్చే జంతువులు నాలుగు వేల రకాలు.

*

1967 లో ఇండియాలో 33,339 కార్లు, 30,302 స్కూటర్లు తయారైనాయి.

*

తాబేళ్ళు చాలా పురాతన జంతువులు. అవి 23 కోట్ల సంవత్సరాల నాటివి.


*

షేక్స్పియర్ నాటకాలు షేక్స్పియర్ రాయలేదనే వాదం ఎంత వెర్రిగా తయారైందంటే – ఇంతవరకు 57 మందికి ఆ నాటకాల కర్తృత్వం అంటగట్టబడింది.

— "బాజీ"

సర్దార్జీ

పాపం సర్దార్‌జీల మీద ఎవరు ఎప్పుడు ఎక్కడ కట్టారో గాని ఎన్నో జోకులు ప్రచారంలో ఉన్నాయి.



ఇంగ్లీషులో తప్ప ఏభాషలోకి మార్చలేని జోకులు రెండు వున్నాయి.

రోము ఒలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో నాలుగవ స్థానం ఆక్రమించిన మిల్కాసింగ్ మూడవస్థానం రాక కంచు పతకం పోయినందుకు విచారిస్తూ, ఒలింపిక్ రికార్డుని 'బద్దలు' కొట్టానని సంతోషిస్తూ ఆ పోటీ ముగిసిన పిదప విశ్రాంతి తీసుకుంటూ వుండగా, ఒక పత్రికావిలేకరి "ఆర్ యు రిలాక్సింగ్" అని అడగగా "నో, నో అయామ్ మిల్కాసింగ్" అన్నాడు ఆ ఫ్లయింగ్‌సిక్.

1962 ఇండో - జర్మన్ పోటీలలో భారత ప్రతినిధి మఖన్‌సింగ్ "వార్మింగ్ అప్"లో ఉండగా "అర్ యూ ప్రాక్టీసింగ్" అని పైపత్రికా విలేకరి అన్నో తమ్ముడో అడిగిన దానికి "నో, నో అయామ్ మఖన్‌సింగ్" అన్నాడు, ఆ పరుగు ప్రవీణుడు.

కుతుబ్ మీనార్ మీదనుంచి ఢిల్లీ సౌందర్యం చూసి ఆనందిస్తోన్న ఒక సర్దార్‌జీ చేతివాచీ క్రింద పడింది. క్రిదికి పరుగెత్తుకు వస్తోన్న ఆ సర్దార్‌జీని ఒకరు "ఏమిటి కథ" అని అడగగా "నావాచీ పడుతోంది.



క్రింద పడకుండా పట్టుకోవాలి". అన్నాడు. "ఏమిటి?" అని అడిగిన వ్యక్తి ఆశ్చర్యపడగా "నావాచీ పదిహేను నిమిషాలు స్లో, తెలుసా" అన్నాడు.

ఒక సర్దార్‌జీ ఈ కాలికొకరంగు మేజోడు, ఆకాలికి ఇంకొక రంగు మేజోడు వేసుకోగా అది కనిపెట్టిన



ఒకరు ఆవిషయం గుర్తుచేయగా ఆ సర్దార్‌జీ "అరే, ఇంట్లోకూడా ఇటువంటి జత ఒకటి వుందే" అని ఆశ్చర్యపోయాడు.

సర్దార్‌జీలకు లభించిన కీర్తికి భారతరక్షణ మంత్రిగా వ్యవహరించిన ఒక సర్దార్‌జీనే 'చరిత్రకారులు' కారణంగా చెప్తున్నారు. ఆ చరిత్ర నుంచి రెండు ఉదాహరణలు:

కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిగినపుడు "భారతదేశం తన సైన్యాన్ని, వాయుబలాన్ని, నౌకాదళాన్ని పంపి కాశ్మీర్‌ని రక్షిస్తుంది" అని సర్దార్‌జీ చెప్పారట.

ఒకసారి సదరు సర్దార్‌జీ ఒక విందు భోజనానికి హాజరవగా నెహ్రూ "మీ మేజోళ్ళు బాగా మాసిపోయినట్లున్నాయి. వాసన వేస్తున్నాయి. వేరే జత ధరించి రండి" అని కోరారు. సర్దార్‌జీ తిరిగి వచ్చాక కూడా పాత వాసనే మళ్ళీ కొట్టగా నెహ్రూ అనుమానంగా సర్దార్‌జీ కేసి చూడడం జరిగింది. సర్దార్‌జీ క్రొత్తమేజోళ్ళు ధరించానని రుజువు పరుచుకుంటూ 'నమ్మరని పాతమేజోళ్ళు కూడా తెచ్చా, ఇవిగో" నని కోటుజేబులో నుంచి ఆ జత తీసి చూపించారు.

ఒక ఫోక్స్ వాగన్ కారుని డ్రైవ్ చేస్తోన్న సర్దార్‌జీ కారు ఆగిపోగా బోనెట్ ఎత్తిచూశాడు. అందులో ఇంజన్ కనిపించలేదు. ఆశ్చర్యపోయాడు. ఇంతలో ఇంకొక సర్దార్‌జీ అదే మాదిరి కారులో ఆ దోవలోనే వెళ్తూ విషయం తెలుసుకుని "నా కారులో ఒక స్పేర్ ఇంజను వుం"దని 'బూట్' (కారు వెనుకభాగం) తెరచి చూపించాడు. జర్మనీలో తయారయే ఫోక్స్‌కార్లకి ఇంజన్ వెనుకభాగంలో వుంటుంది!



ఇంతకంటె ఎక్కువ వ్రాస్తే ఏ సర్దార్ అయినా ఖబడ్దార్ అనగలడు. మరి జవాబ్దార్ ఎవరు?

—బోడపాటి కృష్ణవేణి.

□□□



"వెంటనే బయల్దేరిరా. ముఖ్యమైన పనుంది." అనే పొడి ముక్కల్తో టెలిగ్రామిచ్చేరు మా వాళ్ళు. "ఎంత ముఖ్యమైన పనో, ఏంకథో" అనుకుంటూ అదుర్దాగా ఆఫీసుకి సెలవుపెట్టి, ఆరాత్రే బయల్దేరి నాగపూర్‌నించి విజయవాడ వచ్చేశాను.

ఇంటికి చేరుకున్న తర్వాత తెలిసింది, అదంతా పెళ్ళిచూపుల తతంగమని. "ఇందుకా నన్ను టెలిగ్రామిచ్చి పిలిపించేరు? ఫలాని విషయమని రాస్తే మీ దేంపోయింది? ఏం కొంప మునిగిందోనని నేను వెంటనే ప్రయాణమయ్యాను" అన్నాను మా అమ్మతో.

"ఫలాని విషయమని రాస్తే నువ్వొస్తావుట్రా నాయనా? అమాట కొస్తే గతంలో నువ్వెన్నిసార్లు వాయిదా వెయ్యలేదు? కాని ఈ సారిమాత్రం నువ్వు తప్పించుకుపోలేవు. లలితాంబగా రమ్మాయి లక్షణంగా వుంటుంది. తల్లిదండ్రులకి ఒక్కతే కూతురు. పైగా బి. ఏ. ప్యాసయింది. చాలా తెలివైన పిల్ల. ఇంతకన్నా మంచి సంబంధం దొరకాలంటే మావల్లకాదు" అంది మా అమ్మ.

"అంత అసాధారణమైన సంబంధమన్నమాట" అని ఆశ్చర్యం నటించి, "ఆ అమ్మాయి బి.ఏ. ప్యాసయి ఎన్నాళ్ళయింది?" అని అడిగేను.

"ఏడాదయింది. నువ్వు చదివిన కాలేజిలోనే చదివిందట; నీకు తెలీదేమో. పేరు దుర్గ. హిందీలో 'విశారద' కూడా ప్యాసయింది."

"ఏమో జ్ఞాపకం రావడంలేదు. ఆ అమ్మాయి నాకు జూనియరయి వుండాలి. ఇంతకీ పెళ్ళిచూపులకి మీరు నిర్ణయించిన రోజేది?" అన్నాను.

"రేపు చాలా మంచిరోజు. అందుకేగా టెలిగ్రామిచ్చాం" అంది అమ్మ.

"రేపే ఎందుకుచూడాలి? ఇవేళగాని, ఎల్లుండిగాని ఎందుకు చూడకూడదు? చూస్తే ఏమవుతుంది? తెల్లటి అమ్మాయి నాకంటికి నల్లగా కనిపిస్తుందా? మధురమైన ఆమె స్వరం గార్దభస్వరంగా మారుతుందా?" అని అడిగేను చిలిపిగా.

"అల్లరి మొదలెట్టేవా?" అంది మా అమ్మ. "ఎందుకని అడిగితే నేనేమీ చెప్పలేను. మంచిరోజంటే మంచిరోజే. మిగతారోజుల్లో పనులు సవ్యంగా జరుగుతాయనే నమ్మకం లేదు."

"నాకుతెలీకడుగుతాను. దేవుడుగారు సృష్టించిన రోజుల్లో కొన్ని మంచివిగానూ, కొన్ని చెడ్డవిగానూ

ఎందుకు మారిపోతాయమ్మా ?' అన్నాను నవ్వుని దాచుకుంటూ.

'నాకు తెలుసు. నువ్విలా అతి తెలివి ప్రశ్నలారంభిస్తే అంతుండదని' అంది మా అమ్మ. 'ప్రయాణంలో బాగా అలిసిపోయావు. కాస్సేపు రెస్టు తీసుకో' అని వెళ్ళిపోయింది.

*   *   *

నిద్ర లేచేటప్పటికి సాయంత్రం నాలుగయింది. అప్పటికే నేనొచ్చేనని తెలిసి కాబోలు మా పెదనాన్నగారమ్మాయి సీత మా యింటికొచ్చింది. సీత నా కన్నా నాలుగేళ్ళు చిన్న. రెండేళ్ళక్రితమే పియుసి ప్యాసయి చదువు మానేసింది.

నేను నిద్రలేవగానే, 'అన్నయ్యా వెంటనే బయల్దేరాలి నువ్వు' అంది సీత.

'ఎక్కడికి ?'

'మాయింటికి.'

'క్రిష్ణ ఒడ్డుకి షికారు వెళ్దామనుకుంటున్నాను, రేపొస్తాన్లే' అన్నాను.

'కాదన్నయ్యా. నువ్వు తప్పకుండా రావాలి. ఇవాళే, ఈ సాయంత్రమే రావాలి. దుర్గ నీతో చాలా ముఖ్యంగా మాట్లాడాలంది.'

'దుర్గా? ఏదుర్గ?' ఆశ్చర్యంగా అడిగేను.

'నువ్వు రేపు చూడబోయే అమ్మాయే. నా స్నేహితురాలు కూడాను' అంది సీత.

'చిత్రంగావుందే. ఏంమాట్లాడుతుంది నాతో ?'


'ఏంమాట్లాడాలని అడిగితే చెప్పలేదు. 'మరోలా అనుకోకపోతే ఒక్క అరగంట కాలాన్ని నాకోసం వృథాచెయ్యమని మీ అన్నయ్యగారితో చెప్పు' అంది. పైగా మా యింట్లో వాళ్ళంతా 'ఫస్ట్‌షో'కి వెళ్తున్నారు. నిర్భయంగా మాట్లాడుకోవచ్చు' అంది సీత.

నా కిదంతా కొత్త అనుభవంలా అనిపించింది. ఆసక్తికూడా కలిగింది. వెళ్దామనే నిర్ణయించుకున్నాను. ఇద్దరమూ సత్యనారాయణపురం బయల్దేరేం.

దార్లో దుర్గని గురించిన వివరాలు చెప్పింది సీత. దుర్గ స్వతంత్రాభిప్రాయాలు కల అమ్మాయట. ఆ మధ్య ఏదో ఒక చక్కటి సంబంధం వస్తే, 'అబ్బాయి పైకి అందంగానే వుంటాడు కాని తెలివి మాత్రం శూన్యం' అని కామెంట్ చేసిందట స్నేహితురాళ్ళ దగ్గిర.

నాకు తెలీకుండానే నాలో పట్టుదల పెరిగింది. 'ఇంత ప్రత్యేకమైన వ్యక్తిత్వం వున్న అమ్మాయిని పెళ్ళి చేసుకోవడం జీవితంలో చెప్పుకోదగ్గ మలుపు' అనిపించింది.

మేం మా పెదనాన్నగారింటికి చేరుకున్న అరగంటకల్లా దుర్గ వచ్చింది. రూపం దృష్ట్యా చూస్తే ఆమె అందగత్తె అనడంలో సందేహం లేదు. కాని ఆమె కళ్ళలో



మాత్రం ఇతర స్త్రీలలో అరుదైన దృఢత్వం కనిపించింది.

సీత లాంఛనంగా దుర్గని నాకు పరిచయం చేసింది. ముగ్గురం కూర్చున్నాం.

'మీరు నాకు బాగా తెలుసు. కాలేజిలో నేను మీకు జూనియర్ని. జ్ఞాపకం వున్నానో లేనో!' అంది దుర్గ.

ఆమె ధోరణికి ఆశ్చర్యపోయేను. 'క్షమించాలి. జ్ఞాపకం రావడం లేదు' అన్నాను.

కాస్సేపు ఎవరమూ మాట్లాడలేదు.

చివరికి సీతే అంది 'ఏమిటిదుర్గా నిశ్శబ్దంగా వుండిపోయావు?'

చిన్నగా నవ్వుతూ 'ఎలా ప్రారంభించాలా అని ఆలోచిస్తున్నాను' అంది దుర్గ.

ఆ అమ్మాయి అంత జంకు లే

కుండా మాట్లాడగలదని నేననుకో లేదు.

ఏదో నిశ్చయానికొచ్చినట్టు తల పంకించి, నావైపు తిరిగి అడిగింది దుర్గ! 'చూడండి, పేరొచ్చిన రచయితలు చాలా మంది ఆరంభదశలో తాము రాసిన కథల్ని, వాటిలోని అభిప్రాయాల్ని తలుచుకుని తరచూ సిగ్గుపడుతూంటారు మీకు తెలుసా?'

'అవును' అన్నాను నేను. 'అది వాళ్ళ రచనా ప్రగతికి నిదర్శనం కూడాను.'

'మీకలాంటి అనుభవం అవుతూంటుందా?'

'అంటే...?'



'అంటే, మీ గత రచనల్లో అపరిపక్వత వుందని మీ రెప్పుడైనా అనుకున్నారా?' అని అడిగింది దుర్గ.

'అనుకోలేదు' అన్నాను.

'ఐతే ఆ రచనల్లో ఏ దృక్పథాన్ని చూపించేరో దాన్ని ఇంకా మార్చుకోలేదన్న మాట' అందామె.

'ఎందుకు మార్చుకోవాలసలు?' అన్నాను.

'చెబుతాను' అని మొదలుపెట్టింది దుర్గ. 'చదువుకునే రోజుల్లో మీరు కాలేజి మేగజైన్లో 'థామస్ హార్డీ' మీద ఒక వ్యాసం రాశారు. అందులో మీరు 'హార్డీ'ని నవలా రచయితగా ఆకాశాని కెత్తేశారు. అంతటితో ఆగకుండా, 'హార్డీ'ని 'ప్రపంచానికి వెలుగిచ్చే మేధావిగానూ, అపూర్వసత్యాన్ని చూసిన వేదాంతిగానూ, నిద్రపోయే ప్రపంచాన్ని మేల్కొల్పగల వైతాళికుడిగానూ చిత్రించేరు అవునా?'

అవునని అంగీకరించేను, ఆమె జ్ఞాపకశక్తికి ఆశ్చర్యపోతూ.

'ఐతే నే నొకటడుగుతాను. హార్డీ గొప్ప రచయితే కావచ్చు. కాని నాలుగు విషాదాంతపు నవలలు రాసిన ప్రతివ్యక్తీ మేధావి అనగలమా? జీవితంలో దుఃఖాన్ని మాత్రమే చూసే మనిషి వేదాంతి అవుతాడా?' అంది దుర్గ.

చిరునవ్వుతో జవాబిచ్చేను. 'నాలుగు నవలలు రాసి మేధావులయ్యేవాళ్ళ సంగతి నాకు తెలీదు కాని హార్డీ దృక్పథం మాత్రం వాస్తవికమైంది. కఠిన సత్యాలనీ, జీవితంలోని చీకటి మజిలీలనీ హార్డీ సూటిగా చిత్రించేడు. అది అనితర సాధ్యం అనుకుంటాను నేను. కాబట్టి హార్డీని గురించి నేనప్పుడు రాసిందాంట్లో తప్పేమీ లేదు' అన్నాను.

అంతా విని, నిట్టూర్చింది దుర్గ. 'మన యువతరానికి 'పెసిమిజం' ఒక పెద్ద అర్హత అయి కూర్చుంది. కొందరికది హాబీ అయితే కొందరికది ఆయువుపట్టు. పిటీ ఏమిటంటే మీరు కూడా అటే మొగ్గారు' అంది.

సీత కల్పించుకుని అంది: 'మీ వరస నాకేమీ అర్థంకావడంలేదు. అసలు మీరు సాహిత్యంమీద చర్చ జరపడానికే సమావేశమయ్యారా?'

'ఇప్పుడేమీ ఫరవాలేదు సీతా. ఆమెని మాట్లాడనీ. టాపిక్ చాలా ఇంటరెస్టింగ్ గా వుంది' అని, 'చెప్పండి' అన్నాను దుర్గవైపు తిరిగి

'నేను సైకాలజిస్టుని కాను. ఐనా కొన్ని సందర్భాల్లో మిమ్మల్ని గమనించిన తర్వాత మీరొక నిరాశాజీవి అనిపించింది. ఉదాహరణకి కాలేజి వార్షికోత్సవాన్ని జ్ఞాపకంతెచ్చుకోండి. మీ మిత్రులు ఏదైనా పాట పాడమని కోరినప్పుడు మీరు ఎన్నో తెలుగు పాటలుండగా హిందీ పాటనే ఎందుకు ఎత్తుకోవాలి? పోనీ అందులోనైనా కొత్త పాటలన్నీ వొదిలి, సైగల్ పాటనే ఎందుకు ఎన్నుకోవాలి? ఆ సెగల్

పాటల్లోనైనా, దుఃఖాన్ని గొంతు నిండా నింపుకుని, 'చాహే బర్ బాద్ కరేగీ హమే' అని ఎందుకు వాపో వాలి ?'

'ఆపాట అన్నయ్యకి బాగాయిష్ట మనుకుంటాను అందులో చిత్రం ఏ వుంది?' అంది సీత.

సరే అలాగే అనుకుందాం. కాలేజీ నాటకం ట్రాజెడీ అయితేనే గాని యాక్ట్ చెయ్యనని పట్టు బట్టి కామెడీ వేద్దామనుకున్న వాట న్నా డెంట్సుని నిరాశపరచటంలో అర్థంపై ఏమిటి? గా పత్రికల్లో మీ బ్రదర్ అప్పుడప్పుడు రాసే కథల్లోకూడా భగ్నప్రేమలూ, దుష్ట సమాజమూ, ఆత్మహత్యా పరిష్కా రాలూ వుంటున్నాయే తప్ప ఒక్క టయినా సుఖాంతం కాదెందు చేత ?'

'ఏమో బాబూ, నీ ప్రశ్నలకి మా అన్నయ్యే జవాబు చెప్పుకో వాలి' అంది సీత

'నేనేదో ఆరోపించడానికే వచ్చే ననుకోవద్దు సీతా. మనిషి చేతులలో 'ప్రాగ్మటిక్ అప్రోచ్' చాలా అవ సరం. ఊహల్లో తేలిపోవడం, లేని చీకటిని సృష్టించుకుని ఆనందించడం నేను హర్షించలేను' అని ఆగింది దుర్గ.

'నాకు తెలీకుండానే నన్ను గురించి ఇంతగా స్టడీ చేసినందుకు అభినందనలు. ఇంకా ఏమన్నా చెప్పగలరా?' అన్నాను నా మనసు లోని ఆందోళనని కనబడనియ్య కుండా.

'ఇలా చెబుతున్నానని మీరు మరోలా అనుకోవద్దు. నిజానికి మీరు డాక్టరో, ఇంజనీరో కావా లని అంతా అనుకున్నారు కాని మీరు 'బియే' తప్ప మరే కోర్సూ చదవనని పట్టుబట్టేరు. పోనీ ఇప్పుడు చేసే వుద్యోగంలోనైనా ప్రమోషన్ కోసం ప్యాసవ్వాల్సిన పరీక్షలకి వెళ్ళడమే లేదు. ఆచరణ వాదులు ప్రవర్తించాల్సిన తీరు కాదిది' అంది దుర్గ సౌమ్యంగా.

'ఐతే ఇప్పుడేమంటారు ?' అన్నాను మరేం తోచక.

'నేను మీకు సూచన లివ్వడానికి రాలేదు. కాని నా భవిష్యాన్ని నిర్ణయించు కోవడంలో నేను తొందర పడకూడదు కనుకనే మీ కీశ్రమకల్పించేను. నా వుద్దే శంలో మనిషికి ఆత్మవిశ్వా సం ముఖ్యం అది లేక పోతే నలుగురితోనూ కలిసి తిరగ లేం. సంఘజీవులం కాలేం. జీవి తంలో పైకిరాలేం. మనలో పేరుకు పోయే పిరికితనాన్ని వొదిలించుకో లేం. ఇవన్నీ నా నమ్మకాలు. ఇంత సూటిగా మాట్లాడటం నాకు కష్ట మనిపించినా మాట్లాడక తప్పలేదు. ఇన్నాళ్ళూ మీరు పెంచుకున్న నమ్మకాలని వొదులుకోగలిగితే నేను ముఖ్యంగా సంతోషిస్తాను' అంది దుర్గ.

ఆ అమ్మాయి అంత నిర్మొహ మాటంగా నన్ను దుయ్యబట్టడంతో నాకు వుక్రోషం వొచ్చింది 'ఏ నమ్మకాన్నీ నేను వొదులుకో నవ సరం లేదు. హార్డీ గొప్పవాడు. సైగల్ విషాదగీతాల్లో నిజమైన సంగీత మాధుర్యం వుంది కామెడీ కన్నా ట్రాజెడీలే ప్రేక్షకుల స్మృతిలో ఎల్లకాలం నిలుస్తాయి. ఆత్మవంచనకన్నా ఆత్మహత్యే భగ్న ప్రేమకి తగిన పరిష్కారం. జీవి తంలో 'పైకి' రావడానికి నేను నా

ఉన్నపళంగా, రేపు, వొచ్చే వారం, పై నెల, ఆ వచ్చే సంవత్సరం దేశంలో ఎలాటి మార్పులు వస్తాయో చెప్ప గలగడం;

అంత అర్జంటుగానూ,

అవి అలా ఎందుకు జరగలేదో వివ రించి చెప్పగలగడం

రాజకీయవాదికి ఉండవలసిన లక్ష ణాలు

— ఒక అభిమాని.

వ్యక్తిత్వాన్ని చంపుకో నవసరం లేదు. అభిరుచులు కలిసిన ఒక్క స్నేహితుడు నాకు చాలు. నన్నర్థం చేసుకోగల మనుషులే నాకు 'సంఘం.' ఇవన్నీ నా జీవితాంతం నిలిచే నమ్మకాలు. తప్పుగా అర్థం చేసుకునేవాళ్ళకి నా సానుభూతి' అన్నాను ఆవేశంగా. ఐతే ఈ మాట లంటున్నప్పుడు నా గొంతు కొంచెం వణికింది. ఎంత బిగ్గరగా అన్నప్పటికీ మనసులో గుబులుగానే వుంది.

'ఇక వాదన అనవసరం. కాని ఒక్క రిక్వెస్టు. మీ ఆస్తిపాస్తుల్నీ, వుద్యోగాన్నీ చూసి మా వాళ్ళు మిమ్మల్నే 'ప్రిఫర్' చేస్తున్నారు. వాళ్ళని వ్యతిరేకించేపరిస్థితి రాకూడ దనుకున్నాను. కాని కుదరలేదు. ఐనా మావాళ్ళకి నా యిష్టాయిష్టా లతో నిమిత్తం లేదు. కాబట్టి, రేపు పెళ్ళిచూపులైన తర్వాత మీరు ఈ పెళ్ళికి అయిష్టత తెలియజెయ్యాలి. ఈమాత్రం సహకరిస్తే మీ కెంతైనా కృతజ్ఞురాల్ని' అంది దుర్గ.

నా మనసులో ఆందోళన రెట్టింపయింది. 'మీ ధైర్యానికి నేనాశ్చర్యపోతున్నాను. అసలు మీరీ నిర్ణయానికెలావచ్చారో చెప్పగలరా?' అన్నాను.

'క్షమించండి. తిరిగి చర్చ పెంచుకోవడం నాకిష్టంలేదు' అంది దుర్గ.

నేను నిశ్శబ్దంగా వుండలేకపోయాను. 'అంటే మీ దృష్టిలో నేనొక నిరాశాజీవినీ, పిరికివాణ్ణీ అన్నమాట' అన్నాను.

దుర్గ మాట్లాడలేదు. 'చెప్పండి. సంశయించనక్కర్లేదు' అని రెట్టించేను.

'నా నోటితో చెప్పించితేనేగాని మీకు తృప్తివుండదా?... ఐనా మీరింత ఆవేశపడటం బాగాలేదు. ఎంత ఆడదానికైనా కొన్ని అభిప్రాయాలుంటాయని మీకు తెలీకపోవచ్చు. అందుకే ఇంత ఆశ్చర్యమూ, ఆవేశమూను' అంది దుర్గ.

'ఇలా అవుతుందనుకోలేదు దుర్గా' అంది సీత కించపడుతున్నట్టుగా.

'నేను మాత్రం అనుకున్నానా?' అంది దుర్గ నిశ్చలస్వరంతో.

నా కక్కడ వుండబుద్ధికాలేదు. లేచి నిలబడి, 'సరే. మీరు కోరినట్టే చేస్తాను' అన్నాను.

'థాంక్స్. ఇంత శ్రమయిచ్చిన ఈ మిత్రురాల్ని నిండుమనసుతో క్షమించాలి' అంది దుర్గ ఆంగ్లంలో.

'దట్సాల్‌రైట్. గుడ్‌లక్ టు యూ' అని గబగబా అడుగులేసుకుంటూ వచ్చేశాను.

నా మనసునిండా చికాకు ఆవరించింది. మార్పుకోసం, ఏదో థియేటర్లో తెలుగు జానపదం ఆడుతోంటే రెండో ఆటకి వెళ్ళేను. దాంతో వున్న మతి పూర్తిగా పోయినట్టయింది. మిగతా రాత్రంతా నిద్ర పట్టలేదు. సాయంత్రం జరిగిన సంభాషణ పదేపదే జ్ఞాపకానికొచ్చి మనసు కలతపడింది. 'నేను నిజంగా పిరికివాణ్ణా? పూర్తిగా నిరాశాజీవినా? నా నమ్మకాలన్నీ ఒక అమ్మాయి హేళన చేసేటంత అల్పమైనవా?' ఆ రాత్రంతా ఇవే ప్రశ్నలు నన్ను వేధించాయి.

తెల్లారేటప్పటికి నూటనాలుగు డిగ్రీల జ్వరం. ఇంట్లో అంతా ఖంగారుపడ్డారు. ఒక్క రాత్రి జ్వరానికే బాగా నీరసించిపోయాను. మానసిక అనారోగ్యమే అందుకు కారణం అని ఎవరికి తెలుసు? ఎలాగైతేనేం, జ్వరంవల్ల పెళ్ళిచూపుల బాధ తప్పిపోయింది. జ్వరంకూడా మూడురోజుల్లో తగ్గిపోయింది. నాలుగోరోజున తిరిగి ప్రయాణమయ్యాను. ఆ మర్నాడు 'మంచిరోజ'నీ, 'అమ్మాయిని చూసుకో వచ్చ'నీ బలవంతపెట్టేరు. నాకు 'లీవు' లేదని నచ్చజెప్పి నాగపూర్ వెళ్ళిపోయాను.

* * *

అదే ఏట దుర్గని చూడటానికి రమ్మని రెండుమూడుసార్లు రాశారు.

మావాళ్ళు. ఏవేవో కారణాలు రాసి తప్పించుకున్నాను. అసలు విజయవాడ వెళ్ళడానికే మనసురాలేదు. సీత పెళ్ళికి కూడా వెళ్ళలేకపోయాను. దుర్గని మరిచిపోవాలని ఎంతో ప్రయత్నించేను. కాని సాధ్యం కాలేదు. నిజానికి ఆ అమ్మాయి జ్ఞాపకమే మనసుని వణికించేది. నన్ను గురించి నాకే తెలీని నిజాలని బయటపెట్టగల మనిషంటే ఈ భయం సహజమేమో!

అప్పట్నుంచీ ఆత్మశోధనకి బానిసనైపోయాను. నేను నిజంగా అసమర్థుణ్ణని అనుకోవడానికి అహం అడ్డొచ్చేది. ఐనా మనసులో నన్ను నేను శంకించుకుంటూనే వుండేవాణ్ణి. 'అసలు అసమర్థతకి నిర్వచనం ఏమిటి?' అని తరచూ నన్ను నేను ప్రశ్నించుకునేవాణ్ణి.

మానసికంగా ఈ అవ్యవస్థ కొనసాగుతూండగానే నాకు నాగపూర్ నుంచి కలకత్తా ట్రాన్స్ఫరయింది.

కలకత్తా ఆఫీసులో చేరినరోజునే నాకు 'ఆంజనేయులు' పరిచయమయ్యాడు.

'సార్! ఇక్కడికి కొత్తగావచ్చిన తెలుగువారు మీరేనా సార్?' అంటూ నన్ను వెదుక్కుంటూ వచ్చేడతను.

నన్ను నేను పరిచయం చేసుకున్న తర్వాత, 'నా పేరు ఆంజనేయులు సార్. నాలుగేళ్ళనుంచి ఇక్కడ పనిచేస్తున్నాను. మిమ్మల్ని గురించి ఇందాక ఎవరో చెప్పేరు. కలుసుకుందామని వచ్చేను' అన్నాడు.

'మీ సొంత వూరేది?' అని అడిగేను.

'మాదా? వైజాగ్ సార్.'

'కలకత్తాదాకా వచ్చేశారే ఉద్యోగానికి!' అన్నాను.

'ఏం చేస్తాం సార్? ఎక్కడైనా గొర్రెతోక బెత్తెడేగదా సార్? 'బియ్యే' ప్యాసవగానే ఈ వుద్యోగం దొరికింది వెంటనే బయల్దేరి వచ్చేశాను' అన్నాడు ఆంజనేయులు.

'నిలబడే వున్నారేం కూర్చోండి' అన్నాను.

'ఫర్వాలేదు సార్' అంటూ కూర్చున్నాడు.

'మెడ్రాస్‌లో కొన్నాళ్ళు పనిచేశారేమిటి?' అని అడిగేను.

'ఏం సార్ అలా అడిగేరు?' అన్నాడు ఆంజనేయులు.

'ఏంలేదు. ప్రతీ మాటకీ ఒక 'సార్' తగిలిస్తోంటేనూ...'

'భలేవారే మీరు' అని గలగలా నవ్వేశాడు ఆంజనేయులు. 'అలవాటయిపోయింది సార్' అని నాలిక్కరచుకున్నాడు.

'ఒక్కరూ వుంటున్నారా? ఫ్యామిలీతోనా?'

'ఫ్యామిలీతోనే సార్. నా మిసెస్ కూడా హౌరాలో ఒక ప్రైవేట్ ఫరంలో పనిచేస్తోంది. మాకొక అబ్బాయి సంతానం' అని 'మీ సంగతి చెప్పనేలేదు. ఎక్కడుంటున్నారు?' అని అడిగేడు.

'అలీపూర్‌లో ఓ ఫ్రెండ్‌తో వుంటున్నాను. ఇంకా పెళ్ళికాలేదు నాకు' అన్నాను.

'మేం 'సంత్రాగఛీ'లో వుంటున్నాం సార్. రోజూ ట్రెయిన్లో వస్తూంటాను. కొంచెం దూరమే ననుకోండి. కాని అక్కడ అద్దెలు కొంచెం తక్కువ సార్' అన్నాడు అంజనేయులు.

అంతలోనే మా తోటి క్లర్కు జ్యోతిర్మయ్‌సన్యాల్ మేం మాట్లాడుకుంటున్న చోటికి వచ్చేడు. అతన్ని చూడగానే, 'వస్తానుసార్, పనుంది' అని అకస్మాత్తుగా లేచి వెళ్ళిపోయాడు అంజనేయులు.

'ఒట్టి కంగారుగొడ్డు. అసలు కల్చర్ లేదు. ఇంగ్లీషెక్కడ మాట్లాడాల్సి వస్తుందోనని మాతో అసలు మాట్లాడడు. ఆఫీసు బయట చూసి కూడా చూడనట్టు పారిపోతాడు. ఏదో మెంటల్ కేస్ అనిపిస్తుంది ఒక్కోసారి' అన్నాడు సన్యాల్.

'కాని అతను 'బియే' ప్యాసయేడటగా?' అన్నాను.

'అతను 'బియే' ప్యాసయాడే గాని ఉద్యోగానికితగడు. నాలుగేళ్ళ క్రితం సినియర్ క్లర్కుగా పోస్టయాడు. మొదట్లో ఒకవారం చూసి క్లర్కుగా పనికిరాడని తెలుసుకుని, అడ్రసులైనా సవ్యంగా రాయమని, 'డిశ్పాచ్' బాధ్యత యిచ్చేడు మేనేజరు. అదికూడా సరిగా చెయ్యలేడు. భయంజాస్తి. బొత్తిగా ఆత్మవిశ్వాసంలేదు. ప్యూనుకికూడా బెదిరిపోతాడు. అలాంటివాడు ఎలా నెగ్గుకొస్తాడో ఏమో' అన్నాడు సన్యాల్

వారంరోజుల్లోనే అంజనేయుల్ని బాగా అర్థం చేసుకున్నాను. అతనిలాంటి మనుషుల్ని చాలా అరుదుగా చూస్తాం. అతను పేరుకిమాత్రం డిశ్పాచ్ క్లర్కు. అతనిక్రింద పని చెయ్యాల్సిన ప్యూన్ ఎప్పుడూ గైర్ హాజరే. ప్యూన్ బాధ్యతలుకూడా అతనే చక్కబెట్టుకోవాలి! పని ఎక్కువ తొందరపాటుకూడా ఎక్కువే ఆ తొందరపాటుతోనే తప్పులు చేస్తూంటాడు అధికార్లు ఎన్నిసార్లని క్షమిస్తారు? వణికే చేతులతో అతను తరచూ మెమోలు అందుకుంటూంటాడు. వార్నింగులనీ, చీవాట్లనీ తట్టుకోగల దిటవుతనం అతనికిలేదు.

ఒకనాడు మధ్యాహ్నం సన్యాల్ వచ్చి చెప్పేడు : 'అంజనేయులు కన్నీళ్లు పెట్టుకుంటున్నాడు. వెళ్ళి చూసిరా.'

'ఏం జరిగింది?' అని అడిగేను ఆదుర్దాగా. 'ఏదో అర్జెంటు లెటరు బెంగుళూర్ వెళ్ళాల్సివుంటే బెనారస్ పంపించేడట. ఓ వారంరోజులపాటు తిరిగి తిరిగి ఇక్కడికే వొచ్చిందా వుత్తరం. దాంతో మేనేజరు కోపం పట్టలేక చీవాట్లు పెట్టినట్టున్నాడు' అన్నాడు సన్యాల్.

వెంటనే డిశ్పాచ్ వింగ్ కెళ్ళేను. ఇరవై ఎనిమిదేళ్ళ వయసున్న అంజనేయులు టేబిల్ మీద తల అన్చి, వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. ఇద్దరు ప్యూన్లక్కడచేరి వినోదం చూస్తు

న్నారు. నేనతని భుజంమీద చెయ్యి వేశాను.

ఉలిక్కిపడి చూశాడు అంజనేయులు. 'చూశారా సార్, ఈసారి తప్పుచేస్తే వుద్యోగంనుంచి తీసేస్తామన్నారు. ఇన్నాళ్ళు కష్టపడి పని చేసినా నాకిక్కడ గౌరవంలేదు సార్. వాళ్ళు తీసేసేముందే రిజైన్ చేసిపోతాను' అన్నాడు ఏడుపు దిగమింగుకుంటూ.

'తొందరపడకు అంజనేయులూ. ఇప్పుడేమయిందని ఇంత భయపడుతున్నావు? పనిలో కాస్త జాగ్రత్తగావుంటే ఎవరూ నిన్నేమీ అనలేరు. రిజైన్ చెయ్యడమంటే మాటలా? తర్వాతి భవిష్యత్తుని గురించి ఆలోచించేవా? ఆవేశపడకుండా నిదానంగా ఆలోచిస్తే నీకే తెలుస్తుంది' అన్నాను అనునయంగా.

అతన్ని రిజైన్‌చేసే వుద్దేశంనుంచి తప్పించేటప్పటికి తలప్రాణం తోకకొచ్చినట్టయింది. చివరికి అతనే ఒప్పుకున్నాడు "తొందరపడ్డాను సార్. నాకో కుటుంబం వుందన్న సంగతే మరిచిపోయాను. మీరు చెప్పినట్టు ఇకనుంచి జాగ్రత్తగా పని చేసుకుంటాను సార్" అంటూ. నన్ను పొగిడేడు కలకత్తాలో నేనొక్కణ్ణే తనకి శ్రేయోభిలాషినన్నాడు నా సలహా చాలా గొప్పదన్నాడు. నన్ను వీలైనప్పుడు తన యింటికి రమ్మని అడ్రసుకూడా యిచ్చేడు. అతని అమాయకత్వానికి నా మనసు ఆర్ద్రమైంది.

♦ ♦ ♦

దాదాపు ఓ నెలరోజుల తర్వాత ఒక ఆదివారం రైల్వేలో పనిచేసే ఒక మిత్రుణ్ణి కలుసుకోవడానికి 'సంత్రాగఛీ' వెళ్ళవలసి వచ్చింది. రోజంతా ఆ మిత్రుడితో గడిపి తిరిగి వెళ్దామనుకుంటోండగా అంజనేయులు జ్ఞాపకానికొచ్చేడు. అతనికి కనిపించి వెళ్దామని ఇల్లు వెదుక్కుంటూ వెళ్ళేను.

అప్పటికి సాయంత్రం ఆరుగంటలయివుంటుంది. అడ్రసు ప్రకారం ఇంటిముందుకెళ్ళి తలుపు తట్టగానే ఏడాది బిడ్డనెత్తుకుని ప్రత్యక్షమైంది అంజనేయులు భార్య.

'దుర్గా!' అన్నాను సంభ్రమంతో.

'లోపలికిరండి' అంది దుర్గ చాలా సహజంగా.

'యాదృచ్ఛికం' అన్నాను ఆశ్చర్యంనించి తేరుకుంటూ.

'కాని మీరిక్కడే వుంటున్నట్టు నాకు తెలుసు. ఆయన మీ గురించి తరచూ చెబుతూంటారు' అంది దుర్గ. ఆయా వచ్చి, బిడ్డని తీసుకెళ్ళింది.

'కూర్చోండి. ఆయన బజారుకెళ్ళారు, వస్తూండాలి.'

కూర్చున్నాను.

'దుర్గా' అని వెంటనే, 'క్షమించాలి. మీ ఆయన్ని ఏకవచన సంబోధన చెయ్యటమే అలవాటు. మాటకొస్తే ఆఫీసులో అంతా మీ ఆయన్ని ఏకవచన సంబోధనే చేస్తారు' అన్నాను కొంచెం హేళనని ధ్వనిస్తూ.

'తెలుసు' అంది దుర్గ నిర్లిప్తంగా.

'తెలుసా? ఐనా చలించడం లేదూ నువ్వు? మరి అప్పుడు చెప్పిన కబుర్లన్నీ ఏమయ్యాయి? మనుషులు ఆదరణవాదులు కావాలన్నావ్. జీవితంలో గెలవాలన్నావ్. సంఘజీవులు కానివాళ్ళెందుకూ పనికిరారన్నావ్. చివరికి యిదేమిటి ఇంత హాస్యాస్పదంగా ప్రవర్తించేవు? అంజనేయులా నీలాంటి ఆశయవాదికి భర్త? నమ్మలేక పోతున్నాను' అన్నాను. నాకు పాత ఆవేశం తిరిగి పుట్టుకొచ్చింది.

తాపీగా జవాబిచ్చింది దుర్గ. 'మీరింకా మారలేదని మీమాటల్ని బట్టి అర్థమవుతోంది. మీ మనసు నుంచి చాలా బలహీనతని తొలగించుకోవాలి మీరు. నేనీ పరిస్థితిలో వుండటంచూసి మీరు చాలా ఆనందపడుతున్నట్టున్నారు. అంతేకాదు. ఆయన్ని పెళ్ళి చేసుకోవడంవల్ల నేనేదో కలత పడిపోతున్నట్టు కనిపిస్తే మీకది కనుల పండువగా వుండొచ్చు.

కాని ఒక్కటిమాత్రం ధైర్యంగా చెప్పగలను.

ఆయన అమాయకులు. నిజమే. కాని పూర్తిగా అమాయకులూ కాక, పూర్తిగా తెలివైనవాళ్ళూ కాక త్రిశంకు స్వర్గంలో వేళ్లాడుతూ అల్పజ్ఞానంతో ఆత్మవంచన చేసుకుంటూ, ప్రపంచానికేదో నేర్పజూసే వాళ్ళకన్నా ఎంతో నయం. మీ దృష్టిలో నేను ఓడిపోయి వుండొచ్చు. అందుకు నేను దుఃఖపడను. గెలిచినా; ఓడినా అది వేరే విషయం. కాని అడది కూడా ధైర్యంగా ఆలోచించగలదనీ, విప్లవాత్మక దృక్పథం కేవలం మగవాళ్ళ హక్కు మాత్రమే కాదనీ మీరింకా తెలుసుకోలేక పోయారు. అందుకు నేను చాలా విచారిస్తున్నాను.'

ఆమె స్వరంలోని వ్యంగ్యాన్నీ, చూపుల్లోని దృఢత్వాన్నీ తట్టుకోలేక పోయాను. అది నాకు సాధ్యంకాదు.

అంజనేయులు కోసం ఎదురుచూడకుండానే, కాఫీకూడా తీసుకోకుండానే, ఏదో అర్థంలేని కారణంచెప్పి, వెంటనే దుర్గ చూపులనుంచి పారిపోయి వచ్చేశాను.

□□□



"రా! భారతీ! అలా జంకుతూ నిల్చుండి పోయావేమిటి? ఈ సోఫాలో కూర్చో. మా అమ్మ గార్ని పిలుస్తాను."

తడబడుతున్న అడుగులతో సోఫా వైపు నడిచింది భారతి.

... ...

అక్కడ గుమ్మంతెర తొలగించి లోపలికి చూస్తూ సారథి "అమ్మా! ఒకసారి యిటు వస్తావా? మన యింటికి అతిథుల్ని తీసుకు వచ్చాను?" అని కేక పెట్టేడు.

'వస్తున్నా బాబూ, కూర్చోమను' లోపల్నుండి జవాబిచ్చి హాలులోనికి వచ్చిన జానకమ్మ సోఫాలో కూర్చున్న భారతిని చూసి ఆశ్చర్యపోయింది.

'యెవరీ అమ్మాయి? ఇంతకు ముందెన్నడూ చూడలేదే? వీడికి ఆడవాళ్ళతో పరిచయం ఉన్నట్లెప్పుడూ చెప్పలేదే?' అనుకుంది.

"భారతీ! ఈమె మా అమ్మ గారు."

'నమస్కారమండీ' అంటూ లేచిన భారతిని వారిస్తూ "కూర్చో అమ్మా" అని తనుకూడా ప్రక్కనే కూర్చుంది. సారథి ఎదురు కుర్చీలో కూర్చున్నాడు.

'అమ్మా! భారతి ఈ ఊళ్ళో ఆడవాళ్ళ కాలేజిలో బియ్యే చదువుతోంది. పాట బాగా పాడుతుంది. అదే ఆమెకూ నాకూ పరిచయానికి కారణం. క్రిందటి యూత్ ఫెస్టివల్‌లో వేమంతా కలిసి పాడేము. భారతీ, మా అమ్మకు పాటలంటే యెంతయిష్టమనుకున్నావు? అందుకే నాకుకూడా మా చెల్లాయితోపాటు సంగీతం చెప్పించారు."

"వీడికింకా పసితనం పోలేదు!" అనుకుంటూ కొడుకువేపు చూసి నవ్వుకుంది జానకమ్మ

"మీరు పాటనేర్చుకున్నారు కనుకనే మనం కలుసుకోగలిగేము. ఈ రోజు మీ అమ్మగార్ని కూడా చూడగలిగాను" అంది నవ్వుతూ భారతి. మల్లెలు విరిసినట్లుంది భారతి నవ్వు. సన్నగా పచ్చని శరీరఛాయ, వచ్చని పెదవులు, సోగకన్నులు కొనదేరిన ముక్కు ముఖంలో అమర్చినట్లున్నాయి నల్లని పొడవైన జడ చివర సగం విడిచిపెట్టింది. కన కాంబరం రంగు వాయిలు చీర, అందుకు సరిపోయిన కుట్టుపువ్వుల జాకెట్టు. పెద్ద అలంకరణలేమీ లేక పోయినా మెడలో ఒంటిపేట గొలుసు, చేతులకు సన్నని గాజుల జత, ఎంతో అమిరేయి ఆ అమ్మాయికి. చూపులోనే ఆకట్టుకుంది జానకమ్మ హృదయాన్ని. లోపలికి వెళ్ళి వాక వళెంలో కొన్ని ఏపిల్ ముక్కలూ, సాల్టు బిస్కట్లూ పెట్టి తెచ్చి భారతి ముందుంచింది.

భారతి సిగ్గుపడింది. 'యెందుకండీ యివన్నీ యిప్పుడు?'

"మరేం ఫరవాలేదు. ఎక్కువగా యేంలేవు తీసుకో."

"భారతీ మా అమ్మ చాల గడుసుది సుమా! యివన్నీ నీ కెందుకు పెట్టిందో తెలుసా? లంచం పెట్టి నీ పాట వినాలని."

"చాల్లేరా యింక ఊరుకో. వాడి మాటలకేం లే. తీసుకో అమ్మా."

... ...

"మీది ఈ ఊరేనా? మీ నాన్నగారి కేంపని?"

"మాదీవూరు కాదండి. నేనిక్కడ హాస్టల్లో ఉంటున్నాను. మా నాన్న గారు విజయవాడలో ఒక పెద్ద ఫ్యాక్టరీలో ఛీఫ్ ఇంజనీరుగా ఉన్నారు. ఆడపిల్లల కాలేజిలో చదివితే అమ్మాయిలకు ఫ్రీడమ్ ఉంటుందని మా నాన్నగారు నన్నిక్కడ చేర్పించారు."

"బెజవాడలో కూడా ఉందిగా లేడీస్ కాలేజి?"

"ఉంది. కాని మా నాన్నగారి కెందుకో ఈ ఊరంటే యిష్టం. అదీ గాక హాస్టల్లో ఉండి పరాయిచోట చదివితే కష్టసుఖాలు తెలుస్తాయని ఆయన నమ్మకం."

"ఏమిటో తెలుసుకునేవాళ్ళెక్కడయినా తెలుసుకుంటారు. భోజనం అదీ బాగుంటుందా? నిన్ను చూస్తేనే తెలుస్తోందిలే యెంత బలంగా ఉంటుందో. ఇంటిపట్టున ఉండి ఆడపిల్ల పెరిగినట్లు హాస్టల్లో ఎలా ఉంటుంది? ఈ చదువులే సగం హరించేస్తాయి."

"వసతి సౌకర్యాలు బాగానే వుంటాయండీ. భోజనం అంటారా ఉన్నంతలో ఫరవాలేదనే చెప్పాలి. కాని మనయింట్లోలా ఉండాలంటే నాలుగురకాలవాళ్లున్నచోట ఎవరికి యిష్టమువచ్చినట్లు చేయగలరు వాళ్ళుమాత్రం? యేది సరిగా ఉన్నా లేకపోయినా పెరుగుంటుంది. దాన్తోనే తినేస్తాం."

"ఊరగాయలేమయినా కావాలంటే తీసుకునివెళ్ళు, మా యింట్లో నీకు మొహమాటం అక్కరలేదు."

"మా అమ్మ అన్నీ యిచ్చిందండీ. కందిపొడుం గోంగూరపచ్చడి, ఆవకాయ ఉన్నాయండి. వారానికొకసారి యెవరిచేతనయినా టిఫిన్లు చేసి పంపుతుందండి. మరీ విసుగ్గావుంటే నేనే వెళుతూవుంటాను."


"భారతీ. మాటలతో గడిపేస్తున్నావు. పాట మానకూడదుసుమా! అమ్మా ముందామె పాట వినమ్మా."


"నా పాట యేమంత గొప్పగా ఉండదండీ. ఈ సారి వచ్చినప్పుడు పాడ్తాను."

"అదేం కుదరదు. అసలు నీపాట మా అమ్మకు వినిపించడానికే తీసుకుని వచ్చాను. పాడవలసిందే."

నవ్వుతూ వాళ్ళ మాటలు వింటున్న జానకమ్మ "వీళ్ళకింత చనువేర్పడిందా?" అని ఒకపక్కన ఆశ్చర్యపోతూ కొడుకుని చిన్నపుచ్చడం యిష్టంలేక, "చిన్న పాట పాడమ్మా, గొంతు వింటాను" అంది.

ఆమె మాట కాదనలేక కాఫీ రాగంలో "మీ వల్ల గుణదోష





మేమి" అన్న త్యాగరాజస్వామి కీర్తన పాడింది. కాఫీరాగం అంటే జానకమ్మ కపరిమితమైన యిష్టం. ఆ పాటలోని ఆనందం ఆమె నెక్కడో జ్ఞాపకాల వీధిలోనికి తీసుకుపోయింది.

"నేనింక వెళ్ళివస్తానండి" అన్న భారతి మాటలతో ప్రస్తుతానికి వచ్చిందామె. "మంచిదమ్మా వస్తూవుండు హాస్టలుభోజనం విసుగు కలిగినప్పుడు బెజవాడవరకూ వెళ్ళనవసరం లేదు. మా యింటికి నిరభ్యంతరంగా వచ్చేయి."

"అలాగేనండీ వస్తాను. నమస్కారం" అని చిరునవ్వుతో తల వంచుకుని వెళుతున్న ఆమెనే చూస్తూ ఉండిపోయింది. సారధి కూడా వెళ్ళి భారతిని సాగనంపి వెనక్కి వచ్చేడు.

"ఇంకా యిక్కడే నిల్చుండిపోయావేమిటమ్మా? రా లోపలకు పోదాం. ఇంతకీ అమ్మాయెలా వుందమ్మా?"

"పిల్లకేంరా? బంగారం బొమ్మలా ఉంది. ఎంతో వందనీయంగా ఉంది."

"కోడల్ని చేసుకోవాలనుందా?" నవ్వుతూ అడుగుతున్న కొడుకుని వింతగా చూసిందామె. కొద్దిరోజుల్లో డాక్టరు కాబోతున్న కొడుకామె కళ్ళలో పసివాడిలాగే కనిపిస్తున్నాడు. ఇన్నిసంగతులు వీడికి తెలుసా అన్నట్లుందామె చూపు. నెమ్మదిగా అంది "పాటసందట్లో వివరాలేమీ కనుక్కోలేదు. సావకాశంగా మీ నాన్నగార్ని కనుక్కోమంటాను."

"రేపు ఆదివారం ఆమె వెళ్తోంది. నేనుకూడా వెళ్ళి వివరాలు కనుక్కొని

వస్తాను" కొడుకు ఆత్రంచూసి నవ్వింది ఆమె.

"నువ్వడిగితే బాగుండదు. నాన్నగారు కనుక్కుంటారులే."

"స్నేహధర్మంగా కనుక్కుంటానమ్మా. చివరినిర్ణయం మీకే విడిచి పెడతాలే."

"సరే. వెళ్ళిరా."

* • *

"ఒద్దురా నాయనా! ఈ సంబంధం మనకొద్దు. కారణం నన్నడక్కు. నా కిష్టం లేదంతే" అంటూ విసురుగా లేచి వెళ్తున్న జానకమ్మ వెనకాలే వెళుతూ—

"ఏమిటమ్మా, నువ్వేకదూ పిల్ల బంగారంలా వుందని యెంతో ఆనందించేవు? నీ అన్నకూతురనగానే ఈ విముఖత్వం యెందుకు?" అన్నాడు సారథి దీనంగా.

"నా అన్నకూతురు గాబట్టే వద్దంటున్నానురా" విసుక్కుంది.

"అమ్మా యింతవరకూ నీ మాట కెదురాడలేదు. ఇంక ముందుకూడా అలా జరక్కుండా కాపాడే భారం నీదేనమ్మా."

కళ్ళు పెద్దవిచేసుకుని చూసింది కొడుకువైపు.

"అంటే యేఁవిటిరా నీ వుద్దేశం? నేను కాదన్నా నువ్వు భారతిని చేసుకుంటావు. అంతేనా?" యించుమించు గర్జించినట్లే మాట్లాడింది.

తల్లి ముఖంలోకి చూడడానికి తబ్బిబ్బుపడ్డాడు సారథి.

అంతలోనే తేరుకుని బ్రతిమిలాడే ధోరణిలో అన్నాడు.

"నామీద కొంచెం దయచూపించమ్మా. వాళ్ళ నాన్నగారికి కూడా మాట యిచ్చేను. 'మా అమ్మా నాన్నా నా మాట కాదనరు వెనకటి కోపం మనస్సులో పెట్టుకుంటారని మీరు భయపడకండి మామయ్యా' అంటే దూరమయిన చెల్లెలి విధంగా దగ్గరవుతోందని ఎంతో సంబరపడ్డాడు మామయ్య."

"అబ్బ నీ కెలా చెప్పాలో నాకు తెలియడంలేదురా. అనీ బాగానే వున్నాయి. కాని నువ్వుమాత్రం భారతిని పెళ్ళి చేసుకోడానికి నే నొప్పుకోను అం. అంతే" గొంతు బొంగురుపోయింది జానకమ్మకి. కళ్ళు నీటితో నిండిపోయాయి. అవి కొడుకు దృష్టినిపడకుండా కాపాడుకుంది.

"అమ్మా. నువ్వింత పట్టుపడితే బాగులేదమ్మా. నువ్వు వునన్నా కాదన్నా ఈ పెళ్ళి జరిగి తీరుతుంది. పెద్దవాళ్ళన్నవాళ్ళు వాళ్ళ గౌరవం నిలబెట్టుకోవాలంటే పిల్లలకికూడా గౌరవం యివ్వాలమ్మా."

"యేఁవిట్రా చాల పెద్దవాడివయిపోయావు? ఎలా జరుగుతుందో నేనూ చూస్తాను" విసురుగా లోపలికి వెళ్ళబోయింది.

అప్పుడే లోనికి అడుగు పెడుతున్న శ్రీపతిగారు "యేఁవిటి? తల్లీకొడుకు తీవ్రంగా మాట్లాడుకుంటున్నారు? నేనేమయినా తీర్పు చెప్పగలనా?" అని కండువా వంకెన తగిల్చి వాలుకుర్చీలో చేరబడ్డారు.

తండ్రిని చూసేసరికి సారథికి కొంత ధైర్యం వచ్చింది అయనైనా వొప్పుకోకపోతారా అనిపించింది.

"చూడండి. నాన్నా. భారతి తన అన్నకూతురని తెలిసినప్పటి నుండి అమ్మ ఈ పెళ్ళి జరగడానికి వీల్లేదంటోంది."

"ఏమిటి? భారతి శేఖరం కూతురా? ఇన్నాళ్ళూ చెప్పేవు కాదేం?" తండ్రి ముఖభావాల నర్థం



"ఆచార్లూ భూకంపం ఒచ్చినట్టుందే మళ్లీ"

"భూకంపం కాదండీ; మీ అత్తగారు రిక్షా దిగి వస్తున్నారు."

చేసుకోవాలనుకున్న సారథి విఫలుడే అయ్యాడు.

"నాకుమాత్రం యేం తెలుసు శేఖరంగారి నాకు స్వయానా మేనమామేనని? మొన్న భారతితో వాళ్ళింటికి వెడితే మీ పేరు విన్నాక ఆయనే చెప్పేరు. అనుకోకుండా కలుస్తున్న ఈ బాంధవ్యాన్ని ఎంతో సంతోషించేరుకూడాను. మొదట్లో కొంచెం జంకకపోలేదు. మీ కింకా ఆయన మీద కోపం పోలేదేమోనని. నేనే ధైర్యం చెప్పివచ్చేను అమ్మమాత్రం యిష్టపడటంలేదు" జాలితో కూడిన దృష్టితో తండ్రిని చూసేడు సారథి.

అంతావిన్న శ్రీపతిగారు పెద్ద నిట్టూర్పు విడిచి గంభీరంగా ఉండిపోయారు.

"మీరుకూడా అమ్మ పక్షమేనా? నాన్నా అలా మౌనం వహించారేం?"

"ఆఁ?... అహఁ!... యేం లేదు. మీ అమ్మ చెప్పిందే సబబేమో? నేను వేరే చెప్పేదేమీలేదు. మా యిద్దరి అభిప్రాయం ఒకటే". ఇంకా అక్కడేవుంటే ఏం మాట్లాడాలో అర్థం కానట్లు వెంటనే లేచి తువాలు భుజంమీద వేసుకుని పెరట్లోకి వెళ్ళిపోయారు కాళ్ళు కడుక్కో రావడానికి. భర్తను నిశ్శబ్దంగా అనుసరించింది జానకమ్మ.


వీరిద్దరి మనస్తత్వం అర్థంకాక చేయవలసిందేమిటాఅని ఆలోచించుకుంటూ అక్కడే చతికిలబడ్డాడు సారథి.

♦ ♦ ♦

రిక్షాదిగ ఎదుటి గుమ్మంలోని సీతమ్మగారి నేదో అడుగుతున్న శేఖరానికి తమ యింటివైపు చూపిస్తున్న సీతమ్మగార్ని చూసి అతను తమ యింటికోసం అడుగుతున్నాడని అర్థమయిన జానకమ్మ వీధిలోనికి వచ్చి అన్నగార్ని చూసింది. 'అన్నయ్యా!' అన్న ఆమె గొంతులోని ఆర్ద్రతతో పాతికేళ్ళు వెనక్కు వెళ్ళిందామె మనస్సు. ఇన్నినాళ్ళ యెడబాటు దాటిన అపురూపమైన ప్రేమ ధ్వనించిందా స్వరంలో.

ఆ పిలుపువిని వెనుదిరిగిన శేఖరం కళ్ళు ఆనందంతో మెరిసేయి. "జానీ!" అంటూ దగ్గరగా వచ్చేడు. ఒక్క క్షణకాలం ఆ యిద్దరూ తాము న్నది వీధి అన్నమాటే మర్చిపోయారు. జానకి కంటినిండా నీరు నింపుకుంది. వెంటనే సంబాళించుకుని రిక్షావాడిని సామాను లోపల పెట్టమని, అన్నగారితో, "లోపలికి రా అన్నయ్యా! ముందు కాళ్ళు కడుక్కో. సావకాశంగా మాట్లాడుకుందాం. మీ బావ యింకా ఆఫీసు నుండి రాలేదు. సారథికూడా ఎవరో స్నేహితుడి దగ్గరకు వెళ్ళేడు. ఈ పాటికి వస్తూవుంటాడు" అని తువాలు తెచ్చి యిచ్చింది.

శేఖరం కాళ్ళు కడుక్కుని వచ్చేసరికి కాఫీ టిఫిన్ తెచ్చిపెట్టి అతని ప్రక్కనే కూర్చుంది. ఎన్నాళ్ళయిందో ఆ అన్నాచెల్లెళ్ళిద్దరూ అంత దగ్గరగా కూర్చుని. ఆనందంతో నిండిన వారి హృదయాలు కొంతసేపటివరకు మాటలే కరువైనట్లు



స్పందించసాగేయి. శేఖరం చెల్లెలి తలమీద చెయ్యివేసి నిమురుతూ ఉండిపోయాడు.

'తీసుకోరా అన్నయ్యా, కాఫీ చల్లగా అయిపోతోంది' అని తన చిన్ననాటి అలవాటు ప్రకారం కప్పు అతని నోటిదగ్గర పెట్టింది.

నవ్వుతూ శేఖరం, "ఇంకా చిన్ననాటి శేఖరాన్నే అనుకుంటున్నావా జానీ, యిటివ్వు నేనే తాగుతాను" అని ఆ కప్పు తీసుకున్నాడు.

"ఇంత ప్రేమ యిన్నాళ్లూ ఎక్కడ దాచిపెట్టేవు జానీ? అన్నయ్యను చూడకుండా ఎలా ఉండగలిగేవు?"

"ఏం చేస్తానురా అన్నయ్యా! సామాన్యమైన ఆడదాన్ని. మీ రిద్దరూ చిన్న పేకాట విషయంలో మాటపట్టింపులు పెట్టుకుని ముఖాలు దూరం చేసుకున్నారు. అంత చిన్న విషయాని కింతకాలం బాంధవ్యాలు వదులుకున్నారంటే యెవరయినా నవ్వరూ?"

"నిజం జానీ. ఎప్పటి కప్పుడే ఉపంతం విడవాలని, బావని క్షమాపణ అడగాలనుకుంటూనే మళ్ళీ అభిమానం అడ్డువచ్చి చల్లబడి పోయేవాడిని. పోనీ బావయినా మనస్సు మళ్ళించుకున్నాడు కాదు."

"ఎంతయినా అలుడుకదా! యెలా పట్టు విడుస్తారనుకున్నావ్? నేనేమయినా చెప్పబోతే నువ్వు నోర్మూసుకో అనేవారు నీ పెళ్ళికి రాలేదనైనా నీకు బాధ కలిగిందా? ఇదే నాన్నఉంటే ఊరుకునేవారా?"

"ఏమిటో నిజంగా నాదే తప్పని యిప్పుడు తోస్తోంది పోనీలే ఇన్నాళ్ళకిలాగైనా కలుసుకున్నాము. బావ కోపం పోయిందేనా?"

"నువ్వు స్వయంగా వచ్చేక యింకా కోపం యెవరి మీదోయి?" అంటూ మాట కలిపేరు శ్రీపతిగారు లోపలికొస్తూ.

"రా బావా! ఎన్నాళ్ళయింది నిన్ను చూసి? బాగున్నావా?"

"క్షేమం ఇంతకాలానికి కావల్సి వచ్చిందన్నమాట. అవునోయి ఎలాగైనా చెల్లెలుకంటె కూతురెక్కువ కాదూ?"

"ఎన్నాళ్ళయినా నీ మాటలు మారలేదు బావా? ఇం యింతకీ మీకు కట్నకానుక లేం కావాలో చెప్పండి."

"అసలీ సంబంధం కుదరదన్నయ్యా. నువ్వు వేరే ప్రయత్నం చెయ్యడం మంచిది" నిర్లిప్తంగా చెప్పింది జానకి. శ్రీపతిగారు తల వొంచుకుని కూర్చున్నారు. వింతగా ఉంది శేఖరానికి.

"ఏమ్మా! నీకు కట్నం తగినట్లివ్వలేనని భయపడ్తున్నావా?"

"అది కాదన్నయ్యా. కట్నాలు నీ పెళ్ళికి పుచ్చుకున్నాను కనక యిప్పుడు చాలవని బాధపడటానికి. కాని... అవన్నీ సావకాశంగా మాట్లాడుకుందాము. అడుగో సారథి కూడా వచ్చేడు. లేవండి భోజనాలు చేద్దురుగాని" కొడుకునిచూసి మాట తప్పించింది జానకి.

"ఇప్పుడేకదమ్మా కాఫీ ఇచ్చేవు? అప్పుడే భోజనం?"

"మీ బావ ఆఫీసునుండి రాగానే భోజనం చేస్తారు. కాఫీ ఆ టయిములో తీసుకుంటే భోజనం కుదరదని తీసుకోరు. లేవండి" అంటూ జవాబుకోసం చూడకుండా లోపలికి వెళ్ళిందామె.

లోకాభిరామాయణం మాట్లాడుతూ భోజనాలు కానిచ్చేరు.

అంతా తాంబూలాలు సేవించబోతున్నారు. తన యెదురుగుండా యే విషయం మాట్లాడానికి తల్లి ఇష్టపడటంలేదని గ్రహించిన సారథి లేచి "మా స్నేహితుడు సినిమాకు రమ్మన్నాడమ్మా వెళ్ళివస్తాను" అని అక్కడ నుండి తప్పుకున్నాడు.

అతను వెళ్ళేక జానకి లేచివెళ్ళి ఒక గ్రూపు ఫోటో తెచ్చి అన్నగారి ముందుంచింది. "ఈ ఫోటోలో నువ్వెంత బాగున్నావో చూడరా అన్నయ్యా!"

"ఈ ఫోటో నీ దగ్గరుందా? ఇది మనం అందరం చిన్నమామయ్య పెళ్ళిలో తీయించుకున్నది కదూ?"

"అవును. అదేకదూ మనం ఆఖరుసారిగా కలుసుకున్నాం? నువ్వూ మీ బావగారూ యెంత స్నేహంగా చేతులు పట్టుకుని కూర్చున్నారో చూడు. పాడు పేకాటవల్ల విడిపోయారు"

"అందుకు తగినట్లు నేనప్పుడే ఫారిన్ వెళ్ళవలసి వచ్చింది. ఇదెవరు? నీ పక్కన నిలుచున్నది? పెద్దమామయ్యకూతురు లక్ష్మికదూ? లక్ష్మి పాపం పిచ్చిది. ప్రాణాల్ని బలిచేసుకుంది. నాకొక్క ఉత్తరం వ్రాస్తే బాగుండిపోను."

"అదేరా బాబూ మీ మగవాళ్ళకుండే జబ్బు. అవసరం తీరేదాకా ఒకలాగ, తరువాత యింకొకలాగ ఉంటారు ఆ పిల్ల పచ్చని బ్రతుకు పాడుచేసినవాడివి ఒక్కనాడయినా అదేమయిందని కనుక్కున్నావా? మీ క్షణికావేశాలకు ఫలితం యేమయింది? అది యెన్నడూ నోరు విప్పి నీ పేరు చెప్పలేదు. ఎన్ని దెబ్బలయినా తింది. మామయ్య నానామాటలూ అన్నాడు. వంశానికి కళంకం తెచ్చావన్నాడు. నా కడుపున చెడబుట్టావన్నాడు. అన్నిమాటలూ మౌనంగా భరించింది. ఆ మౌనం చూస్తే యే అఘాయిత్యమయినా చేస్తుందేమోనని భయపడింది అత్తయ్య. విన్నిని ప్రతిమాటా ఉత్తరం వ్రాసింది. 'రమా! నువ్వు డాక్టరువి. దీనికేదయినా ఉపాయం చూపించి నా బిడ్డను రక్షించు!' అని. యేకళనుందో విన్ని వెళ్ళి లక్ష్మిని తనతో తీసుకుని వచ్చేసింది.

"తనదగ్గర ఉన్నన్నాళ్ళు విన్ని తన్నెంతో ప్రేమగా చూసేది. సాధ్యమయినంతవరకు అది ఉత్సాహంగా ఉండేటట్లు చూసేది. కాని నాకిప్పుడర్థమయింది. పాపం

> ఒకావిడ బ్యాంకులో డబ్బు వేయటానికి వచ్చింది. క్యాషియర్ ఆమె నింపవలసిన ఫారాలు తానే నింపి, "ఇక్కడ సంతకం చెయ్యండమ్మా" అన్నాడు.
>
> "అంటే-?"
>
> క్యాషియర్ చిరునవ్వు నవ్వి "మీ వారికి ఉత్తరం వ్రాసి క్రిందను వ్రాస్తారే, అట్లా వ్రాయండి" అన్నాడు.
>
> "మీ చరణదాసి – నారాయణమ్మ" అని వ్రాసింది ఆవిడ.

అమాయకురాలు పిన్ని మెప్పుకోసం పైకి ఉత్సాహంగా ఉన్నట్లు నటించినా లోపల యే మూలో దాని కడుపులో దుఃఖంపొంగేదని. నెలలు నిండేయి పండులాంటి కొడుకు పుట్టేడు... అన్నయ్యా! యేకథాటిగా చెప్పుకుపోతున్నాను నువ్వేమో ఊఁ అఁ లేకుండా కూర్చున్నావు... కాని యింతకాలంనుండి నీ కెవరూ ఈ కథ చెప్పలేదూ?"

"లేదమ్మా జానీ, నేను దురదృష్టవంతుణ్ని. ఫారిన్ నుండి వచ్చేసరికి నాకు అత్తయి నువ్వూ నాన్నగారు చెరో రకంగాను దూరం అయిపోయారు. ఇంకెవరు చెప్తారు? నీకు తెలుసుగా నేనందరికీ యెంత దూరంలో ఉంటానో నా ముభావంతో? ఒకసారి చిన్నమామయ్య మాత్రం లక్ష్మి చనిపోయిందన్నాడు. ఆ తరువాత ఈ రేవతితో వివాహం అయింది."

"దాని చావేగాని మిగిలినకథ బహుశ నాకు పిన్నికి అత్తయ్యకు తప్ప యెవరికీ తెలియదులే. దానికేదో జబ్బుచేసి పిన్నిదగ్గర మందుకి పంపేం అని చెప్పేరు... ... అసలు కథకి వద్దాం. పురుడైందన్న వార్త విని అత్తయ్య వచ్చిందిట. అప్పుడు పిన్ని, అత్తయ్య వాళ్ళలో వాళ్లాలోచించుకుని మనతోటమాలి రాముడ్ని పిలిచి 'ఒరేయి రాముడూ, నువ్వు నా చిన్నతనంనుండీ పనిచేస్తున్నావు. నీమీద నమ్మకంతో నీకో పని అప్పగిస్తున్నాను. ఇంకమీద నువ్వు మా దగ్గర నౌకరిలో ఉండక్కర లేదు. నెలనెలా నీకు చాలినంత డబ్బు పంపుతాను. ఈ పిల్లవాడిని తీసుకునివెళ్ళి ఇంకోఊళ్ళో బ్రతుకు. వాడిని పెంచి పెద్దచేసేభారం నీదే. విద్యాబుద్ధులు చెప్పించు! అందిట.

లక్ష్మి యేడ్చిందిట. అప్పుడైనా నీ పేరు చెప్పలేదు. ఇంకరాముడు 'గొప్పింటి పిల్లోడిని నేనెలా పెంచగలను' అని సంశయిస్తూవుండగా వాడికి నేను జ్ఞాపకం వచ్చేనుట. వెంటనే ఆ పదిహేనురోజుల గుడ్డుని తీసుకుని యిక్కడికి వచ్చాడు. మీ సేవ చేసుకుంటానమ్మా. బాబుని మీరు పెంచుకోండి అని చెప్పేడు. సరేనన్నాను. వాడు యిక్కడ కుటుంబంతో అవుటుహౌసులో ఉంటున్నాడు.

పిల్లాడిని పంపిన వారం తిరక్కుండా వాతంకమ్మి లక్ష్మి చనిపోయింది. అది పోయాక ఎందుకో దాని పెట్టె తిరగవేస్తూవుండగా ఈ ఫొటో దొరికిందిట. దాని వెనకవైపు 'బావా! ఎంతకష్టం అయినా సహించగలుగుతున్నాను గాని నీ పేరుమాత్రం పైకి చెప్పలేక పోతున్నాను. నన్ను మరిచిపోయావు కదూ? ఎప్పటికైనా నా బిడ్డకు తండ్రివి నువ్వే. ఒక్క ఉత్తరమైనా వ్రాసేవుకావు. నీ పేరు చెప్తేమాత్రం ఎవరు నమ్ముతారు? అభాగిని లక్ష్మి!" అని రాసి ఉంది.

బాబు నా దగ్గరే పెరుగుతున్నాడని తెలిసిన పిన్ని నాకా ఫొటో

వ్యయంగా తెచ్చియిచ్చింది. ఇది కథ. సారధి ముఖంలో లక్ష్మి పోలి కలు కొట్టొచ్చినట్లు కనిపించడం లేదూ?...... దావి తెంగే దాన్ని ముంగదీసింది. మువ్వొక్క ఉత్తరం రాసేవుంటే కథ ఎలా తిరిగేదో.'

ఫొటో చూస్తూ ఆడదానిలా న్నీరు విడుస్తున్న శేఖరం తలఎత్తి కెలా చెప్పను జానకి. నేను ర్యం చెప్తూ వెంటనే ఉత్తరం సేను. కాని అది యెందుకంద నో కారణం తెలియదు. దానికి బాబు రాకపోయేసరికి తనంత క్ష్యంగా ఉంటే నేనుమాత్రం ందుకు రాయాలి? అని ఊరు న్నాను. మనస్సుమాత్రం లక్ష్మి సం కలవరించేదంటే మ వ్వ మ్మగలవా? నేను ద్రాద్దామను న్నాను. కాని ఆ రోజు నేను రుసుగా మాట్లాడేనది వెంటనే న్ను తీసుకొచ్చిన బావ ఏమం డో అన్న అభిమానం అడ్డువచ్చి నేశాను.'

"హుం. నీ పంతమే అన్ని అనర్థా హా కారణమయింది. చిన్న మాట ంపుతో నన్నూ మీ బావనీ రం చేసుకున్నావు. ఎందుకు బివ్వలేదోనని ఇంకొక్కఉత్తరం యలేక లక్ష్మిని పోగొట్టు న్నావు. ఇకనయినా ఆ పంతాలు దిపెద్దూ."


"ఇంకా పంతాలెందుకే జానీ, ఇప్పుడు నా కర్థముంది. సారధిని చూడగానే నాకేదో చెప్పలేని అను భూతి కలిగింది. వాడిలోని ఆకర్షణ అనుకున్నాను కాని అది నా స్వంత రక్తస్పందన అనుకోలేదు. ఇప్పటికి జరిగింది చాలు. వాడిని నాతో తీసి కుని వెళ్ళి నా లక్ష్మికి మారుగా చూసుకుంటాను."

"ఎంత వెఱ్ఱివాడివిరా అన్నయ్యా? పాపం ఇంకొక రెండు నెలలలో డాక్టరు డిగ్రీ తీసుకోబో తున్న వాడిని కష్టపడక్కరలేకుండా వచ్చాడని కొడుకని చెప్తామను కుంటున్నావా?" వేళాకోళం చేసి నవ్వబోయింది జానకి.

"వాడికయిన ఖర్చంతా యిచ్చు కుంటానులే" అభిమానంగా అన్నాడు.

"అదికాదన్నయ్యా నువ్వు బాగా ఆలోచించడం లేదు. ఎప్పుడూ తాటాకుల మంటలా ఉద్రేకపడిపో వడమే. వాడిని నువ్వు తీసుకుని వెళ్తే ఇన్నాళ్ళూ లేని కొడుకిప్పు డెలా వొచ్చాడని లోకులు గుస గుసలు మొదలుపెట్టరూ? మన పెద్దల తెలివితేటలతో గుట్టుగా ఉన్న ఈ సంగతి బయటికి రావడం అంత శ్రేయస్కరం కాదు. ముఖ్యంగా సారధికి తన జీవితరహస్యం తెలి యడం నా కిష్టంలేదు. అప్పుడు వాడికి నీ మీద ఎటువంటి గౌరవం ఉంటుందో ఆలోచించావా? నేనూ మీ బావా వాడిని విడిచి ఉండ గలమా? నువ్వు కావలసినప్పుడల్లా వచ్చి చూసి పోతూ వుండు."

దాన్ని కుస్తీలకు కూడా తీసికెళ్లొద్దని చెబితే విన్నాడు కాదు —



'మీ చెల్లెలన్నది కూడా చాల వరకు నిజం బావా! వాడినిక్కడే ఉండనివ్వు.'

'సరే మీ మాట కాదనగల శక్తి నాలో లేదు' అని లేచి వీధి వరం డాలో కొంచెం గాలి పీల్చుకుందా మని వెళ్ళిన శేఖరానికి గేటుదగ్గర యేదో నీడ వడివడిగా కదిలిపోవడం కనిపించింది. ఏదో అనుమానంతో గేటుదాకా వెళ్ళిచూస్తే వడిగా పోతున్న సారధి రెండు మూడిళ్ళ తరువాత కనిపించేడు. 'సారధీ, సారధీ' అంటూ వెనకనే వెళ్ళ బోయాడు.

ఇదేమీ గమనించని జానకమ్మ లోపల్నుండే, 'వాడేవస్తాడన్నయ్యా చలిగాలి వేస్తోంది లోపలికి రా! అంత గాభరా ఎందుకు?' అంది.

'వాడు మనమాటలు విన్నా డేమోనని భయంగా వుంది.'

'నీదివట్టి పిరికిమనస్సు బావా! విదేశాలు వెళ్ళినా మారలేదు నువ్వు.' నవ్వేడు శ్రీపతి.

అందరికీ పక్కలు వేసింది జానకి. కొడుక్కిష్టమని మధ్యాహ్నం చేసిన చేగోడీలు అతని పక్కదగ్గిర బల్ల మీద పళ్ళెం మూతవేసి పెట్టింది. పక్కనే మరచెంబుతో మంచినీళ్ళ గ్లాసు మూతవేసి పెట్టింది. రాత్రి పడుకునేముందటువంటి చిరుతిళ్ళు తినడమంటే సారధి కెంతో యిష్టం.

సావడిలో అన్నగారికి మడత మంచం వేసింది. పడకగది చేరేసరికి గడియారం పన్నెండు కొడుతోంది. ఉలిక్కిపడిందామె. మాటలలో వేళ తెలియలేదు. మొదటాట సిని

మాకని వెళ్ళిన కొడుకింకా రాలేదు. అన్నయ్యది చెప్పిం నిజమేమో. వాడు విన్నాడేమో. భర్త దగ్గరగా వెళ్ళిచూసింది శూన్యంలోకిచూస్తూ పడుకున్నారాయన.

"నిద్ర రావడంలేదా? వాడింకా రాలేదండీ?"

"వస్తాడులే పడుకో" అని పక్కకి తిరిగి ముసుగు పెట్టుకున్నాడాయన.

ఆందోళిత మనస్సుతో మెల్లగా నడుస్తూ వెళ్ళి తన పక్కమీద వొరిగింది.

గడియారం టిక్కు టిక్కు శబ్దం తప్ప యింకేం వినిపించడంలేదు. ఒంటిగంట, రెండుకూడా విన్నది. కాని సారధి రాలేదు. ఆమెకు నిద్ర రావడంలేదు. సావడిలోని మడత మంచం చేస్తున్న శబ్దం శేఖరం నిద్ర పోలేదని చెపుతోంది.

"ఏమండీ!" మెల్లగా భర్తను పిల్చింది.

"ఊఁ"

"వాడు రాలేదండీ."

"నేనూ అదే అనుకుంటున్నాను. ఈ అర్ధరాత్రి యేంచేస్తాం! తెల్లవారి చూద్దాం."

చేసేదిలేక మాట్లాడకుండా పడుకుందామె.

తెల్లవారింది. సారధి జాడలేదు. బావమరదులిద్దరూ ఊరంతా పిచ్చి వాళ్ళలా రోజంతా తిరిగారు. యాక్సిడెంటేమయినా జరిగే యేమోనని పేపర్లన్నీ తిరగేశారు. లాభం లేకపోయింది.

జానకమ్మ ఎన్నో రోజులనుండి జబ్బుతో తీసుకుంటున్న దానిలాగ అయిపోయింది ముఖమంతా పీక్కు పోయింది. దవడలు లోనికి పోయాయి కళ్ళు ఉబ్బిపోయాయి.

"శేఖరం నా జాతక ఫలమింతే. ఈ అనర్థాలన్నిటికీ కారకుడిని నేనే. నేనున్నంతవరకు నన్ను వెన్నంటు తున్న కారుమేఘాలు మిమ్మల్ని కూడా ఆక్రమించు కుంటున్నాయి" అనుకుంటూ వెళ్ళిపోయాడు. భార్యకు, కూతురికి విషయమంతా చెప్పలేదు కాని సారధి వెళ్ళిపోయాడనిమాత్రం చెప్పేడు. స్తంభించి పోయింది భారతి.

అన్నగారెక్కడికో వెళ్ళిపోయా డన్న వార్త తెలియగానే కల్పవల్లి అత్తగారింటి నుండి వచ్చింది కాని తల్లి నూరడించడం ఆమె వశం కావడంలేదు జానకమ్మ ఒకపూటు తిని ఒకపూటు తినక గడుపుతోంది. సారధి వెళ్ళి పది రోజులయింది. జాడ తెలియలేదు.

పోస్టుమేను ఉత్తరం పడేసి వెళ్ళి పోయాడు కల్పవల్లి తీసి చూసింది. కవరు పై వ్రాత గుర్తుపట్టింది. "అన్నయ్య వ్రాసేడమ్మా" అని చించింది. వెయ్యి యేనుగులబలం వచ్చింది జానకమ్మకు. "యేమని వ్రాసేడు? నా తండ్రి క్షేమంగా ఉన్నాడుకదా? ఏది యిలాతే. నేనే చదువుకుంటాను" అంటూ మంచం దిగి లేచివచ్చింది.

ఈ లోగానే చదవటం మొదలు పెట్టిన కల్పవల్లి, "ఏమిటిది? సారధి మాఅన్నయ్య కాదూ?"అని ఆశ్చర్యం వెలిబుచ్చింది.

అదివిన్న జానకి నిర్జీవంగా చతికిలపడి పోయింది. "వాడికి తెలిసి పోయిందన్నమాట ఇంక దాపరికం ఎందుకు? ఉత్తరం సాంతం పైకి చదువుతల్లీ వింటాను."

అమ్మా,

నువ్వు అమ్మవుకావు. అమృత మూర్తివి. ముందు నీకు చేతులెత్తి నమస్కరించనీ అమ్మా! ఆ రాత్రి తెలిసింది నాకు నువ్వు నా కన్న తల్లివి కాకపోయినా నన్నెంత ప్రేమతో పెంచేవో. సినిమా మొదలు పెట్టేశారని వెళ్ళబుద్ధిగాక తిరిగి వచ్చేశాను. అప్పటికి నా ఊహలెలా వున్నాయో చెప్పనా? మీరు పెళ్ళి సన్నాహాల గురించి మాట్లాడుతూ వుంటారు; మామయ్య తప్పక మిమ్మల్ని ఒప్పిస్తాడని, ఆ ఆనందంలో మీ మాటలు చాటుగా వినాలని అనిపించింది. బయట నిశ్శబ్దంగా నిల్చున్నాను.

నువ్వు ఫొటో చూపించి చెప్తున్న ప్రతిమాట నా నెత్తిమీద పిడుగు దెబ్బల్లా తగిలేయి. మొదట మామయ్య చేసిన అకృత్యానికెంతో అసహ్యం కలిగింది. కాని క్రమంగా ఆ పాప ఫలాన్ని నేనేఅని, నా కన్న తల్లి నిర్దాక్షిణ్యంగా బలి అయిందని వింటూవున్న నా మనోభావాల్ని వర్ణించలేకుండా ఉన్నాను. మామయ్యను, కాదు నా తండ్రిని, ఆ క్షణంలో ఏం చేసినా పాపం లేదన్నంత కోపం వచ్చింది.

లోనికి రావాలని అడుగు ముందుకు వేసిన నాకు చల్లని నీ ముఖం యెదురయింది. చల్లబడి పోయినాను. అప్పు డనిపించింది. నేనుమాత్రం అంతకన్నా ఘనకార్యం యేం చేశాను? తెలిసినా తెలియక పోయినా స్వంత చెల్లెలినే వేరు దృష్టితో చూశాను. ఇకముందామెకీ ముఖం ఎలా చూపించగలను? అందుకే వెళ్ళిపోతున్నాను.

నాకు తెలుసు నువ్వు, నాన్న గారు, చెల్లాయి మీరంతా నాకోసం బాధపడ్తారని. కాని మీమధ్య వెనకటిలా నిశ్చింతగా తిరగలేనమ్మా.

నేను చచ్చిపోను. నీకోసం చచ్చి పోలేను. అందుకే దూరంగా ఒక స్నేహితుడితో ఉంటున్నాను. మిమ్మల్నెప్పుడైనా చూడాలనిపించినప్పుడు తప్పక తిరిగివస్తానమ్మా. అంతవరకు నాకోసం వెతికే ప్రయత్నాలు చెయ్యకండి. నన్ను మరిచిపొండి. నీకు నాన్నగారికి నమస్కారములు. చెల్లాయికి ఆశీస్సులు.

ఇట్లు,


నీ ప్రేమను అనుభవించలేని

నీ

సారధి.

ఉత్తరంవిని నిర్లిప్తంగా "హుఁ. ఇన్నాళ్ళు నీ జన్మ రహస్యం చెప్ప కుండా పెంచినందుకు మంచి శిక్ష వేశావురా నాయనా?"అంది జానకి.

□□□



జరిగినకథ


గోమతి ఒకనాటిరాత్రి తన బాల్యాన్ని నెమరువేసుకుంటోంది. అప్పటికి ఆమెకి ఏడేళ్లు. రంగమ్మగారి కొడుకు గోవిందు ఆమె నేస్తం. వారిద్దరి అల్లరికి ఊరూ వాడా ఏకమయ్యేది. ఇలా వుండగా గోమతి తండ్రి రామనాథం ఒకనాడు తల్లిదండ్రులులేని తన మేనల్లుడు గోపాలాన్ని ఇంటికి తీసుకువచ్చాడు. వాడిని పెంచి పెద్దచేసే భారం తనపై వేసుకున్నాడు. గోమతిని వాడికిచ్చి పెళ్ళి చేయాలనికూడా రామనాథం దంపతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కాని వారి ఆశలను గోపాలం అడియాసలు చేశాడు. గోమతి తన్నుకాక గోవిందును ప్రేమిస్తున్నదని భావించి ఆమెను పెళ్ళిచేసుకోనని చెప్పివేశాడు

(గత సంచిక తరువాయి)

“ఇంత జరిగేక కూడా ఇంకా నన్నుఇంత ఆదరంగా ఎలా చూడగలుగుతున్నావు గోమతీ! ఇంత ఆప్యాయంగా ఎలా పిలువగలుగు తున్నావు?”

క్షణకాలం గోమతి గొంతులో ఎంత కాలంగానో దోబూచులాడుతున్న ఏదో మాట బయటపడాలని కొట్టుమిట్టాడింది. అంతకు పూర్వం ఏదో నాడు ఇటువంటి అవకాశం వస్తే ఉత్సాహంగా ఆమాటని బావకి కానుకగా అందించి ఉండేది. కాని, ఆనాటి సంఘటన తరువాత,

అతడు తన మనసుని అంత నిశ్చలంగా వెల్లడిచేశాక ఇంకేమనగలదు? అని మాత్రం ప్రయోజనం ఏముంటుంది?.



“ఈ బాంధవ్యాలకి, అనుబంధాలకి మించి మనమధ్య ఇంకొకటి ఉంది బావా. అదే చిన్ననాటి చెలిమి. ఎన్ని అనుభవాలని, ఎన్ని ఆనందాలని కలిసి పంచుకొన్నాం బావా! ఈ నాడు ఏదో మార్పు జరిగిందని వాటిని ఎలామరచిపోతాం?” మెల్లిగా ఆ మాట పూర్తిచేసి అక్కడినుంచి కదలిపోయింది గోమతి.

30

తెల్లవారి పెరట్లోకి వచ్చేడు గోపాలం. —కుండీలో తాను, గోమతీ కలిసి పెంచిన గులాబి మొక్కని చూసేడు. గులాబిపువ్వుల

గుత్తిలో రేకులు వాడి ఒక పువ్వు రాలిపోయింది. ముందురోజు దాని ఉనికికి చిహ్నంగా దాని తొడిమ మాత్రం ఇంకా గుత్తికి అంటిపెట్టుకొని వుంది.

నెమ్మదిగా గదిలోకి తిరిగి వచ్చేడు. తన వస్తువులు, బట్టలు పెట్టెలో సర్దుకున్నాడు. పనిమనిషి చేత బండికి కబురుపెట్టేడు తనతో కలసి ఆ ఇంటి జీవితాన్ని పంచుకొన్న ఎన్నో వస్తువులు అతనిలో జ్ఞాపకాలని రేపి కలతబెట్టేయి. ఆత్మీయంగా వాటిని తాకేడు. తనివి తీరా వాటిని చూసేడు. నెమ్మదిగా పెట్టె చేతబట్టుకొని బయటికి వచ్చేడు.

గోపాలం ప్రయాణమై వెళ్ళిపోతుంటే సావిత్రి బాధగా చూసింది. ముందురోజు గోపాలం మాటలతో పడ్డ గాయం ఆమె మనసులో బాగా లోతుగా తగిలింది. కాని ఆ ఇంట పెరిగిన పిల్లడు అన్నిటినీ వదలుకొని అలా దీనంగా వెళ్ళిపోతుంటే మౌనంగా ఉండలేకపోయింది.

'అయిందేదో అయింది. ఈ కారణంగా బాంధవ్యాన్ని తెగదీసుకోకు గోపాలం. అప్పుడప్పుడు వచ్చిపోతుండు' అని చెప్పాలనుకొని బయటికి వచ్చింది.

ఎర్రగా వాచిన కళ్ళు తుడుచుకొంటూ పక్క వసారాలోకి తప్పుకుపోతున్న కూతురు ఆమె కంటబడింది. విసురుగా మేనల్లుడి ముందుకువచ్చి, 'ఈ జన్మలో నీ ముఖం మాకు చూపించకు. నీ గాలి ఈ ఇంటికి సోకనీకు' అని చెప్పి వెళ్ళిపోయింది.

'నువ్వు వెళ్ళిపోతున్నావని నాకు బాధగాలేదు గోపాలం! బ్రతుకులో బాగుపడే ప్రయత్నంలో బయటికి కాలుపెడ్తున్నావు. ఈ విధంగా వెళ్ళిపోతున్నావన్నదే నా మనసులో ములులా గుచ్చుకొంటున్నది. మమ్మల్ని పూర్తిగా మరచిపోకు బాబూ! ఎప్పుడయినా గుర్తుకువస్తే ఒక ఉత్తరంముక్క రాయి. ఏరోజైనా మనసుపుడితే ఒకసారి వచ్చి చూసిపో. ఇంతకన్నా నేను చేయగలిగింది, చెప్పగలిగింది ఏమీలేదు' అన్నాడు రామనాథం వస్తున్న దుఃఖాన్ని ఆపుకొంటూ.

'అప్పుడే వెళ్ళిపోతున్నావేం?' ఎదురుగా వచ్చిన గోవిందు ప్రశ్నించేడు.

'రిజల్ట్సు వచ్చేయికదా! సీటు కోసం ప్రయత్నించాలి'

'ఎమ్మెస్సీ చదువుతావా?'

'అదే అభిప్రాయం' పక్కకి ముఖం తిప్పుకొంటూ అన్నాడు గోపాలం.

అతడి కంటికొనలో అంతవరకు దాగిఉన్న నీటిబొట్టు బుగ్గలమీదుగా జారి పడింది.

'అదృష్టవంతుడివి.'

'నేనా!' ఆశ్చర్యంగా తిరిగి చూసేడు గోపాలం.

'లేకపోతే నేనా! రాసిన ప్రతి పేపరులో ఫస్టుమార్కులు కొట్టుకువస్తుంటే ఎమ్మెస్సీలే చదువుతావా, ఇంకా పిహెచ్‌డీలే చేస్తావా? నీకేమయ్యా సరస్వతీపుత్రుడివి' అన్నాడు గోవిందు, గోపాలం భుజం తట్టుతూ.


'నిజం గోవిందూ! ఎవరి అదృష్టం వాళ్ళది. ఇంకొకరికి రమ్మన్నా రాదు' అన్నాడు గోపాలం బాధగా.

బండిలో కూర్చుని గోమతికోసం ఇటు అటు చూసేడు గోపాలం. ఆ గాజుల గలగల, ఆ నవ్వుల కిలకిల ఆ చుట్టుపక్కల ఎక్కడా విన్పించలేదు.

నీ చిన్ననాటి స్నేహితుణ్ణి అంపకం పెట్టేందుకైనా అడుగు బయటికి వేసి రాలేకపోయేవా గోమతీ! నిన్న నువ్వు చూపిన ఆప్యాయత ఇంతలోనే ఇంకిపోయిందా? అనుకొన్నాడు గోపాలం.

బండివాడు తొందరచేసేడు. బండి కదిలింది. రెండు గజాలు నడిచింది. డాబామీద గోడకి ఆనుకొని, కదలిపోతున్న బండిలోకి చూస్తున్న గోమతి కన్పించింది. ఆమె కళ్ళలో కన్నీరు సుళ్ళు తిరుగుతున్నది. ఏడ్చి, ఏడ్చి వాచి ఎర్రబడి ఉన్నాయి ఆమెకళ్ళు.

ఒక్క ఉదుటున బండిదిగి ఇంటిలోకి పరుగు తీయాలనిపించింది గోపాలానికి. గోమతిని దగ్గరికి తీసుకొని, ఆ కన్నీటిని తన చేతులతో తుడిచి, వాడిన ఆ బుగ్గల మీద ముద్దులవర్షం కురిపించాలనిపించింది. నేను ఎక్కడికి పోను! గోమతీ. నిన్ను



కోర్టులో ప్లీడరు: నీ వయస్సెంతో చెప్పమంటే నవ్వుతావేం?

ముద్దాయిణీ లేక సాక్షిణి: మీ జీతం ఎంతో చెప్పండి.

ప్లీడరు: నాకు జీతమేమిటి, నాకు జీతం వుండదు.

ము: పిచ్చివాడా; మొగవాడి జీతం, ఆడదాని వయసూ అడక్కూడదు. ఇప్పటికేనా తెల్సిందా?

విడిచి నేను స్వర్గానికైనా పోను— అని చెప్పాలనిపించింది.

ఆత్రంగా బండి వెనుకగా దిగేందుకు ఉపయోగించే ఇనప రేకు మీద కాలు మోపేడు. గోడ పక్కగా నిలచి ఉన్న గోమతివంకే చూస్తూ, రెండో కాలు తియ్యబోయేడు. తేలుకాటు తిన్నవాడిలా అదాటుగా కాలుని వెనక్కి లాక్కొన్నాడు.

గోమతి వెనకగా ఆమెని ఊరడిస్తూ, ముంగురులు సవరిస్తూ ఉన్న గోవిందు ముఖం కన్పించింది. తన

చేతిలోని రుమాలతో ఆమె కన్నీటిని తుడుస్తూ నవ్వుతూ ఏదో అంటున్నాడు. అతడి కళ్ళలోకి చూస్తూ జవాబు చెప్తున్నది గోమతి. నాలుగు రోజుల ముసురు వెనుక ఆకాశం మీద కన్పించే చిరుఎండలా ఏదో తృప్తి ఆ ముఖంలో లీలగా కన్పించింది గోపాలానికి.

గోమతి కన్నీరు తుడిచేందుకు నా అవసరంలేదు. నా కన్న అప్తుడు, ఆమె మంచి చెడ్డల్లో పాలుపంచుకొనేందుకు సిద్ధంగా ఉన్నాడు. నాకిక్కడ స్థానం లేదు. నేను నిర్ణయించుకొన్నదే సరియైన మార్గం. మధ్యలో వచ్చిన నేను మధ్యలోనే తొలగిపోవాలి — అనుకొన్నాడు.

బండిలో సర్దుకొని కూర్చుని ముందు రోడ్డుని దీక్షగా చూడసాగేడు. తాము ముగ్గురూ కలసి తిరిగిన ప్రదేశాలు ఒక్కటొక్కటిగా కనుల ముందునుంచి తప్పుకొంటుంటే రుమాలుతో కళ్ళొత్తుకున్నాడు. అతడు మొదటిరోజు గోమతి చేతిలో దెబ్బలుతిన్న ఎలిమెంటరీ స్కూలు ఆవరణ అతడి చెవుల్లో ఎన్నో రహస్యాలు ఊదింది.

తాణాకచేరీలో సంపెంగచెట్లు విరగపూచి ఉన్నాయి. రాలిన పువ్వులు ఒత్తుగా నేలమీద ఎండి ఉన్నాయి. 'నేను కోసుకోకపోతే పాపం ఆ పువ్వులన్నీ అలాగే వాడి నేలమీద రాలిపోతాయిబావా! నాకింతో జాలేస్తుంది వాటిని చూస్తే' గోమతి మాటలు తలపుకి వచ్చేయి. గోపాలం కళ్ళు చెమ్మగిల్లేయి.

అప్పుడే విచ్చుకొంటున్న పువ్వులా నా బ్రతుకులో ఎన్ని సువాసనలు, ఎన్ని అందాల నింపేవు గోమతీ! ఆ రోజులు తిరిగిరావు. ఆ జీవితం నాకికలేదు.

స్టేషనులో కూసిన రైలుకూతలో గోపాలం నిట్టూర్పు కలసిపోయింది.

31

వేసవికాలం తిరిగి వచ్చింది. ఏడాది ఎంతలో గడచిపోయింది? ఇంకా నిరుటి ఎండలు అనుభవిస్తున్నట్టే ఉంది అనుకొన్నారు–రంగమ్మగారింట అద్దెకున్న ఆడంగులు. కాని, రామనాథంగారింట ఆ ఏడాది ఎన్నో మార్పులతో, కూర్పులతో కదలలేక, వదలలేక అవతల కాలు పెట్టింది.

వైశాఖమాసం మొదట్లోనేఉన్నా ఎండల ప్రతాపం బాగానే అందుకొంది. నుదిటినుంచి కారుతున్న చెమట తుడుచుకొంటూ బొత్తుగా పెట్టిన కవర్లమీద ఎడ్రసులు రాస్తున్నాడు రామనాథం.

'ఇదిగో పసుపు' చిన్నగిన్నెలో తడిచేసిన పసుపుగుండను తెచ్చి పెట్టింది సావిత్రి.

'ఒకదానికి ఇంత పెట్టిపో. మిగిలినవి నేను చూసుకొంటాను' అన్నాడు రామనాథం.

సావిత్రి ఒక్కసారి కళ్ళుమూసుకొని భగవంతుని ధ్యానించి, శుభలేఖ ఒకటి చేతిలోకి తీసుకొని, నాలుగు చెరగుల పసుపు బొట్లు పెట్టింది.

తల్లి వెళ్ళిపోయేక మెల్లిగావచ్చి తండ్రికి చేరువగా కూర్చుంది గోమతి.

ఒక్కసారి కూతురివంక చూసి తిరిగి తన పనిలో మునిగిపోయేడు రామనాథం!

చేతిలోని శుభలేఖని ఇటు అటు తిప్పుతూ 'నాన్నా!' అంది గోమతి మెల్లగా.

'ఏంతల్లీ! ఏంకావాలి?'

'బావకి కూడా ఒకటి పంపు నాన్నా! గోమతి రమ్మన్నాదని ఉత్తరం రాయి.'

'ఎక్కడ ఉన్నాడో? ఏంచేస్తున్నాడో? వాడు పంపిన మనియార్డరుకూడా మీ అమ్మ తిప్పిపంపింది. ఎడ్రసయినా చూడలేదు. ఎక్కడికని రాయనుతల్లీ.'

'ఆ జనార్దనంగారి ఎడ్రసుకే రాయి నాన్నా! అక్కడే ఉండి ఉంటాడు. లేకపోయినా ఆయనకి బావ ఎక్కడ ఉన్నది తెలిసి ఉంటుంది.'

గోమతి మనసులో గోపాలం వెళ్ళిన తరువాత జరిగిన సంఘటనలు ఒకటొకటిగా తొంగిచూసేయి.

బావకి తన్ను పెళ్ళిచేసుకోవడం ఇష్టంలేనంత మాత్రాన అతన్ని శత్రువులా ఎందుకు చూడాలి? తల్లి అన్ని మాటలు అని ఇంటినుండి ఎందుకు వెళ్ళగొట్టింది? చివరకి ఇల్లు విడిచి వెళ్ళిపోతున్నప్పుడైనా ఒక్క అదరమైనచూపుకి,మాటకి అతడునోచుకోలేదు. తల్లి "నీముఖం ఈజన్మలో చూపకు" అంటూ శాసించింది; తను ముఖం చాటుచేసుకొని డాబామీదికి పోయి నిల్చింది. అయినా చంపుకోలేని ఏ మమకారం వల్లనో అవమానాలన్నిటిని మౌనంగా భావించి తనకి తానుగా ఉత్తరం రాసేడు బావ.

గోమతి ఆలోచనలలో ఆరోజు నిలచింది ఉదయం పదిగంటలవేళ. గోపాలం ఇల్లువిడిచి వెళ్ళి పదిరోజులకి పైగా అయింది. గోమతిస్నానం చేసి పొడిబట్ట ఒంటికి చుట్టబెట్టుకొని, భోజనాల గదిగుండా వక్క గదిలోకి వెళ్తున్నాది. తల్లిచేతిలో అప్పుడే టపాలో వచ్చిన ఉత్తరం ఉంది. ఆ దస్తూరి గోమతికి పరిచయమయిందే.

జనసమ్మర్దంలో తప్పిపోయిన పిల్లడికోసం ఊరూ, వాడా వెదకి వేసారి ఇంక ఆ పిల్లడు తనకి దొరకడనుకొన్నప్పుడు ఏచాటునుంచో 'అమ్మా' అంటూ ఆ బిడ్డ వచ్చి పిలిస్తే ఆ తల్లి పొందే ఆరాటం ఎలా ఉంటుంది? ఒక్కసారిగా తనయుని తనివితీరా ఒళ్ళంతా నిమిరి, కళ్ళనిండుగా చూసుకొని తృప్తి పడాలని ఆరాట పడుతుంది.

గోపాలం ఉత్తరం గోమతిలో అటువంటి ఆరాటాన్నే కలుగజేసింది.

"ఉత్తరం ఎక్కడనుంచి అమ్మా?" తెలియనట్లు ప్రశ్నించింది.

కూతురివైపు ఒక్కసారి తీక్షణంగా చూసింది తల్లి.

"నీకు సంబంధించింది కాదు" కాగితాన్ని గుప్పెటలో పట్టుకొని కసురుకొంటూ సమాధానం చెప్పింది. తలదించుకు వెళ్ళిపోయింది గోమతి.

తల్లి ఎందుకలా అబద్ధంచెప్పింది. బావ అందులో ఏంవ్రాసిఉంటాడు? తల్లికి ఆనందం కలిగించే మాట వ్రాయలేదని తెలుస్తునేఉంది. మరింకేంరాస్తాడు?

మరునాడు వంటఇల్లు తుడుస్తుంటే చిన్న కాగితంముక్క కూరలబుట్ట పక్కగా పడిఉంది. ఆ దస్తూరి చూసి ఆత్రంగా ఆకాగితాన్ని అందుకొంది గోమతి.

"నా ప్రియమైన గోమతీ!" ఆ చిన్న కాగితం ముక్కలో ఆ సంబోధనకి మించి మరేమీలేదు. ముందురోజు తల్లిచేతిలో తను చూసిన ఉత్తరం బావ తనకి వ్రాసింది. మరి తల్లి తనకి అందకుండా ఎందుకు దాచిపెట్టింది? దానిని చూడాలన్న కోరికను గోమతి ఆపుకోలేకపోయింది.

ఇల్లు సర్దే నెపంతో మూలమూలలా వెతికిచూసింది. ఆ ఉత్తరంలోని మిగిలిన భాగం అంతా అగ్నిహోత్రుడికి ఆహుతి అయిందని, తల్లిచేతిలోంచి గాలికి ఎగిరివచ్చిన ఆ కాగితంముక్క తనకి మరికాస్త వేదనని అందజేసేందుకు మాత్రమే మిగిలి ఉందని గోమతికి తెలియదు.

ఆరునెలల తరువాత ఐదువందల రూపాయల మనియార్డరు గోపాలం అత్తపేర పంపేడు. పోస్టు బంట్రోతు మనియార్డరు తెచ్చే సమయానికి పొరుగింటి పుల్లమ్మ సావిత్రితో పిచ్చాపాటి వేసుకొని కూర్చుంది. "అబ్బో ఐదువందలే" అంటూ నోరు వెళ్ళబెట్టింది. 'ఎవరు పంపే'రంటూ ప్రశ్నించింది.

"మా మేనల్లుడు" అంది సావిత్రి మనియార్డరుఫారం వంక గర్వంగా చూస్తూ. క్షణకాలం తటపటాయించి పోస్టుబంట్రోతు అందించిన కలం అందుకొంది.

అంతలో ఏ గాలి సోకిందో, అప్పుడే చూస్తున్నట్లు వింతగా ఆ డబ్బువైపుచూసి "దీనిని తిప్పి పంపివేయాలంటే ఏమిచెయ్యాలి" అని ప్రశ్నించింది.

ఆ ఇంటిని, పరిసరాల్ని, ఆమె కట్టిన చీరను పరీక్షగా చూసి, ఏమిచెయ్యాలో చెప్పేడు పోస్టు బంట్రోతు.

"ఆడపిల్ల పెళ్ళి తలపెట్టినదానివి. ఎంతఖర్చు సమయం? అభిమానంగా ఆ పిల్లడు సొమ్ము పంపితే తిప్పి పంపుతాననంటావేం?" అంది పుల్లమ్మ.

"చిన్నపిల్లడు. ఏదో ఇంతకాలం మాఇంట ఉండి చదువుకొన్నాడని పంపేడు. వాడు పంపేడుకదా అని

మనం అందిపుచ్చుకోడమేనా పుల్లమ్మగారూ! ఈ డబ్బుకోసం వాడిని నేను పెంచి పెద్దచేసేనా చెప్పండి' అంది సావిత్రి

గది కిటికీలోంచి ఈ సంఘటన చూసిన గోమతి ఇంతతో బావతో తెగతెంపులు చేసుకొన్నట్లే ఇంక అతని వైపునుండి రాజీ ప్రయత్నం ఏదీ జరగదు — అనుకొంది.

'గోమతి పెళ్ళికి డబ్బు పంపుతాడుట. తన డబ్బు రాకపోతే నా కూతురికి పెళ్ళి చెయ్యలేననుకొంటున్నాడులాగుంది. తన ఔదార్యం చాటుకొందికే నేనూ, నా కూతురూ అనువుగా దొరికేమా?' ఉద్రేకంగా భర్తతో ఆ వార్త చెప్పింది సావిత్రి.

'ఇక్కడ ప్రధానమయింది డబ్బు కాదు సావిత్రీ... మనసు' అన్నాడు రామనాధం.

తండ్రిమాట తన ఆలోచనకి ప్రతిధ్వనిలా విన్పించింది గోమతికి.

బావ మనసు నీకు తెలియంది కాదు నాన్నా! ఈ పెళ్ళికి అతడు వచ్చినా, రాలేకపోయినా, నా శుభం కోరేవాడు. ఏదో విధంగా ప్రయత్నించి ఈ శుభలేఖ అందేలా చెయ్యి—అని చెప్పాలనుకొంది గోమతి.

తల్లి కాఫీ పట్టుకుని అక్కడికి రావడంతో ఆ మాటని మనసులోనే పూడ్చిపెట్టి మౌనంగా లేచి వెళ్ళిపోయింది.

32

పెళ్ళిపీటలమీద తలవంచుకొన్న గోమతి క్షణకాలం కళ్ళెత్తి పెళ్ళిపందిరి అంతా కలయజూసింది. దూరంగా పందిరి రాటను ఆనుకొని నిల్చిఉన్న ఒక యువకుడు దీక్షగా తనవంకే చూడడం గమనించింది. క్రీనీడలో అతని ముఖం అంతగా కన్పించలేదు. మనిషి ఒడ్డూపొడుగూ అంతా గోపాలంలాగే ఉన్నాడు.

పరాయివాడిలా అంతదూరంగా ఉండిపోయేవేం బావా! దగ్గరికివచ్చి పలకరించేందుకు నీకు మనస్కరించలేదా? అంత శత్రుత్వం మనమధ్య ఏముంది చెప్పు? అలా అనుకొన్నవాడివి ఈ పెళ్ళికి ఎందుకు వచ్చేవు? గోమతి మనసులో బాధపడింది.

ఆ రాటకి దగ్గరగా గాలి తగ్గిపోయిన పెట్రొమాక్సు లైటుని తొలగించి కొత్తది పెట్టేరు అతడు గోపాలంకాడు. ముఖంలో అసలు ఆ పోలికలేలేవు. గోమతి మనసు కలిగించిన భ్రాంతిలోపడి ఆ యువకుడిలో గోపాలం పోలికలు ఉన్నట్లు భావించింది.

బావ రాలేదు— అనుకొంది గోమతి.

ఎందుకు వస్తాడు? ఎలావస్తాడు? మనసు ప్రశ్నించింది. అసలు అతడికి శుభలేఖ అందిందో లేదో ? అనుమానం తొంగిచూసింది.

పురోహితుల మంత్రపఠనంమధ్య, పుణ్యస్త్రీల ఆశీర్వచనాలమధ్య గోమతి మెడలో మంగళసూత్రం కట్టేడు గోవిందు. ఆ శుభ సమయాన తన మనసులోని ఇతరమైన ఆలోచనలన్నిటినీ తొలగదీసి, నిర్మల హృదయంతో గోవిందుకి స్వాగతం పలికింది గోమతి.

ఈ జీవితంలో నీకు నేనూ, నాకు నువ్వూ గోవిందూ! మనమధ్యగా మూడో వ్యక్తికి చోటులేదు; అనుకొంది.

అంతరంగంలో ఎక్కడో రేగుతున్న అశాంతిని వెలికి నెట్టింది. కంటికొనని ముత్యంలా మెరుస్తున్న కన్నీటి బొట్టుని కొనగోట చిమ్మివేసింది. ఎదురుగా మండుతున్న అగ్నిహోత్రుడి సాక్షిగా మనస్ఫూర్తిగా ప్రమాణం చేసుకొంది. ఆ మాటల్ని మనసులో ఒకసారి మననం చేసుకొంది.

మనసులో ఏకాలుష్యం లేకుండా నిర్మలంగా నీకు చెయ్యి అందిస్తున్నాను గోవిందూ. బ్రతుకులో, చావులో నీ సరసన నిలుస్తాను, కష్టంలో, సుఖంలో నీచేయి విడువకుండా నడుస్తాను. నిండు మనసుతో నిన్ను ప్రేమిస్తాను.

మానసికంగా తన్నుతాను అర్పణ చేసుకొంది గోమతి. భౌతికంగా ఆమెచేతిని గోవిందు చేతిలోపెట్టి "ఇంక నీదే భారం" అంటూ అప్పగింత పెట్టేరు రామనాధం దంపతులు.

పెళ్ళిపీటలమీద సీతారాముల్లా ఉన్న కోడల్ని, కొడుకునిచూసి



బిచ్చగాడు: భవతి, భిక్షాందేహి, మాతా, అన్నపూర్ణా!

ఇల్లాలు : (ముసిముసి నవ్వుల్తో అన్నం తెచ్చివేసి) పేరుపెట్టి పిల్చి అడగక్కర్లేదు బాయనా. అమ్మగారూ బిచ్చం అంటే చాలు.

మురిసిపోయింది రంగమ్మ. నాతల్లీ! ఈ అనుబంధం ఈనాటిది కాదమ్మా! మాటనేర్చిననాడే 'నా గోవిందు' అన్నావు. నడక నేర్చిననాడే వాడికి చెయ్యి అందించేవు. ఈ రోజు పూర్తిగా వాడిని వశపర్చుకొన్నావు. నాకింక బెంగలేదు గోమతీ... అన్నీ నువ్వే చూసుకుంటావు - అనుకొంది రంగమ్మ తృప్తిగా.

వివాహ విధులన్నీ ముగిసేయి. వధూవరులు పెద్దల ఆశీర్వచనాలు పొందేరు. కూతుర్ని అక్కున చేర్చుకుని జలజల కన్నీరు కార్చింది సావిత్రి.

"ఎందుకమ్మా కంటతడి పెడ్తున్నావు? ఈరోజు నేనెంతో ఆనం

దంగా ఉన్నానమ్మా. నా బ్రతుకులో పరిపూర్ణత, నా మనసులో సంతృప్తి ఈనాడే కలిగేయనిపిస్తున్నాయమ్మా! గోవిందుని నే నింతగా ప్రేమిస్తున్నానని ఈ రోజు వరకు తెలుసుకోలేక పోయేనమ్మా! ఈ పవిత్ర మాంగల్య ధారణతో నా మనసులోని చంచలత తొలగిపోయింది. కష్టమైనా, సుఖమైనా గోవిందుతో నా జీవితం ముడిపడిపోయింది.

"నీ కూతురి బ్రతుకుబాట పొడుగునా నవవసంతం వెల్లివిరియాలనీ, కదలిపోయినకాలం గుర్తుకిరాకుండా తలనిరాని మమతలు కరగిపోవాలనీ నిండు మనసుతో ఆశీర్వదించమ్మా! ఇంతకన్నా నేనేం కోరను. ఈ వరం నాకు చాలు" అంటూ తల్లి గుండెలపై వాలిపోయింది గోమతి.

అప్పుడే ఏదో పనిమీద గదిలోకి వచ్చిన రామనాథం ఆ తల్లీ కూతుళ్ళనిచూసి తనూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

"ఎక్కడికో కూతురు దేశాలు విడిచి పోతున్నట్టు అలా బెంగ పడతావేమే? ఈ గుమ్మంలోంచి "గోమతీ" అని పిలిస్తే ఆ గదిలోంచి "ఓయ్" అని పలుకుతుంది" భార్యని ఓదార్చేడు.

33

గోవిందుకి మొదటినుంచీ చదువాశ్టే అబ్బలేదు. 'వివాహో విద్యనాశాయ' అన్న నానుడి సార్ధకం అయేలా పెళ్ళి అయేక అసలే సాగలేదు. గోమతి ఆ ఇంట కాలు పెట్టగానే గోవిందు చదువు కోటాకు వేసింది. మారాషు తొడిగే అవకాశం మరి లేదని తెలుసుకున్న రంగమ్మ ఏదైనాఉద్యోగం చూసుకోమని కొడుకుని హెచ్చరించింది.

ఏడాదిపాటు ఎప్రెన్‌టీస్‌గా ట్రయినింగు అయి రెండువందల రూపాయల జీతంమీద ఒక వర్క్‌షాపులో ఉద్యోగం సంపాదించేడు గోవిందు.

భర్త పోయినదగ్గరినుంచి కొడుకే సర్వస్వం అనుకొని అల్లారుముద్దుగా పెంచి పెద్దచేసిన రంగమ్మ ప్రయోజకుడు అయిన కొడుక్కి తమ ఆస్తి అప్పుల వివరాలు అందచేసింది.

తల్లి మూసివుంచిన గుప్పిటలో ఏదో నిక్షేపం ఉందని అంతవరకు అభిప్రాయపడిన గోవిందు అత్తైసరులా ఉన్న ఆస్తి అప్పుల్ని చూసి దిగాలుపడ్డాడు. గోమతి భర్తకి ధైర్యం చెప్పింది.

"భగవంతుడి దయవల్ల నీకు ఉద్యోగం అయింది. అవసరమయితే ఉపయోగించుకోడానికి నాకాపాటి చదువు ఉంది. ముగ్గురు మనుష్యులం బ్రతకలేకపోము, ముందు చెయ్యవలసిన పని ఋణవిముక్తులం అవడం. దానికి మార్గం ఆలోచించు" అంది.

గోమతి వివాహమైన రెండేళ్ళనాడు ఇల్లు అమ్మి, అప్పులుతీర్చి, ఆ ఊరునుంచి భార్యతో పట్నం చేరుకొన్నాడు గోవిందు.



కూతురు ఊరువిడిచి వెళ్ళిపోతుంటే కళ్ళనీళ్ళు పెట్టుకుంది సావిత్రి.

"ఏమున్నా లేకున్నా మా కళ్ళ ఎదురుగా ఉంటావని ఈ సంబంధం చేసేమే అమ్మా! దూరంగా వెళ్ళిపోతున్నావే నా తల్లీ" అని బాధపడింది.

"రైళ్ళు, బస్సులు గంటకొకటి, గడియకొకటి తిరుగుతున్న ఈ కాలంలో దూరంకోసం బెంగపడడమేమిటమ్మా! నీ కెప్పుడు నన్ను చూడాలనిఉన్నా ఒక కార్డురాసి పడేయి. మూడోనాటికి నీ ఇంటి ముంగిట ఉంటాను" అంటూ తల్లిని ఓదార్చింది గోమతి.

ఆలోచనలలో ఎంతో సుగమంగా, సమగ్రంగా తోచే పనులు ఆచరణకి వచ్చేసరికి బ్రహ్మజెముడు డొంకల్లా ఎటునుంచి నరకడం మొదలుపెట్టాలో తెలియనంత గజిబిజిగా తయారవుతాయి.

అత్తతో, భర్తతో ఆ ఊరు వచ్చిన రెండేళ్ళవరకు గోమతికి పుట్టింటికి పోయి తల్లిని చూసే అవకాశమే కలుగలేదు. ఎప్పటికప్పుడు ఏవో అడ్డంకులు, అన్నింటినీ మించి ఆర్థికమైన యిబ్బందులు.

"గోవిందుకి నేను ఇంట లేకపోతే ఒక్క రోజు గడవదమ్మా. తనపని ఒక్కటికూడా తాను స్వయంగా చేసుకోలేడు. బొత్తిగా చంటిపిల్లవాడి వాటం. అత్తయ్య పెద్దది అయిపోతున్నాది. ఈ పనులన్నీ చూసే ఓపిక ఎక్కడ వుంటుంది చెప్పు? ఎప్పుడో ఒకసారి ఇద్దరం కలిసే

వేస్తాం' అంటూ ఉత్తరాలుమాత్రం రాస్తుండేది.


గోవిందుకి వచ్చే జీతంలో రమారమి నాలుగోవంతు ఇంటి అద్దెకే చెల్లు అయిపోతుంది. మిగిలిన సొమ్ముతో ఇల్లు గడవాలి. ఎంత లేదన్నా పది, పదిహేను రూపాయలు గోవిందు రాకపోకలకే అయిపోతుంది. మధ్యాహ్న సమయంలో కాస్త కాఫీకాని, టీ కాని తాగాలంటే మరో పది రూపాయలు. తెల్లని మజ్జిగనీళ్ళతో కాలక్షేపం చెయ్యాలన్నా పాలకి పాతిక రూపాయలకి పైగా అవుతుంది. ఇలా లెక్కలు వేసుకొంటూ పోతుంటే వచ్చే సొమ్ము నిత్యావసరాలకే సరిగా చాలకుండా పోతుంది. ఇంక ప్రయాణాలకి, అచ్చట్లకి, ముచ్చట్లకి అవకాశం ఏముంటుంది ?


పట్నంలో కాలుపెట్టిన కొద్ది రోజులకే గోమతి ఆశలు, ఆలోచనలు కలల మార్గం వదలి వాస్తవంలో అడుగుపెట్టేయి. పది కుటుంబాలవాళ్ళు నివసిస్తున్న ఆ ఇల్లు ఆమె స్కూళ్ళలో, పుస్తకాల్లో నేర్వని ఎన్నో పాఠాల్ని నేర్పింది.

నిప్పుని, నీళ్ళనికూడా కడుక్కొనేంతఆచారవంతమైన శుద్ధశ్రోత్రియ కుటుంబీకులం అని చెప్పుకొనే వరదరాజమ్మ కొడుకు కడుపునిండా చద్దిఅన్నం తిని, స్నానమైనా చెయ్యకుండా నుదుటిమీద ఇంత విభూతి మాత్రం పట్టించి ఆబ్దికాలు పెట్టేందుకు, పూజలు చేయించేందుకు పరుగులు పెడుతుంటే తెల్లబోయి చూసేది గోమతి. పండుగ, పర్వం వస్తే తనతల్లి నోట పచ్చి మంచినీళ్ళయినా పోయకుండా పురోహితుడికోసం పన్నెండు గంటలవరకు వేచి ఉండడం ఆమెకి గుర్తుకివచ్చేది.

ఎదుటివాటాలోని నాంచారమ్మ కృష్ణాష్టమి ఉపవాసమని కబుర్లు చెప్తూ, అత్తగారికి తెలీకుండా పూజకోసం తెచ్చిన అరటిపళ్ళని చాటుగా నూతివెనుక అరగించడం గోమతికి తెలుసు.

కనుచీకటివేళలో చాటుగా వచ్చిన స్నేహితుడిని, రాత్రి మీరేక పడకగదిలోంచి సన్నసన్నంగా అంపకంపెట్టి, అదేచోటులో





ఉదయం క్రీస్తుదేవుని ప్రార్థించే పంతులమ్మ సంగతి ఆ ఇంట అందరికీ తెలిసినదే.

ఇలుగలావిడ జానకమ్మ కనుచాటు అవగానే ఆవిడభర్త లంచాలు పుచ్చుకొని గణిస్తున్న సొమ్ముకి లెక్కలు కడుతూ, జానకమ్మ నీతినియమాల్ని నోరు నొప్పిపెట్టేలా చర్చించుకునే అద్దెలవాళ్ళు తిరిగి అప్పో, సప్పో అవసరం పడితే 'మా జానకమ్మ సాక్షాత్తూ మహాలక్ష్మి. ఉదయాన్నే ఆ ముఖం చూసేమంటే సర్వపాపాలు పోతాయి' అంటూ భట్రాజుల్లా పొగడడంకూడా వింది.


ఇది ఏమిలోకం? మనుష్యులెందుకిలా ప్రవర్తిస్తారు? మనసులో అనుకొంటున్నది పైకి నిర్భయంగా ఎందుకనరు? నోటితో అన్నవిధంగా ఎందుకు నడుచుకోరు? అనుకొనేది.

కాని ఆ విధంగా మనిషి మసలుకోవాలనుకొంటే; తెల్లవారి లేచింది దగ్గరనుంచి మనుష్యులమధ్య తిరుగవలసిన పట్నాలలోకాక, అడవుల్లో కాపురం పెట్టవలసివుంటుందని అతిత్వరలోనే తెలుసుకొంది గోమతి. చేసేది చెప్పకుండా, చెప్పేది చెయ్యకుండా, అన్నిటా ఉంటున్నట్లు నటిస్తూ దేనికీ అంటుకుండా నడచుకొనేవారే ఈ నాటి బ్రతుకుల్ని లాభసాటిగా నడుపుకుపోతున్నారని గ్రహించింది.

కాని నేర్చుకొన్న విషయాన్ని అరిగించుకొని, ఆచరణలో పెట్టడం మాత్రం గోమతి వశంలో లేపోయింది. అందువల్లనే గోమతి నమ్రతగా, అత్తగారి చెప్పుచేతుల్లో తిరిగే పిల్ల కాదని ఆ ఇంటిలోని ఆడంగులంతా ఏకగ్రీవంగా తీర్మానించేరు.

[సశేషం]

చిత్ర(వి)చిత్రాలు



స్వామి చిత్రానంద

చాలా సంవత్సరాలు అసిస్టెంటు డైరెక్టరుగాపనిచేసి, దర్శకుడికి కుడి భుజం అని పేరు పొందిన ఒకతను ఈనాటికి డైరెక్టరయ్యాడు. ఆరోజే షూటింగు మొదలు —

షాట్ అరేంజిచేశాడు, నాయికా నాయకులచేత సంభాషణలు చెప్పించాడు. కెమెరామన్, రికార్డిస్టు అంతా "ఓకే రెడీ ఫర్ టేక్" అన్నారు.

"ఉండండి - డైరెక్టర్ గార్ని



పిల్చుకు వస్తాను" అని సెట్ బయటకు వెళ్ళి పోయాడు దర్శకుడు.

"20 ఏళ్ళ అలవాటు ఒక్క రోజులో ఎలా పోతుంది?" అన్నాడు హీరో.

* * *

"మా పిక్చర్ తప్పకుండా ఏడు వారాలు ఆడితీర్తుంది" అని ఢంకా



పథంగా, ఛాతీ విరుచుకుని చెబుతున్నాడు రచయిత.

"అలాగా ? అంతకన్నా కావల్సిందేవిటి ?" అన్నాడు కొత్త హీరో.

చిత్రం విడుదల అయింది. కొన్ని చోట్ల మొదటి వారంలోనే చిత్రాన్ని తీసేశారు. హీరో రచయితను నిల దీసి అడిగాడు —

'ఏవండీ ! ఏడువారాలు పోతుం దన్నారే ?' అని.

'అవునయ్యా, శుక్రవారం, శని వారం, ఆది వారం, సోమవారం, మంగళవారం, బుధవారం, గురు వారం. ఎన్నయ్యాయి ? ఏడు వారాలవలేదూ ?'

★ ★ ★

'నవ రసాలు నాకు తెలి యదా ? ... మిరియాల రసం,



టొమాటో రసం, నిమ్మకాయ రసం ... మరొచ్చి ...' అని కాస్సేపు ఆలోచించి తలగోక్కున్నా జ్ఞాపకం రాకపోయేసరికి ... 'ఇంకా రెండో మూడో వుంటాయ్' అని చెప్పే సింది నర్తకి.

'ఇన్నేళ్ళుగా నాట్యం చేస్తు న్నావ్. 'నాట్యమయూరి' అని బిరుదు పుచ్చుకున్నావ్. నవరసాల పేర్లు తెలీవూ?' అని కసురుతున్నాడు నాట్యాచార్యుడు.

'మా బేబీ కాన్వెంటులో గదా సదివింది. మీరు సెప్పండి-' అని బతిమాలింది నర్తకి తల్లి.

'చెప్పుతాను. చెప్పక చస్తానా? 1) శృంగారం 2) హాస్యం 3) కరుణ 4) భయం 5) శోకం 6) బీభత్సం 7) రౌద్రం. ఈ ఏడున్ను నవరసములు' అన్నాడు నాట్యాచార్య భరత్‌కుమార్.

★ ★ ★

విశాలాంధ్రలో విజయ ఢంకా మ్రోగిస్తున్న 'హిట్ ప్రొడక్షన్స్' వారి తొలి కానుక 'బ్రహ్మాండ ఖాండం' కథ నాదంటే, నాదంటూ ముగ్గురు ఆ చిత్ర నిర్మాతమీద రచయితమీదా దావా వేశారు.

'ఈ కథ, క్లయిమాక్సు నా 'సువర్ణభాండం' అనే కథానిక లోనిది. 'నా కథ, నా టైటిల్‌లో సగమూ కొట్టేశారు' అన్నాడు ఒక వర్ధమాన రచయిత.

'అదేమీ కాదు. ఇది నా తమిళ కథకి మక్కీకి మక్కీ కాపీ. కావా లంటే ఆ చిత్రాన్ని చూపిస్తాను' అన్నాడు ఒక తమిళ రచయిత.

'ఇది నా తొలి తెలుగు నవల. 'కుంభవృష్టి'లో పదునాల్గవ ఆశ్వాస మున్నూ, పదునారవ ఆశ్వాసంలో సగమున్ను కలిపి ఈ సినిమా కథ చేశారు' అన్నాడు ఒక తెలుగు పండితుడు.

ఈ అభియోగాలన్నీ విన్న జడ్జి



అసలు చిత్ర రచయితను సంజాయిషీ అడిగారు.

'ఈ కథ నా స్వంతం. దీన్ని 1937 లో రాశాను. దాన్ని వార పత్రిక నిరాకరించింది. వారు త్రిప్పి పంపుతూ రాసిన వుత్తరం, ఆ నాటి నా తొలి ప్రతి' అని పాత కాగి తాలు చూపించాడు అసలు రచ యిత.

ఇదంతా విన్న జడ్జి—

'గొప్పవాళ్ళంతా ఒకలాగే ఆలో చిస్తారని ఆంగ్లంలో సామెత వుంది. మీ రచయితలంతా గొప్ప వాళ్ళే. మీరు ఒకర్ని ఒకరు కాపీ చేసు కోడం జరగదు. ఒక రచయిత గొప్పతనాన్ని ఓర్వలేని మీ ముగ్గు రికీ తలా పది రూపాయల జరిమానా విధిస్తున్నాను. ముగ్గురు రచయితలు ఊహించగల కథనే రచించిన రచ యితకూ, 30 ఏళ్ళ పాత కథను చిత్రంగా తీసిన నిర్మాతకూ తలా అయిదు రూపాయలూ శిక్ష విధిం చాలి. కాని—ఈ నాటికి పనికివచ్చే కథను 30 ఏళ్ళ క్రితమే రచించిన రచయితనూ, తెలుగు కథను తెలుగు సినిమాగా తీసిన తెలుగు నిర్మా తనూ అభినందిస్తూ, వీరి జరిమానాను మాత్రం రద్దు చేస్తున్నాను' అన్నారు.

★ ★ ★

'ఎవడు ఈ సబ్బు తెచ్చింది?' అని హీరోయిన్ కనబడ్డ వాళ్ళందరి మీదా కారాలూ మిరియాలూ నూరేస్తోంది. ఆమె ఎదటికి వెళ్ళా లంటేనే అంతా హడలి పోతున్నారు. అసలు ఆ సబ్బు పట్టుకొచ్చిన మేనే జర్, స్టుడియోలో లేడు. ఇంకే ఏమ య్యేదో ! అతను వచ్చింతర్వాత ఆమెకు క్షమాపణ చెప్పిస్తానని నిర్మాత ఆమెకు హామీ యివ్వ డంతో ఆమె కాస్త చల్లబడింది.

ఇంతలో మేనేజర్ ఓ కార్లోంచి వూడిపడ్డాడు.

'ఏమయ్యా! ఆ సబ్బు ఎందుకు తెచ్చావు?' అని గర్జించాడు నిర్మాత,

మేనేజర్ ఏదో చెప్పబోతూంటే వినిపించుకోకుండా—



'నేరుగా వెళ్ళి, ఆమెతో చెప్పుకో' అన్నాడు నిర్మాత.

మేనేజర్ ఆమె దగ్గరకు వెళ్ళి,

దూరంగా నిలబడి "అమ్మా! నా సౌందర్య పోషణకు నిత్యమూ వాడుదును" అని వ్రాసి అన్నారని ఆ సబ్బు తెచ్చాను, క్షమించండి" అన్నాడు.

"అది సబ్బా అది? దాన్నెప్పుడేనా నేను చూసెరుగుదునా? నా ఫొటోలు పేపర్లో పడతాయంటే సరే అన్నాను. ఆ ఫొటోతోపాటు ఏం రాశారో నాకేం తెల్సు?"

"అలాగేనండి. మరి ఏ సబ్బు తెమ్మంటారు?"

"రేపు పొద్దున ఫోన్ చెయ్– నే వచ్చేటప్పుడు ఆ ఖాళీ అట్టపెట్టె పట్టుకొస్తాను."

"అలాగేనండి."

* * *

ఒక చెవిటి నిర్మాత దగ్గరకు వేషంకోసం నత్తినటుడు వచ్చాడు. తన ఫొటో ఆల్బమ్‌ను నిర్మాతకు యిచ్చాడు నటుడు. అందులోవున్న వివిధ రసాల్లో, వివిధ భంగిమల్లో వున్న ఫొటోలు చూసి మురిసిపోయిన ఆ నిర్మాత,

"మీకు వేషం ఖాయం —" అన్నాడు.

"చా... చా..." అని ఏదో చెప్పడానికి ప్రయత్నం మొదలెట్టాడు–

"మీరేం యిదవకండి – వేషం చాలా మంచిది."

"చా... చా..."

"డబ్బుకేం ... నూట పదహార్లు. ఒకరోజు వర్క్ అంతే."

"చా... చా..."

"పోనీ, నూట ఏభై"

"చా... చా..."

"రెండొందలు."


"చా... చా..."

"పోనీ, మూడొందలు–ఇక అడ్డు చెప్పకు."

— "చా... చా... లా ... థాంక్సు సార్" అని నిర్మాతకు చెప్పి బయటకు వస్తూ, "నత్తి కూడా మంచిదే– అది లేకపోతే నాకు రు 184/–నష్టం కదూ" అనుకున్నాడు నటుడు.

□□□

ఒకదున్నపోతు ఇంకో దున్నపోతుతో : నువ్వు కూడా సిగరెట్లు కాల్చలేదా, పూర్వజన్మలో ?



రెండో దున్నపోతు : అవును; అదే పొరపాటైంది. నాకు గిరీశంగారు రోజూ చెబుతూ వుండేవారు కూడాను.

అక్రమ భిన్నం $\frac{17000}{1}$



భమిడిపాటి రామగోపాలం

"దులపర బుల్లోడో, దుమ్ము దులపర బుల్లోడో"

... మ్మాయి పాడుతున్నాది. వాళ్ళ మావం హార్మనీ వాయిస్తున్నాడు. అమ్మాయిడాన్సు చేస్తున్నది. జనం నిలబడి చూస్తున్నారు. అమ్మాయి వెకిలిగా అభినయమూ అపమువ ప్రదర్శనా చేస్తున్నది. జనం వెర్రిగా చప్పట్లు కొడుతున్నారు.

ఆ జనంలో శంకరం వొకడు

'ఈఎగ్జిబిషన్లోకి వీళ్ళెలా దూరేరు' అనుకున్నాడు శంకరం; దూరంనుంచి అటు చూస్తూ.

"మామూలుగా అందర్లాగే ఎగ్జిబిషన్ చూడ్డానికని టిక్కట్లు కొనుక్కుని; లోపలి కొచ్చేక ఈ కచ్చేరి పెట్టి వుంటారు" అని తనకి తనే సమాధానం చెప్పుకున్నాడు.

శంకరం మళ్ళీ మరో మాటు మోచేతులు మొప్పలుచేసి లోపలి నుంచి ఇంకా లోపలికి చొరబడ్డాడు ఇప్పుడతనికి ఎవరూ అడ్డులేరు.

అక్కడ చేరిన జనంలో చాలా మందికిలాగే శంకరానిక్కూడా ఆ పాటలో అర్థంకంటే, అభినయంలో మెరుపులే బావున్నాయి. శంకరం

కళ్ళు ఆ అమ్మాయిమీమాటు చూసీ గానే జనంమీద పడ్డాయి.

జనం గుంపుగా వో చోట లేరు. గుండ్రంగా సున్నా చుట్టినట్లు నిలబడ్డారు. అంత గుండ్రంగా సున్నా చుట్టినట్టు జనాన్ని ఏడ్రిల్లు మేస్టరూ నిలబెట్టలేడు.

సున్నా అవతలి అంచుని నారాయణ కనబడ్డాడు శంకరానికి.

"నాకు తెలుసు, నువ్విక్కడుంటావని!" అనుకున్నాడు శంకరం; ఆ మొదటి చూపులోనే - నారాయణ శంకరాన్ని అంతకుముందే చూసినట్టున్నాడు. ఎందుకంటే అతను ఇతనివేపు చూసిన చూపులో కుతూహలపు మెరుపులేదు. కులాసా ప్రశ్నలేదు. జస్ట్ మిస్చివస్ లాఫ్!

ఆ అల్లరికి భాషలేదు.

ఉంటే, ఆ చూపుని "ఏం గురూ!" అని ట్రాన్స్లేట్ చెయ్యాలి.

వాళ్ళిద్దరూ ఆ భాషకంటే గొప్పవాళ్ళే.

నారాయణకి ఏ. జీ. ఆఫీసులో ఉద్యోగం. శంకరం ఏనిమల్ హజ్బెండ్రీలో —

'నా దగ్గిరికి రా' అని సంజ్ఞ చేసేడు శంకరం.

"లేదు; నా దగ్గిరికే నువ్వురా" అని నారాయణ సంజ్ఞ—

శంకరం పరకాయించి చూసేడు.

నారాయణ నిలబడివున్న దగ్గిర జనం దట్టంగా వున్నారు. అక్కడ నేల చదునుగాలేదు. అంచేత జనం గేలరీలాగ నిలబడ్డారు.

అక్కడ నిలబడ్డ వాళ్ళలో కాలేజీ అమ్మాయిలూ, ఇంకా కొందరు మర్యాదస్తులైన స్త్రీలూ —

"సరే నేనే వస్తాన్లే." అన్నట్టు శంకరం నిలువుగా తల ఆడించేడు.

సున్నా పై అంచుమీదినించి నారాయణవేపు వెళ్ళేడు శంకరం.

మళ్లీ మోచేతులూ నడుములూ-

ఈ డాన్సు చూడకుండా, ఓ సారి తొంగిచూసి వెళుతున్నారు జనం. తొంగిచూడ్డం కోసమైనా ఇటొచ్చి మరీ వెళుతున్నారు జనం.

బాగున్నాది.

ఇది మంచి సమయము ... ...

"మీ ఆఫీసు దగ్గిరికి రమ్మన్నావు కదురా?"

"క్యూలో నిలబడ్డాను. ముందుకి తోసీసేరు."

ఏమిటో, నారాయణ ఉత్సాహంగా లేదు.



అమ్మాయి పాడుతూ డేన్సాడుతూనే వున్నాది. వాళ్ళ మామ హార్మనీ వాయిస్తూనే వున్నాడు. జనం చూస్తూనే వున్నారు, వింటూనే వున్నారు.

పాటేదంత బావు లేకపోయినా చూసేది బావుంది, అక్కడ చాలా మందికి.

'మాయా మర్మం తెలియని
చిన్నది
మంగళగిరి తిరుణాళ్ళకు వెళితే
జనం వొత్తిడికి సతమతమౌతూ
దిక్కు తోచక తికమక పడితే
అందుచూసుకుని పరసాలకు దిగు
గ్రంథసాంగులను కాపువేసుకొని
శ్రీమద్ రమారమణ గోవిందా
యని"

"దీని మొహం!" అనుకున్నాడు శంకరం.

"చూడు, దీని వెర్రి!" అన్నట్టు చూసేడు నారాయణవేపు.

"ఛా! మనకి బుద్ధిలేదురా!" నారాయణ మూతివిరిచేడు.

"అవునవును! లేదు, పాపం" అని వెక్కిరింపు నవ్వు నవ్వేశాడు శంకరం.

"పోదాం పద!"

"ఉండుండు—నీ స్కోరు పూర్తయిందేమిటి?"

"నన్నొదిలీ ఒరే. నే వెళతాను."

జెబ్బ పట్టుకొని నారాయణని ఆపేడు శంకరం.

"నే నివాళనించీ ఈ వెధవపన్లు చెయ్యను"

పకపకా నవ్వేడు శంకరం.

"మొన్న సోమవారంనించీ రంకుతనం మానేసే నన్నాదిట, నీలాటిదే ఎవత్తోను."

రోజూ కలుసుకుంటూరు వాళ్ళు.

శంకరం ఆఫీసొదలగానే నారాయణ దగ్గిరి కెళతాడు. అతను ఆఫీసులో లేకపోతే లకిడీ కా పూల్ ఎనిమిదో నెంబరు బస్సుస్టాపు దగ్గిరికి.

అక్కడ అతను తప్పకుండా వుంటాడు.

అక్కడ ఇద్దరూ కలిసి క్యూలో జొరపడతారు.

క్యూలో—

శంకరానికి ముందూ నారాయణకి వెనకా, లేకపోతే ఇద్దరికీమధ్య, ఇద్దరో వొక్కత్తో—

వేడిగా వుంటుంది వాళ్ళకి సాయంత్రం.

ఆ "క్యూ" బస్సులో ఎక్కేసరికి అరవుతుంది.

అక్కడ "ఎనిమిది" ఎక్కి అరున్నరలోగా వాళ్ళు కోఠీ చేరతారు. కోఠీనించి నాలుగడుగులు నడిస్తే సుల్తాన్ బజార్—

అక్కడ చాలా దుకాణాలున్నాయి.

గాజులకొట్లు, పూసలకొట్లు, కుంకంకొట్లు—

కూరగాయల మార్కెట్టు—

అన్ని రంగులు, మెత్తని దుర్వాసన.

అంతా మెత్తగా ఒత్తిడి; ఒత్తుగా తొక్కిడి.

(వాళ్ళెవరికి తెలియదనుకోండి; అది వేరేసంగతి)

"సైజెంత?"

"ఏడూ యాభై"

"నీ సోక్సెంత?"

"నాది పథ్నాలుగు—నీదో?"

"నాది పన్నెండు"

"నా పథ్నాలుగులో మంచిదొకటీ లేదు."

"నా పన్నెండింట్లో రెండు పాల గిన్నెలు, రెండు పీటలు"

"వాటే లక్కి."

తరవాత మాటలు చెప్పడం కష్టం.

★ ★ ★

"వెళ్ళిపోదాం"

"నీ కేదో పిచ్చి పట్టింది"

"పిచ్చికాదు; దెయ్యం పట్టింది; నాకిన్నాళ్ళూ. నా మతిపోయింది. వెధవనై తిరిగేను—"

"ఊఁ హూఁ. ఇవాళే బుద్ధొచ్చిందా?"

"ఇంకా రాలేదు. ఈ పాటికి తెలివి తెచ్చుకొని ఇంటికి చెపాయించేస్తే బుద్ధొచ్చినట్టే."



"ఈ ఎగ్జిబిషన్ మనకి వేలకొద్దీ కామధేనువుల్ని ప్రసాదిస్తుందన్నావు కదా!"

"ఇచ్చింది ... కాని—"

"వెధవ కానీలూ నువ్వూనూ! సోక్కెంత? ఇరవయ్యో ముప్పయ్యో దాటి వుంటుంది. అందుకే నీపని అలావుంది."

"ష ... ట్ట ... ప్ప!!"

నారాయణ అరుపుకి శంకరానికి మతొచ్చినట్టయింది.

"వాట్ బ్రదర్?...ఏమిటైంది?"

"... ... ..."

"ఎనీథింగ్ రాంగ్?"

"... ... ..."

"ఎవత్తేనా పాదుకాపట్టాభిషేకం గట్రా చేసిందేవిటి?? ... అయినా మనకీమాత్రందానికి కోపాలు తెచ్చుకోడం రాదే! ఇటు తిరిగి నవ్వేసుకుంటూనే — ఏమిటిలా వెర్రెత్తిపోతున్నావు?"

★ ★ ★

హా హ్హా హ్హా — పూర్ఫెలో!

పూర్తిగా అప్సెట్టయిపోయి వుంటాడు.

క్యూలో నిలబడి పక్కనున్న అమ్మాయితో సహా బస్సెక్కేట్ట. తనకోసం నిలబడాలనే అనిపించిందిట కానీ, ఆ అమ్మాయి వాడికోసం నిలబడదుకదా! ... జాంపండులా వుందిట — వొదలబుద్ధెయ్యలేదుట—

వా టిఫిన్! ... విశేషాలుంటే రేపు కలిసి చెప్పొచ్చుగా ... అలాగే అనుకొని వెళ్ళేట్టు.

బస్సులో కూడా ప్రెషర్—అదే ఒత్తిడి – ఎక్కువగానే వుందిట. నిజం – మూడు సాయింకాలాలు సుల్తాన్ బజార్లో తిరగడం కంటె ఒక్కమారు రష్షుగావున్న బస్సులో ఎక్కిపోవడం నయం.

వెనక ఈవిడా, ముందు ఇంకో ఆవిడా; తగిలేరుట; తగుల్తున్నారుట– అంతేకదా మరి. అలాంటప్పుడు "బస్సు ఆగిననూ దిగరాదు."

సడెన్ బ్రేక్ అసరా చూసుకుని అవతల నించున్న అవిడ వేపు–

ఈ అమ్మాయి కంకితమైన ధ్యానం పరధ్యానం కాగా, అవిణ్ణి–

చిన్న టచ్చ!—అంతే!

"ఛీ!" అని ఇటు తిరిగిందిట అవిడ—

పాపం—వాళ్ళావిడే—

అదీ, కథ!

కష్టమే—

బస్సులో వాళ్లావిడచేత చివాట్లు తినడం, చుట్టూరా ఇరవైమంది నవ్వడం, యాభైమంది తలలు తిప్పి తన వేపు చూడ్డం—

కాని–

"ఈ మాత్రం దానికేనా?" అని నవ్వేడు శంకరం.

నారాయణ నెత్తి మొత్తుకున్నాడు. ఇంక నీదగ్గర నిలబడ లేనన్నాడు. అతను వెళ్ళిపోతా– వుంటే తనొక్కడూ ఉండిపోలేకా అతన్తోబాటు వెళ్ళిపోలేకా గిలగిల్లాడేడు శంకరం.

'ఏదీ, ఇంకా స్కోర్ అవందే!– పోనీ టైమైనా అవలేదు.'

అతనలా వెళ్ళిపోవడం శంకరానికి ఏమిటోగా వుంది.

ఈ ఎగ్జిబిషన్లో – ఇంతమందిలో తను ఒక్కడే అయిపోయినట్టుంది. ఎంతమందుంటారు–పది వేలమందా? ఇరవై వేలుండొచ్చు. మొన్న బస్సులో ఆ ఎగ్జిక్యూటివ్ ఎవరితోనో చెబుతున్నాడు; పదిహేడు వేల టిక్కెట్లు పోతున్నాయట రోజూ.

పదిహేడు వేలలో తానొక్కడు –

తనకేమీ పనిలేదిక్కడ.

అయినా ఎందుకుండాలి?

సాయంత్రం నారాయణ కోసం వస్తూ ఇవాళ ఇరవైఅయిదు "రన్స్" చేస్తా ననుకున్నాడు.

వాడు వెళ్ళిపోవడం ఏమిటోగా వుంది.

శంకరం కాళ్ళటో నడుస్తున్నాయి. కళ్ళతో చూస్తూ తాగుతున్నాయి ఇంకా పూర్తిగా మత్తెక్కలేదు. మెదడు కోరికల్లో కల్లో వుంది.

ఇరవై ఎనిమిదేళ్ళు శంకరానికి.

ఈ ఇరవై ఎనిమిదేళ్ళలో ఆఖరి ఎనిమిదేళ్ళూ నారాయణతో కలిసే తిరుగుతున్నాడు.

"మనకి బుద్ధిలేదురా" అన్నాడు వాడు.

"నాకు బుద్ధిలేదురా" అనలేదు. ఇద్దర్నీ కలిపే అన్నాడు.

ఎందు కన్నాడు?

అంత షాక్ తినుంటాడా?

—పాపం; వాళ్ళావిడ చాలా మంచిది. తాసీల్దారు కూతురు. వీడు శ్రీరాముడని అవిడుద్దేశం, అభిమానం, గౌరవం.

'ఇంకిలాంటి వెధవపన్లు చెయ్యన్నా" అన్నాడు వాడు.

చెయ్యడా? ... చెయ్యనే చెయ్యడా?

* * *

ఎదురుగా కనబడ్డ రంగులవలతో అన్ని సందేహాలూ ఎగిరిపోయాయి.

అబ్బ! ఎంతమందో!

ఏదో అమ్మాయిల కాలేజీ వునాదుల్తో సహా లేచొచ్చింది. ఈ ఎగ్జిబిషన్ చూడ్డానికి – కాదు–ఈ ఎగ్జిబిషన్లో ఎగ్జిబిషన్ కావడానికి – ఈ ఎగ్జిబిషనుకి టిక్కెట్టక్కర్లేకపోవడం ఎంత దృష్టం!

కొందరిటువేపు తిరిగి చూస్తున్నారు అందరూ సరదాగా సంతోషంగా వున్నారు. వికవికా విరగబడి నవ్వుకుంటున్నారు. పడుచుతనపు పరువం పరాకుగా పరవశంలో పరిమళిస్తున్నాది.

బాగుంది.

ఇది మంచి సమయం—

చుట్టూ చూసేడు శంకరం.

తన పక్కగా నలుగురైదుగురు అబ్బాయిలు.

గార్డియన్లుకారు. అందులో ఎవరికీ అన్నలూ తమ్ముళ్ళూ కారు వీళ్ళు.

వాళ్ళ చూపుల్లో గడుసుతనం గాని దాపరికంగాని లేకుండా, ఆకలి, వెకిలిగా బైట పడుతున్నాది.

అర్భకులు!—

* * *

నల్లగా ఉందే, ఆ అమ్మాయైతే? ... ఎదురు చూపులు చూస్తోంది ... సారీ అని కూడా అనక్కర్లేదు ... బాగాలేదు ... ఇందులో ఏ హీరోయిన్కో చెలికత్తెలాగుంది ... సరిగా ముస్తాబవడమేనా చేతకాలేదు ... నల్లటి మొహంమీద అంగారు బొట్టు పెట్టుకుంది ... తెలరమ్మాయి దగ్గిర కూడా మొహమాటపడిపోయి లూజ్గా కుట్టించుకుంది ... అయాసం ఎక్కువా ఆనందం తక్కువా అయిపోతుందేమో—

చిత్రజా కెట్టేసుకున్న ఈ అమ్మాయి మాటేమిటి? బావుంది ... ఫైన్, బాగా కుట్టించుకుంది ... ఇంకేమీ కనబడ్డంలేదసలు ... కాని చూపులు చురుగ్గా వున్నాయి ... చెప్పులూ గట్టిగానే వుండుంటాయి. తంతుందేమో—

ఓ సారి డి. పి. ఐ. ఆఫీసుదగ్గిర–

ఆ హెూంసైన్స్ కాలేజీ అమ్మాయి ఇలాగే—

చురకత్తిలా ఉందిరా అనుకున్నాడు తను. కడుపులో పిడికిటితో పొడిచింది బాక్సర్లాగ. కత్తేనా బాబూ అనిపించుకున్నాది. నారాయణగాడి కేనా చెప్పలేదు తను—

ఈ అమ్మాయి...?

పద్దెనిమిదేళ్ళుంటాయి. బాగా విచ్చుకున్న పువ్వులూ లేత లేత కూరగాయలూ జ్ఞాపకం వస్తున్నాయి. ఎక్కడా ఏమీ తగల్లేదు; కనల్లేదు: కమల్లేదు. మేనత్తకొడుకేనా ఎవడూ లేడు కాబోలు. మేనమామలేనా ఎప్పుడూ బుగ్గగిల్లలేదులా వుంది. బుగ్గలు-తడిగుడ్డెట్టి తుడిచిన బెంగుళూరు యాపిల్సులా వున్నాయి... ఇందాకటి అమ్మాయికి హీరోయిన్లా వుంది

బాగానే వుంటుంది.

స్కోర్లో వేసుకుంటే ఇలాంటి వాళ్ళని వేసుకోవాలి.


ఒకటీ ఈజీక్వల్టూ మూడూ.

కాలేజీ అమ్మాయిలు ఇనపసామాన్లకొట్టు దగ్గిర ఆగేరు ఎందుకో?...

పరదాల సరస్వతులు చట్రాములూ, కోరాములూ, కత్తిపీటలూ, ఎట్లకర్రలూ చూస్తున్నారు.

గులాబీలూ ఇనుపూ.

పూల్ ఔర్ పత్థర్—!



'నూరేళ్ళు బతకాలంటే ఏం చెయ్యాలి?'

'రోజు కొక గ్లాసెడు పాల చొప్పున 1200 నెలలపాటు తాగ గలిగితే నూరేళ్ళు నిక్షేపంగా బతకచ్చు.'

ఆడపిల్లలకి కాఠిన్యం యిష్టం కాబోలు. మెత్తగా ఆడదాన్లా నున్నగా వుండే మొగాడు ఆడదానికి నచ్చట్ట... వెనక్కొస్తున్నారు.

ఈ అబ్బాయిలు - వీళ్ళు నలుగుర్లా పదిహేరుగురయ్యేరు. ఎక్కణ్ణించొచ్చారో—!

వీళ్ళంతా మన శిష్యుల్లా వున్నారు. మే యువర్ ట్రైబ్ ఇన్‌క్రీజ్—వహ్వా!

* * *

అందరూ అందర్నీ మోహరంలో పగాతిలంలా ఎదుర్కొన్నారు... దారిలేదు... అంతా గడబిడ.

చీలికలయిపోయింది గుంపు.

ఇద్దరేసి, ముగ్గురేసి, గొలుసులై పోయేరు, విడ్డారు అమ్మాయిలు.

మర్యాద – మనస్సులకి సూచిక లుండవు.

ఎవరూ ఏమీ అనరు—

ఎర్రజాకెట్టమ్మాయి — ఇంత సేపూ గడుసుగానే చూసిందిగాని– పూర్‌పోల్ – ఒక్కత్తయి పోయింది పాపం—

ఇప్పుడు పాపం వేమిటి; నాన్ సెన్స్!

* * *

పదిహేడుగురు మొగాళ్ళూ ఒక ఆడపిల్లా.

అవునవును; పదిహేడు వేలమంది జనం, ఒక్క ఆడపిల్లా.

ఎర్రజాకెట్టమ్మాయి పేరేమిటో గాని, పాపం అభిమన్యుళ్ళా చిక్కడి పోయింది. అభిమన్యుళ్ళా తప్పించుకోవలసిందే గాబోలు.

నిశ్శబ్దంగా జరుగుతున్న ఈ అన్యాయానికి సాక్షుల్లేరు ముద్దాయిలు తప్ప.

ఇది వీళ్ళంతా కావాలని చేస్తున్నారని కొందరికేనా తెలుసునా?

అడిగేవార్లేరా?

ఈ పద్ధతే వేరసలు—

కొద్దిగా తగల్డం.

చురుగ్గా చూడకపోతే వెకిలిగా నవ్వుకోడం.

చురుగ్గా చూస్తే 'సారీ మేడమ్'

'ఏయ్ మిష్టర్' అంటే పలాయనం.

లెంపకాయదాకా వొచ్చిందంటే వాడు మరీ చవటైవుండాలి.

* * *

"అంంంమ్మ్మ్మో!"

భూమో, ఆకాశమో బద్దలై పోయినంత అరుపు అది.

మనం అందరం ఒక్క కాన్పులో పుడితే మన అమ్మ ప్రసవవేదనలో అరిచే అరువు అది.

మన చెల్లెళ్ళందరికీ ఒక్కసారే మానభంగం సంభవించినప్పుడో, మన చెల్లెళ్ళందరి మాంగళ్యాలూ ఒక్కసారిగా పుటుక్కున తెగిపోయినప్పుడో, వాళ్ళందరి అరుపులోకి వచ్చే ఒక్క శబ్దం.


ఆ అమ్మాయి—

ఆ ఎర్రజాకెట్టమ్మాయి ఒక్కత్తీ అరిచిన అరుపు—

పదిహేడువేల మందున్న ఎగ్జిబిషన్ జనంలో, ఒక్కరు – ఒక్కరేనా తనని ఈ అత్యాచారం నించి రక్షించే సోదర దైవం లేడే అని నిస్సహాయంగా చేసిన ఆక్రందన—

అలా అరిచి,

కాళ్ళూ చేతులూ అగ్గిపుల్లల్లాగ ముడిచేసుకొని మనిషంతా అగ్గిపెట్టి అంత అయిపోయి ముడుచుకు పోయింది. ముడుచుకొని నేలమీద



గొంతికిల్లా కూచుండి పోయింది. నేలతల్లీ నువ్వేనా నన్ను కాపాడు— అనుకొని వుంటుంది.

ఆమె చూపులో బెదురు చెప్పడానికి కవులందరూ సృష్టించిన లేళ్ళు ఎన్నైనా చాలవు!

♦ ♦ ♦

అప్పుడెప్పుడో వసుదేవుడికి యమునానది దారి ఇచ్చిందని వ్రాసేరు భాగవతంలో.

ఔనో కాదో గాని—

పదిహేడు మంది మొగాళ్ళు ఒక ఆడపిల్లకి దారి ఇవ్వడానికి రెండు పాయలుగా చీలారు.

♦ ♦ ♦

'నిజం. మనకి బుద్ధిలేదని నారాయణ అన్నమాట నిజం.'

—అనుకున్నాడు శంకరం.

□□□



ప్రముఖుల హాస్యాలు

ఒకసారి బిపిన్ చంద్రపాల్ దేశంలో సంచారం చేస్తుండగా ఒక ఆంగ్లేయుడు కనిపించాడట. పాల్‌తో కొంతసేపు సంభాషణ జరిపిన పిమ్మట "పాల్‌గారూ! మీ కెందుకు భారతదేశాన్ని గురించి ఇంతదిగులు? మేమంతా ఇక్కడ లేమా?" అన్నాడట.



పాల్ వెంటనే అన్నాడట "అదే మా దిగులు" అని.

*


'బెంగాల్ బీర్ బల్' అని పేరు పొందిన గోపాల్ ఖాందేను రాజా కృష్ణచంద్ర ఒకసారి ఇలా అడిగాడు: 'ఖాందే! నీకూ గాడిదకు భేద మేమిటి?' అని. ఆ సమ



యంలో రాజుకూ, గోపాల్ ఖాందేకు సుమారు రెండు బారల దూరముంది. అందుకని వెంటనే ఇలా అన్నాడు ఖాందే: 'కేవలం రెండు బారలు మాత్రమే.'

*

రాస్ బిహారీబోస్, కలకత్తా హైకోర్టులో ఆంగ్లేయుడైన ఒక జడ్జిగారి ముందు ఒక కేసు విషయమై *ట్టిగా వాదించారు. వాదన ముగిస్తూ, బోస్ ఇలా అన్నారు:



"మిలార్డ్. నాతః వాదనను ధ్యానంతో విని ఉంటారని అనుకుంటున్నాను."

జడ్జిగారిలా అన్నారు 'వినడమైతే విన్నాను కానీ, ఒక చెవిలోకి మీ మాటలు వచ్చేవి, ఇంకో చెవి నుండి బయటకు వెళ్ళేవి.'

"మీ రెండు చెవుల నడుమ ఏమీ లేదన్న విషయం నాకు మొదటే తెలుసు. ఇప్పుడు మీరు చెప్పినదాన్ని బట్టి నా అభిప్రాయం నిజం అని రుజువైంది" అన్నారు బోస్.

♦

హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ చార్లెస్ టవున్‌సెండ్ కోప్‌లెండ్, ఒకసారి తన విద్యార్థులను తన భవనానికి పిలిపించుకున్నాడు.



విద్యార్థులు ప్రొఫెసరు రూంలో కూర్చుని మాట్లాడుకునే సమయంలో ఒక విద్యార్థి ఇలా అడిగాడు "సర్! మంచిగా మాటా - మంతీ మాట్లాడే కళను ఏ విధంగా అభ్యసించాలి?"

ప్రొఫెసరు తన చూపుడువ్రేలును పైకి లేపి చూపుతూ "వినండి" అని నిశ్శబ్దంగా ఉండిపోయాడు. ఎంతసేపైనా ఏమీ చెప్పలేదు. ప్రశ్న అడిగిన విద్యార్థి ఇలా అన్నాడు "చెప్పండి. నేను వింటూనే ఉన్నానుగా"

దానికి ప్రొఫెసర్‌గారు నవ్వుతూ "ఇప్పుడు నే చెప్పిందే ఆ కళ" అని అన్నారు.

*

లార్డ్ సైలింబరీ, హాస్యప్రియుడు. ఒకరోజు భోజనానంతరము అతని



మిత్రులతో మాట్లాడుతూ కూర్చున్నాడు. ఎలాగైనా వారిని నవ్వించాలని అనుకుని హఠాత్తుగా మౌనం వహించాడు. అతని మొహంలో భయ చిహ్నాలు కనుపించాయి.

మిత్రులు ఇలా అడిగారు 'ఏమైంది? ఆరోగ్యం బాగు లేదా?'

వణుకుతున్న గొంతుతో 'చివరకు అదే అయింది' అన్నాడు సైలింబరీ.

'ఏమైంది?' ఆదుర్దాతో అడిగారు మిత్రులు.

'పది సంవత్సరాల క్రిందట నా డాక్టరు నాకు పక్షవాత మొస్తుందనీ, నేను చనిపోతానని చెప్పాడు. ఇప్పుడు అదే అయింది. నా కాళ్ళకు పక్షవాత మొచ్చింది.'

'నీ కాళ్ళకు పక్షవాత మొచ్చినట్లు నీ వెలా తెలుసుకున్నావు?'


'ఐదు నిమిషాల నుండి నా కాళ్ళను గిల్లుకుంటున్నాను. నొప్పే కలగడం లేదు' అన్నాడు సైలింబరీ.

సైలింబరీ ప్రక్కనే కూర్చున్న ఒక మహిళ సిగ్గుతో ఇలా అంది "మహాశయా! మీ రింతవరకు నా కాలిని గిల్లుతున్నారు. సంకోచంతో నే నా విషయం చెప్పలేదు" అని అంది.

అది వింటూనే సైలింబరీ మిత్రులందరూ ఫక్కున నవ్వారు.

*

సర్ ఖైరామ్ ప్రసిద్ధి పొందిన గుజరాతీ కవి. అతనికి పిల్లలంటే చాలా యిష్టం. వారికి ఎటువంటి సహాయం చేయడానికైనా తయా




రుగా ఉండేవాడు. ఒకసారి అతడెక్కడికో వెళుతూ, ఒక యింటి ముందు కాలింగ్ బెల్ మ్రోగించడానికి అవస్థ పడుతున్న ఒక బాలుణ్ణి చూశాడు. అతడు వెంటనే అక్కడకు వెళ్ళి కాలింగ్ బెల్ మోగించాడు. "ఇంకా నీకేం సహాయం చేయాలి చెప్పు తమ్ముడూ?" అని అడిగాడు.

"నే నిప్పుడు వెళుతున్నాను. ఇంటివారు వచ్చి అడిగినప్పుడు ఏం సమాధానం చెబుతావో ఆలోచించుకో" అని అంటూ ఆ బాలుడు పరుగెత్తిపోయాడు.

*

హెన్రీఫోర్త్ చాలా ఉత్తమ గుణాలు కలవాడు. ఫాషన్లంటే అతనికి కోపం. అందుకని అతడు ఒక శాసనం చేశాడు. ఏమంటే "నగలు కాని, శరీరం కనుపించే దుస్తులు కానీ స్త్రీ-పురుషు లెవరూ



ధరించరా"దని ఆజ్ఞాపించాడు. కానీ అతని శాసనాన్ని ధిక్కరించి లండన్ నగరవాసులు నగలూ - దుస్తులూ ధరిస్తూనే ఉండిపోయారు. అప్పుడు ఆ శాసనంలో ఒక చిన్న సవరణ చేశాడు రాజు. 'నా ఈ శాసనం దొంగలకు, వేశ్యలకు వర్తించదు' అని.

మరరోజు నుండి లండన్ నగర



వాసులు మొదటి శాసనాన్ని అమలు పరిచారు.

□□□

బ్రతకలేక బడిపంతులు

పెనుమర్తి సూరి



పెద్ద సంసారం, చిన్న బ్రతుకు, చాలీచాలని జీతాలు, విద్యార్థుల హేళనలు, వాళ్ళ తల్లిదండ్రుల డబాయింపులు, ఓపికలేని శరీరం, ఓపిక తెచ్చుకుని అరవవలసిన అవసరం, గౌరవ శూన్యత, ఏమీ చెయ్యలేని అసహాయత–ఒక్కమాటలో చెప్పాలంటే 'బ్రతకలేక బడిపంతులు.'

టీచర్ల గురించి అందరూ ఈ విధంగా అనుకోడమే కాకుండా, చాలామంది టీచర్లు కూడా ఇట్లాగే అనుకుంటారు.

ఇందుకు పూర్తి వ్యతిరేకం ప్రభాకర్ వుద్దేశాలు. తను కూడా ఒక టీచరే అయినా, ఇవేవీ ఒప్పుకోడు.

"మనదేశంలో చాలీచాలని జీతాలు ఒక్క టీచర్లకే కాదు, నూటికి తొంభై తొమ్మిదిమంది చాలీచాలని జీతాల్తోనే గడుపుతున్నారు. ఇక గౌరవం విషయం అంటారా! మొగుడు "ముండ" అంటె, ప్రక్కింటావిడకూడా "ముండ" అందిట! మనమే "మేము గౌరవ హీనులం, మాది దరిద్రపు బ్రతుకు" అంటూంటే, మిగతావాళ్ళు కూడా అట్లా అనడంలో ఆశ్చర్యమేముంది!" అంటాడు తోటి టీచర్లతో.

టీచర్లు అందరూ బలహీనులు కారనికూడా వాదిస్తాడు. అందుకు నిదర్శనంగా కండలు తిరిగిన తన శరీరాన్ని చూపిస్తాడు.

కాని ప్రభాకర్ వుద్దేశాలతో ఏ టీచరూ ఏకీభవించడు. "రెండేళ్ళ నుంచీ టీచర్‌గా పనిచేస్తున్నా టీచర్ వృత్తి గురించి ఇంతగొప్పగా చెప్తావేమిటి? ఇంకా ధక్కాముక్కీలు తినలేదు పాపం! ఒకసారి అనుభవం అయితే, అప్పుడు తెలిసొస్తుంది" అనుకునేవారు.

* • *

ఆంధ్రదేశంలో విద్యార్థుల అల్లరికి పేరు ప్రఖ్యాతులు పొందిన ఒక పెద్ద గ్రామంలో హైస్కూలు. ఆ స్కూలుకి బదిలీమీద వచ్చాడు ప్రభాకర్.

వెంటనే యిల్లు దొరకడం కష్టం కాబట్టి ప్రస్తుతానికి తనింట్లోనే వుండమని ఆహ్వానించాడు, అదే స్కూల్లో సైన్స్ టీచర్‌గా వుంటున్న రామనాథం మాస్టారు. "థాంక్స్" చెప్పి ఆయన ఇంట్లోనే దిగాడు ప్రభాకర్, తరువాత నెమ్మదిగా ఇంకో ఇలు చూసుకోవచ్చుని.

ప్రభాకర్‌ని చూసిన విద్యార్థులు మొదటిరోజే ఆశ్చర్యపోయారు! "అరె బాప్‌రే! కండలు తిరిగి ఎట్లా వున్నాడో!" అనుకున్నారు.

ప్రతి స్కూల్లోను విద్యార్థులు ఉపాధ్యాయులకి "నిక్‌నేమ్స్" పెట్టడం సహజం. నిక్‌నేమ్ తప్పించుకున్న మాస్టారు ఆంధ్ర చరిత్రలోనే లేడని చెప్పవచ్చు. మాష్టారుకి నిక్‌నేమ్ పెట్టడమనేది విద్యార్థుల జన్మహక్కు.

కాబట్టి ప్రభాకర్‌నిమాత్రం ఎట్లా విడిచిపెడ్తారు!

మొదటి రోజునే ప్రభాకర్‌కి "దారాసింగ్" అని నామకరణం చేశారు.

మరునాడు ప్రభాకర్ క్లాసులోకి వచ్చేటప్పటికి "దారాసింగ్" అని బోర్డుమీద తాటికాయలంత అక్షరాలలో రాసివుంది.

ప్రభాకర్ నవ్వుతూ తన సీట్లో కూర్చున్నాడు. ఒకసారి క్లాసంతా కలయచూసి "ఎవరు రాశారోయ్?" అంటూ బ్లాక్‌బోర్డువైపు చూపించాడు.

ఒక్క విద్యార్థీ కిక్కురు మనలేదు.

"ఇంత పిరికివాళ్ళయితే మీ రెందుకు పనికొస్తారోయ్! మనిషికి ధైర్యం చాలా ప్రధానం. మనిషికి ధైర్యం రావాలంటే దారాసింగ్‌లా కండబలం వుండాలి.

"ఈదురో గోడా" అంటూ వుండే మీ శరీరాల్లో గుండెలు అపలు వుంటేగా! మీలాంటి వాళ్ళు దేశానికి ఎందుకూ పనికిరారు. జీవితంలో ముందుకి పోలేరు."

క్లాసంతా ఇంకోసారి కలయచూసి మళ్ళీ ప్రశ్నించాడు ప్రభాకర్.
"రాసింది ఎవరోయ్?"

మరోసారి కిక్కురుమనలేదెవ్వరూ!

"సరె! ఎవరు రాసినా, చాలా మంచిపేరు రాశారు. మన దేశంలో బలానికి మరో పేరు 'దారాసింగ్.' ప్రతి మొగాడు దారాసింగ్‌లా తయారవడం చాలా ముఖ్యం. దారాసింగ్‌ది సింహం గుండె! ఆ గుండె ఎట్లావచ్చిందనుకున్నారు! బాగా వ్యాయామం చేసి దేహదారుఢ్యం పెంచుకున్నాడు కాబట్టి 'హిందూస్థాన్ సింహం' అని బిరుదు సంపాదించాడు. మీరూ వున్నారు చూడండి! 'ఎవరు రాశారోయ్!' అని అడిగితే, సమాధానం చెప్పే దమ్ములు లేని చవటలు! ఇంకెందుకు పనికొస్తారోయ్ మీరు?"

మరోసారి క్లాసంతా నిశ్శబ్దం.

"సరె! ఎవరు రాసినా, నన్నే దృష్టిలో పెట్టుకుని రాశారనుకుంటాను. నిజమేనోయ్, దారాసింగ్‌లా దేహదారుఢ్యం వున్నవాడినే! మీ బోటి వాళ్ళని ఇరవైమందిని కలిపి తన్నగలను! చిన్నప్పటినుంచి వ్యాయామం చేసిన శరీరం ఇది! మనిషికి వ్యాయామం చాలా అవసరమోయ్!"

ప్రభాకర్ మాటలు వింటూంటె విద్యార్థులకి వింతనిపించింది. ఒకరిముఖాలొకరు చూసుకోడం మొదలుపెట్టారు. ఇంతవరకూ టీచర్లు 'బాగా చదువుకోండి, విద్య లేనివాడు వింతపశువు' అంటూ ఎంతసేపు చదువుగురించే చెప్పారుగాని 'కసరత్తు చెయ్యండి, కండలు పెంచండి' అంటూ ఏ టీచరూ చెప్పలేదు.

చివరికి ధైర్యంచేసి ఒక విద్యార్థి నిలబడ్డాడు. 'మాస్టారూ! మమ్మల్ని కండలు పెంచమంటూ సలహాయిస్తున్నారు, కాని మనిషికి చదువు ముఖ్యంకాదా సార్! విద్యలేనివాడు వింతపశువు అన్నారుకదా?'

ప్రభాకర్ నవ్వుతూ ఆ విద్యార్థివైపు చూశాడు. 'ఫరవాలేదు, మీరందరూ ఉత్త పిరికివాళ్ళనుకున్నాను. మీలోనూ ధైర్యవంతులు వున్నారన్నమాట... సరె! నీప్రశ్నకి సమాధానం చెప్తున్నాను విను. నువ్వు చెప్పినట్లు 'విద్య లేనివాడు వింత పశువు' అన్నమాట నిజమే. మనిషికి విద్య ఎంతేనా అవసరం. విద్య తప్పకుండా వుండాలి. విద్యవలన మనిషిలో వికాసం కలుగుతుంది.'

"మరి కండలు పెంచమంటున్నారు కదా సార్?"

'అక్కడే పొరపడుతున్నారోయ్! కండలు పెంచితే బుద్ధిబలం క్షీణిస్తుందనే అపోహ మనలో బాగా నాటుకు పోయింది. అది నిజం కాదు. కండబలానికి, బుద్ధిబలానికి ఎక్కడా సంబంధం లేదు. నిజం చెప్పాలంటే బుద్ధిబలం పెరగాలంటే కండబలం కూడా వుండాలి. 'చదువుకి వ్యాయామం ఎంతేనా అవసరం' అంటూ మహాత్మాగాంధీ అంతటివాడు అన్నాడు. మీకు కొన్ని ఉదాహరణలు చెప్తాను



వినండి. ఇంగ్లీషు భాషలో అథారిటీ అనిపించుకున్న డాక్టర్ జాన్సన్ మహా బలశాలి. కొన్నేళ్ళ క్రితం 'భారత శ్రీ' బిరుదు సంపాదించిన జనార్దనరావు అనే మన ఆంధ్రుడు ఎమ్ ఎస్ సి ప్యాసయి కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తూ వుండేవాడు. అంతవరకూ దేనికి! నన్నే చూడండి! ఈ రోజుకి కూడా పొద్దున్నే లేచి రెండొందల దండేలు, నాలుగొందల బస్కీలు కొడ్తాను. అయినా నేను బి. ఎ ఫస్ట్ క్లాసులో ప్యాసయ్యాను. కాబట్టికండబలంవల్ల బుద్ధిబలం క్షీణిస్తుందనే మాట వట్టి భ్రమ! బాగా చదువుతే బుద్ధిబలం వస్తుంది, బాగా వ్యాయామం చేస్తే కండబలం వస్తుంది. ఈ రెండూ మనిషికి ఎంతేనా అవసరం.'

పిల్లలందరూ తన మాటలు శ్రద్ధగా వింటూండడం చూసి ప్రభాకర్ తృప్తి పడ్డాడు. ఇంకోసారి క్లాసంతా కలయచూసి 'ఇంతకీ అది ఎవరు రాశారో చెప్పే ధైర్యం వుందా లేదా? చెప్పకపోతే ఆ

రాసినవాడు వర్తి వీ రి కి దద్దమ్మ అనుకోవలసి వస్తుంది" అ న్నా డు నవ్వుతూ.

ఠకీమని ఒక కుఱ్ఱాడు లేచి నిల బడ్డాడు. "నేనే రాశాను సార్ !"

నవ్వుతూ ఆ కు ఱ్ఱా డి వై పు చూశాడు ప్ర భా క ర్. "గుడ్ ! ధైర్యంగా చెప్పినందుకు సంతోషం" మరుక్షణంలో సీరియస్‌గా ముఖం పెట్టి రుద్రుడైపోయాడు. "రాస్కెల్! క్రమశిక్షణ లేకుండా ఇష్టంవచ్చినట్లు రాస్తావా ? ఆ బ్లాక్‌బోర్డు నువ్వు రా య డం కో సం పెట్టారను కున్నావా ? ఎక్కు! బెం చె క్కు! స్టాండప్ ఆన్ ది బెంచ్! ఇంకోసారి ఇట్లా ఎవరేనా చేశారంటే వీపు చీరేస్తాను."

ఆ రోజు సాయంత్రం స్కూలు విడిచిపెట్టినతర్వాత ఇంటికి వెడుతు న్నప్పుడు "ఏమిటి మా స్టా రూ ! కుర్రాళ్ళని కండలు పెంచమంటున్నా రుటు?" అంటూ హాస్యం చేశాడు రామనాథంగారు.

ప్రక్కనేవున్న శేఖరం మాస్టారు కూడా "మాస్టారూ! మీరుచెప్పినట్లు ఈ వి ద్యార్థులు కొంపతీసి నిజంగా కండలు పెంచడం మొదలెత్తే చచ్చా మన్నమాటే! ఇప్పటికే ఈ విద్యా ర్థుల్ని చూస్తూంటే చచ్చేంత భయం వేస్తోంది. వీళ్ళందరూ కండలుపెంచి ఒక్కొక్కడు ఒ క్కో పహిల్వాన్ అయ్యాడంటె, మనం ప్రాణాలమీద ఆశ వదు కో వ చ్చు !" అ న్నా డు నవ్వుతూ.

సమాధానంగా న వ్వి వూ రు కున్నాడు ప్రభాకర్.

* * *

ప్రతి మనిషికి ఎప్పుడో ఒకప్పుడు పరీక్షాసమయం ఏర్పడుతుంది. ఆ పరీక్షలో నెగ్గుతే మనిషి వి లు వ నిలుస్తుంది. ఓడిపోతే ఆ మ ని షి విలువ అంతటితో సరి ఆ ప రీ క్షా సమయం రాకా తప్పదు, దా న్ని ఎదుర్కోకా తప్పదు.

ప్రతిరోజు లాగానే క్లా సు కి వచ్చాడు ప్రభాకర్. పాఠం మొద లెట్టబోతూ క్లాసులో ఒక క్రొ త్త కుర్రాడు వుండటం చూ శా డు. మి గ తా కుర్రాళ్ళకంటే ఒ డ్డు పొడుగు బాగా వున్నాడు. వయస్సు కూడా ఎక్కువే వుంటుంది.

ఆ కుర్రాడివంక చూస్తూ "నువ్వు ఈ క్లాసేనా?" అంటూ ప్ర శ్నిం చాడు.

"కాదు."

"నీ పేరేమిటి?"


"సోములు"

"ఏ క్లాసు ?"

"ఆరవ ఫారం"

"మరి ఇక్కడెందుకు కూ ర్చు న్నావ్?"

కనీసం నిలబడేనా సమాధానం చెప్పటంలేదు సోములు. పొ గ రు బోతుతనం ముఖంలో స్పష్టంగా తాండవిస్తోంది. "నీ లెఖ్ఖేమిటి !" అన్నట్లు చూస్తూ "నా కు ఇక్కడ



కూర్చోబుద్ధేసింది, కూర్చున్నాను" అన్నాడు నిర్లక్ష్యంగా.

"నీ క్లాసు కానప్పుడు ఇ క్క డ కూర్చోకూడదు, వెళ్ళు."

"వెళ్ళను"

నిర్ఘాంతపోయాడు ప్రభాకర్!

ప్రతి విద్యార్థి ప్రభాకర్‌వంకే చూస్తూ కూర్చున్నారు. "మాస్టారు ఏమంటూరా?" అనుకుంటూ.

తనకి ఇది పరీక్షాసమయం అని తెలుసుకున్నాడు ప్రభాకర్. తను ఈ పొగరుబోతుని ఇట్లాగే క్లాసులో వుండనిస్తే, విద్యార్థుల దృ ష్టి లో తనెంతైనా చులకనైపోతాడు.

"వెళ్ళవా?" ఇంకోసారి అడిగాడు ప్రభాకర్.

"వెళ్ళను" అదే పె డ స ర పు జవాబు

నెమ్మదిగా కుర్చీలోంచి లేచి సోములు దగ్గరికి వెళ్ళాడు ప్రభా కర్. సోముల్ని రెక్కపుచ్చుకుని బరబరా గుమ్మందగ్గరకి ఈడ్చు కొచ్చాడు.

సోము లు కోపంతో చె య్యె త్తాడు. ప్ర భా క ర్ ఆ చే తి ని అట్లాగే పట్టుకుని, వూచి పుచ్చు కు ని ఒ క్క లె ం ప కా య కొట్టాడు. ప్రభాకర్ కొట్టిన దెబ్బకి గుమ్మం అవతల నాలుగు అడుగుల దూరంలో పడ్డాడు సోములు.

ఎర్రగా కందిపోయిన చెంపని ఒక చేత్తో పు చ్చు కు ని కళ్ళలో నిప్పులు కు రి పి స్తూ లేచి నిల్చు న్నాడు సోములు. "నన్ను కొట్టావు కదూ? చెప్తానుండు నీ పని!" అంటూ గబగబా అ క్క డి ను ం డి వెళ్ళి పోయాడు.

ప్రభాకర్ ఏమీ జ ర గ న ట్టు తాపీగా వచ్చి, తిరిగి తన కుర్చీలో కూర్చున్నాడు. నిర్ఘాంతపోయి తన

వంకే చూస్తున్న కుర్రాళ్ళని ఉద్దేశించి 'ఏమిటోయ్, అట్లా చూస్తున్నారు? పుస్తకాలు తెరవండి' అంటూ పాఠం చెప్పడం మొదలెట్టాడు.

ప్రభాకర్ మాస్టారు సోముల్ని కొట్టాడన్న వార్త కార్చిచ్చులా క్షణంలో స్కూలంతా వ్యాపించింది. అందరి నోటంట్లా ఒకటేమాట!

'సోముల్ని కొట్టాడట! సోముల్ని!!'

ఈ వార్త విద్యార్థులకి ఎంత ఆశ్చర్యం కలిగించిందో, టీచర్లకి అంత భయం కలిగించింది.

హడలిపోతూ పరిగెత్తుకొచ్చారు రామనాథం మాస్టారు, శంకరం మాస్టారు క్లాసులో తాపీగా పాఠం చెప్పుకుపోతున్న ప్రభాకర్‌ని పిలిచి 'ఏమిటి మాస్టారూ! ఇంతపని చేశారేమిటి?' అంటూ ఆదుర్దాగా ప్రశ్నించాడు రామనాథం మాస్టారు.

'సోముల్ని ఎందుకు కొట్టారు మాస్టారూ! వాడి విషయం మీకు తెలియదు' శంకరం మాస్టారిలో కూడా చెప్పలేనంత ఆదుర్దా.

'సోములు ఎవరనుకున్నారు మాస్టారూ! ఆ రౌడీ రంగడికొడుకు. చాలా పొరపాటుచేశారు, ఇప్పుడేం కొంప మునుగుతుందో!'

'ఆ రంగడు పచ్చినెత్తురు త్రాగే రకం మాస్టారూ! ఇప్పుడేం గొడవ జరుగుతుందో.'

వీళ్ళ ఆదుర్దా చూస్తుంటే ప్రభాకర్‌కి నవ్వొచ్చింది. 'అట్లా భయపడుతున్నారేమిటి సార్! పిచ్చిపిచ్చివేషాలేస్తే ఒక దెబ్బ వెయ్యద్దంటారా?'

'మీకు తెలియదు మాస్టారూ! ఆ రంగడు తెగించిన రౌడీ వెధవ! ముందువెనుక చూడడు. పెద్దలకి గౌరవం ఇవ్వడమనేది వాడి జన్మలో లేదు ఇప్పుడు మీ మీద ఏ అత్యాచారం చేస్తాడో?' రామనాథం గారికి ఒక్క ఒణుకే తరువాయి.

'వాడి ముఖం, వాడేంచేస్తాడు! మరేమీ భయంలేదు, మీరు వెళ్ళిరండి' అంటూ తిరిగి క్లాసులోకి వెళ్ళిపోయాడు ప్రభాకర్.

స్కూలు విడిచి పెట్టిన తర్వాత, ప్రతిరోజులాగానే ఆ రోజు కూడా కొంతమంది టీచర్లతోబాటు ఇంటికి బయలుదేరాడు ప్రభాకర్. ప్రభాకర్‌తోబాటు నడుస్తున్నారన్నమాటే గాని టీచర్ల మనసంతా రంగడి మీదే వుంది

రామనాథంగారి ఇంటి సందు మలుపు తిరిగారు, అంతే.

రామనాథం ఇంటిముందు కాలభైరవుడిలా నిలబడి వున్నాడు రంగడు కళ్ళలో నిప్పులు కురిపిస్తూ.

రంగడి ఉగ్రస్వరూపం చూసిన టీచర్లు ఒక్కసారి బ్రేక్ పడిపోయినట్లు నిలబడి పోయారు 'అడుగో రంగడు!' అంటూ ఏక కంఠంతో ప్రభాకర్ వైపు తిరిగి 'త్వరగా ఇక్కడినించి వెళ్ళిపొండిమాస్టారూ!' అంటూ గాబరా పడిపోతూ చెప్పారు.

ప్రభాకర్ కాస్తంతయినా తొణక లేదు. 'వీడేనా రంగడంటే! తస్సదియ్యా! కండలు బాగా పెంచి ఎనుబోతులా వున్నాడే!' అన్నాడు. నవ్వుతూ.

రామనాథంగారు గాబరాగా ప్రభాకర్ చెయ్యి పుచ్చుకొని 'చూడండి ప్రభాకర్! ఇక్కడ ఒక్క క్షణంవున్నా ప్రమాదం. నెమ్మదిగా వీడు పోయిన తర్వాత పద్దాం పదండి' అంటూ అక్కడనించి తోసి కెళ్ళడానికి ప్రయత్నించాడు.

'భలేవారండీ మాస్టారూ!' అంటూ ఇంకోసారి నవ్వాడు ప్రభాకర్. 'ఈ ఎనుబోతుకి భయపడి పారిపోదామంటున్నారా? మీ కందరికీ అంత భయమైతే యిక్కడే వుండండి' అంటూ టీచర్లు ఎంత వారిస్తున్నా ముందరికి నడిచాడు.

ఎదురుగా వస్తున్న ప్రభాకర్‌ని చూపిస్తూ 'వీడే అయ్యా! ప్రొద్దున కొట్టాడు' అంటూ చెప్పాడు, రంగడి ప్రక్కనేవున్న సోములు.

వీళ్ళ వునికే గమనించనట్లు సరాసరి తన ఇంటివైపు వెళ్ళాడు ప్రభాకర్.

'ఏయ్! పంతులు!' అంటూ గర్జించాడు రంగడు. ప్రభాకర్ వంక నమిలి మింగేటట్లు చూస్తూ.

మెట్లు ఎక్కబోతున్న ప్రభాకర్ తిరిగిచూసి 'ఏమిటి?' అన్నాడు నిర్లక్ష్యంగా.

తననిచూసి ఊరంతా గడగడలాడుతుంది! అట్లాంటిది ఒక బడి



'రంగనాథంగారికి నన్ను పరిచయం చెయ్యమని నిన్న డజను సార్లు రిక్వెస్ట్ చేసినా నువు మాట్లాడవేం?'

'రంగనాథంగారు నిన్ను అతనికి పరిచయం చెయ్యొద్దని డజను న్నరసార్లు రిక్వెస్ట్ చేశాడయ్యా.'

పంతులు తనని ఇంత నిర్లక్ష్యంగా చూస్తాడా?

రంగడికి ఎక్కడలేని కోపం వచ్చింది. ఒకడుగు ముందుకువేస్తూ 'నా కొడుకుని కొట్టావుటగా?' అన్నాడు కరకుగా.

ప్రభాకర్ ఏమాత్రం తొణకలేదు. నవ్వుతూ సోములు వంక చూసి 'ఏమోయ్! మీ నాన్నని పిలుచుకొచ్చావన్నమాట?' అన్నాడు.

'నా కొడుకుని ఎందుకు కొట్టావ్? ఎవడిచ్చాడు! నీకి అధికారం?' అంటూ ఇంకో అడుగు

ముందుకు వేశాడు రంగడు, గుడ్లు రిమి చూస్తూ.

అప్పటికే ఆ వీధిలో జనం గుంపులుగా చేరారు. దూరం నించి ఏం జరుగుతుందోనని చూస్తూ నిలబడ్డారు.

మరో దిక్కున టీచర్లందరూ నిలబడ్డారు, "ఇవ్వాళ ప్రభాకర్ కి మూడింది" అనుకుంటూ.

అవును మరి! ఇంతవరకు రంగడిని ఎదిరించిన మానవుడు ఆ వూళ్ళోనే లేడు!!

"నా ఉద్యోగం నాకు అధికారం ఇచ్చింది బాబూ! కుర్రాడు తప్పు చేస్తే శిక్షించడం నా విధి" తాపీగా జవాబు చెప్పాడు ప్రభాకర్.

"నా కొడుకుని కొట్టడానికి నువ్వెవడివిరా యెదవా! నీడొక్క చీరేస్తాన్ను" అంటూ ఇంకో అడుగు ముందుకు వేశాడు రంగడు.

మొదటిసారిగా ప్రభాకర్ ముఖంలోకి కోపం ప్రవేశించింది. "ఏమోయ్! మాటలు జాగ్రత్తగా రానీ! పిచ్చి పిచ్చిగా మాట్లాడావంటే దవడ పళ్ళు రాల్తాయి" అంటూ రంగడివైపు ఒకడుగు వేశాడు.

"ఓరి నాయాలా! నన్నే కొడ్తానంటావురా?" అంటూ మితిమీరిన కోపంతో ప్రభాకర్ మీదకి విరుచుకు పడ్డాడు రంగడు.

అంతే!

ఒక్కక్షణం ఏమయిందో ఎవరికీ తెలియలేదు!

ఎవరు ఎవర్ని కొట్టారో అర్థం కాలేదు!!

కోపంతో పులిలా ప్రభాకర్ మీదికి దూకిన రంగడు మరుక్షణంలో చాపచుట్టలా నేల మీద పడ్డాడు!

ప్రభాకర్ నవ్వుతూ అట్లాగే నిలబడ్డాడు, "ఏమోయ్ రంగన్నా! ఏమిటి అట్లా పడ్డావ్? లేలే! ఇంకోసారి ప్రయత్నించు!"


జీవితంలో మొదటి సారిగా దిగ్భ్రమ చెందాడు రంగడు! కాని అంతలోనే తేరుకుని ఒక్క వుదుటున లేచి, మరోసారి సింహంలా దూకాడు.

మీదకి వచ్చిన రంగడి చేతిని వొడుపుగా మణికట్టు దగ్గర పట్టుకున్నాడు ప్రభాకర్. తరువాత ఏమి చేశాడో తెలియదుగాని, రంగడు దూది పింజలా వెళ్ళి ఐదు గజాల దూరంలో దబ్బుమని పడ్డాడు, "అబ్బా" అంటూ

"ఏం పహిల్వాన్! 'అబ్బా' అంటున్నావేమిటి? ఏమయింది? కండలు పెంచగానే సరికాదు రంగయ్యా! బుర్రకూడా వుండాలి. లే లే! ఇంకోసారి ప్రయత్నించు." ప్రభాకర్ ముఖంలో అదే నవ్వు

కాని లేచే స్థితిలో వుంటేగా రంగడు!

ఒక క్షణం ప్రభాకర్ వంకే చూసి, తరువాత నెమ్మదిగా అతి కష్టం మీద లేచాడు. తిరిగైనా చూడకుండా వెళ్ళిపోయాడు అక్కడనించి.



రంగడు వెళ్ళిపోగానే అందరూ ఒక్కసారిగా పరిగెత్తుకొచ్చారు. "మిస్టర్ ప్రభాకర్! చాలా ఆశ్చర్యంగా వుంది! రంగడిని అట్లా బంతిలా ఎట్లా ఎగరేశారండీ?" అంటూ ప్రశ్నించాడు శంకరం మాస్టారు ఆశ్చర్యపోతూ.

ప్రభాకర్ నవ్వాడు "దాన్నే 'జూడో టాన్' అంటారు మాస్టారూ! జూడో అని అదొకరకం కుస్తీపట్టు. నిజానికి రంగడికి నాకంటె పదిరెట్లు బలం వుంది. కాని ఏమి లాభం? ఎనుబోతుకి పులికంటే ఎక్కువబలం వుంది. కాని పులి ముందర ఎనుబోతు నిలబడ గలదా? ...సరె... సెలవిప్పించండి" అంటూ రామనాథంగారితోబాటు ఇంట్లోకి వెళ్ళిపోయాడు.

నెమ్మదిగా ఒక్కరొక్కరే వెళ్ళిపోవడం మొదలెట్టారు, ప్రభాకర్ని మెచ్చుకుంటూ. బడి పంతుళ్ళలో కూడా ఇంత ధైర్యవంతులు, బలశాలురు వున్నారా అనుకుంటూ ఆశ్చర్యపోయారు. ఏది ఏమైనా రంగడికి బాగా పరాభవం అయినందుకు అందరూ సంతోషించారు.

ఇంట్లోకి వెళ్ళిన ప్రభాకర్, పది నిమిషాల తర్వాత బయటకి వచ్చి సోములు ఇంకా అక్కడే నిలబడి వుండటం చూశాడు. "సోములూ, ఇట్లారా" అంటూ పిలిచాడు.

బిక్కుబిక్కు మంటూ వచ్చాడు సోములు.

"చూడుబాబూ! మనిషి రౌడీగా ప్రవర్తించడంలో ఘనతేమీ లేదు. మనిషికి ముఖ్యం చదువు, సంస్కారం. అవి లేని రోజున మనిషి జంతువుతో సమానం... వెళ్ళు! వెళ్ళి శ్రద్ధగా చదువుకో. నీకేమైనా తెలియక

పోతే వచ్చి నన్నడుగు, చెప్తాను... లేదు, నేనిట్లాగే వుంటానంటావో! సరె, నీ ఇష్టం. తరువాత నువ్వే బాధపడ్తావు. వెళ్ళిరా!"

మాట్లాడకుండా తలొంచుకుని వెళ్ళిపోయాడు సోములు.

తలుపులు మూసేసి ఇంట్లోకి వెళ్ళిపోయాడు ప్రభాకర్. సోములుతో ప్రభాకర్ మాట్లాడటం చూసిన రామనాథంగారు "ఏమంటాడు సోములు" అంటూ ప్రశ్నించాడు.

"ఏమంటాడు పాపం! తను తన్నులు తిన్నాడు. తన తండ్రి తన్నులు తిన్నాడు. అర్థంకాక ఆశ్చర్యపోతున్నాడు. ఇకపైన అయినా శ్రద్ధగా చదువుకోమని చెప్పాను."

"మీకు పిచ్చిగాని, వాడికి చదువేమిటి మాస్టారూ? ఆ రంగడు తను ఎట్లా తయారయాడో, తన కొడుకుని కూడా అట్లాగే తయారు చేశాడు."

"అట్లా అనకండి సార్! ఈ సోములు వంటి వాళ్ళే తరువాత మనస్సు మార్చుకుని చదువులో అందరినీ మించిపోతారు."

"అది మీ భ్రమ! పూర్తిగా చెడిపోయిన వాడు మళ్ళీ బాగుపడటం అనేది కల్లోమాట!"

"సోములు పూర్తిగా చెడిపోయాడని అనుకోను సార్! అతన్ని సరయిన దార్లో పెడితే, తప్పకుండా పైకి వస్తాడు."

"సరే! ప్రయత్నించండి" నవ్వుతూ అన్నారు రామనాథంగారు.

* * *

రాత్రి పది అయింది. ఏవో కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు రామనాథం, ప్రభాకర్.

ఇంతలో తలుపు దగ్గర చప్పుడయింది. "ఇంత రాత్రప్పుడు ఎవరొచ్చార్రా!" అనుకుంటూ వెళ్ళి తలుపు తెరిచాడు రామనాథంగారు.

బిలబిలమంటూ సోములు, ఇంకో పదిమంది కుర్రాళ్ళు ఇంట్లోకి వచ్చారు. ప్రతివాడి చేతిలో ఒక్కో కర్ర వుంది.

రామనాథంగారు వాళ్ళని చూస్తూనే హడలిపోయాడు! భయంతో పిచ్చిగా చూస్తూ అవాక్కయి అట్లాగే తలుపు దగ్గర నిలబడి పోయాడు!

ప్రభాకర్‌లో ఏ విధమైన మార్పు లేదు. వీళ్ళ వునికే గమనించనట్లు ఏదో పుస్తకం చూస్తూ కూర్చున్నాడు.

"మాస్టారూ!" నెమ్మదిగా పిలిచాడు సోములు.

"ఏమిటోయ్!" తలెత్తకుండానే అన్నాడు ప్రభాకర్.

"మీరు బయటకి వెళ్ళకండి మాస్టారూ! మిమ్మల్ని కొట్టాలనే ఉద్దేశంతో మా అయ్య ఐదుగురిని వెంటపెట్టుకుని వస్తున్నాడు. మీరు ఇంట్లోనే కూర్చోండి, వాళ్ళ పని మేం పడ్తాము."

తలెత్తి ఆశ్చర్యంగా చూశాడు ప్రభాకర్!

"అవును మాస్టారూ!" సోములు ప్రక్కనే వున్న రామారావు అనే కుర్రాడు హుషారుగా చెప్పడం మొదలెట్టాడు. "ఒక అరగంటలో వాళ్ళు వస్తున్నారు. సోములే వచ్చి మాకందరికి చెప్పాడు. మీ ఒంటిమీద ఒక్క దెబ్బకూడా పడనీయకూడదని మేమందరం వురుక్కుంటూ వచ్చాం. మీరు చూస్తూ కూర్చోండి మాస్టారూ! పచ్చడి క్రింద కొట్టి పంపిస్తాం!"

తను వింటున్నది "కల్లా! నిజమా!" అనిపించింది రామనాథంగారికి! గుడ్లప్పగించి అట్లాగే చూస్తూ నిలుచున్నాడు.

ప్రభాకర్‌కి నవ్వొచ్చింది. "ఏం మాస్టారూ! ఇప్పుడేమంటారు? మా సోములు మంచివాడని ఒప్పుకుంటారా?" అన్నాడు నవ్వుతూ.

కుర్రాళ్ళయితే ఎంతేనా హుషారుగా వున్నారు. కర్రల్ని ఒళ్ళో పెట్టుకుని చతికిల పడ్డారు.

"అరేయ్ సోములూ! నువ్వు నేర్పిన కర్రసాము ఇవ్వాళ చూపెడ్తా చూడరా!"

"నా కర్ర వజ్రాయుధంలా కనీసం మూడు తలలేనా పగలగొడ్తుంది చూసుకో!"

"ఏమయిందో తెలుసుకునే లోపే ఇద్దర్ని మట్టి కరిపిస్తాను చూస్తూ వుండండి!"

"అరేయ్! మా అయ్యమీద నేను కర్ర ఎత్తుతే బాగుండదురా! అందుకని మీలో ముగ్గురు మా అయ్యతో కలియబడి ఆయన్ని దూరంచేయండి. మిగతా వాళ్ళతో కలియకుండా చూడండి చాలు. ఈ లోపు మిగతా వాళ్ళని మేము పచ్చడి క్రింద దంచుతాం!" అంటూ తన ప్లాను చెప్పాడు సోములు.

వీళ్ళ ఆర్భాటం చూసి నవ్వుతూ కూర్చున్నాడు ప్రభాకర్. నిర్ఘాంతపోయి చూస్తూ నిలుచున్నాడు రామనాథంగారు.

ఇంతలో "అరేయ్! కొత్తపంతులూ!" అంటూ బయటనించి కేక వినపడింది.

తకీమని నిలబడ్డాడు సోములు. "లెండిరా!" అంటూ తన కర్రని తీసుకున్నాడు. "పదండిరా!" అంటూ తలుపు తెరచి బయటకి వెళ్ళాడు.

"ఎవడ్రా వాడు మాస్టార్ని 'అరేయ్' అని పిలిచింది?" అంటూ చేతిలోని కర్రని భుజంమీద పెట్టుకున్నాడు సోములు. "వాడి తల పగలగొడ్తాను"

బయట ఐదుగురు కర్రల్తో నిలబడి వున్నారు. పెద్ద బానా కర్ర పుచ్చుకుని, అందరి వెనకా నిలబడి వున్నాడు రంగడు.

తన కొడుకు, ఇంకా పదిమంది కుర్రాళ్ళతో రావడంచూసి నిర్ఘాంత

పోయాడు! తన కొడుకే తన మీదికి తిరుగుతాడని కల్లో కూడా అనుకోలేదు.

"ఏందిరా సోములూ ఇది?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు రంగడు.

సోములు అదేమీ వినిపించుకోక, అందరి కంటె ముందు నిలపడ్డ వ్యక్తిని చూస్తూ "ఇదిగో రాఘవులు! ఇప్పుడే చెప్తున్నాను! మాస్టారి ఒంటిమీద దెబ్బపడటానికి వీల్లేదు. మర్యాదగా వెడ్తారా వెళ్ళండి. లేకపోతే ఇవ్వాళ మీ అంతో మాఅంతో తేలాలి" అన్నాడు తీవ్రంగా.

"అంతే అంతే! ఇవ్వాళ ఏదో ఒకటి తేలిపోవాలి" అంటూ మిగతా కుర్రాళ్ళు కూడా తమ కర్రల్ని భుజాలమీదకి తెచ్చుకున్నారు, అవసరమయితే విసరడానికి తయారుగా.

అవాక్కయి పోయాడు రంగడు!

ఏమి చెయ్యాలో తెలియక అట్లాగే నిలబడిపోయారు, రంగడితో వచ్చిన ఐదుగురు!

"ఏంనయ్యా పంతులూ! నాకొడుకుని నామీదకే వుసికొల్పుతావా?" అంటూ కోపంగా ప్రశ్నించాడు రంగడు, అప్పుడే ఇంట్లోంచి బయటికి వచ్చిన ప్రభాకర్‌ని చూస్తూ.

"నేనేమీ వుసిగొల్పలేదు" శాంతంగా సమాధానం చెప్పాడు ప్రభాకర్. "కొద్దో గొప్పో చదువుకున్నాడు కాబట్టి, నీలా కాకుండా నీ కొడుక్కి కొంత ఇంగితజ్ఞానం వుంది. నీకు తెలియకపోయినా, మాస్టార్లని ఎలా గౌరవించాలో నీ కొడుకు తెల్సుకో గలిగాడు."

ఏంచేయాలో తెలియక తికమక పడిపోయాడు రంగడు. చూస్తూ చూస్తూ తన కొడుకు మీదే కర్ర ఎత్తలేడు కదా!

కొంతసేపు తటపటాయించి చివరికి "అరేయ్! సోములూ! యెదవా! నీకు నీ పంతులుమీద అంత గవరవం వుంటే, ఇందులోకి నన్నెందుకు దింపావురా యెదవా? యదవన్నర యదవా!" అన్నాడు కోపంగా సోములువంక చూస్తూ.

"పదండిరా పోదాం! ఆ పంతుళ్ళూ, ఈ యెదవలూ కలిసి గంగలో దిగనీ, మధ్యన మనకి దేనికి!" అంటూ తన వాళ్ళని తీసుకుని వెళ్ళిపోయాడు రంగడు. పోతూ పోతూ వెనక్కి చూసి కొడుకుతో "ఇంకోతూరి ఈ పంతుళ్ళమీద ఏమేనా చెప్పావంటే డొక్క చీరేస్తాను యదవా!" అన్నాడు కోపంగా చూస్తూ.

చేతిలోని కర్రని అవతలపారేస్తూ "ఆ అవసరం రాదులే అయ్యా!" అన్నాడు సోములు నవ్వుతూ.

□□□

సినిమా

స్వర్గీయ సముద్రాల

తెలుగు చలనచిత్ర సరస్వతికి అమూల్యాలంకారాలెన్నో అందించిన సముద్రాల రాఘవాచార్యులుగారు అస్తమించడం అసంఖ్యాకులైన ఆయన అభిమానులకు ఎంతైనా సంతాపకరం.

1936 లో 'కనకతార' చిత్రంతో ఆయన సినిమారంగంలో ప్రవేశించారు. నాటినుంచి నేటి వరకు శ్రీ సముద్రాల రచయితగా పనిచేసిన చిత్రాలు రెండు వందలకు తక్కువలేవు.

తెలుగువారు గర్వంగా చెప్పుకోదగిన గొప్ప చిత్రాలెన్నో ఆయన కలంమీదుగా వెలువడ్డాయి. 1945 వరకు ఆయన వాహినీ సంస్థలో శ్రీ బి. ఎన్. రెడ్డితో కలిసి పనిచేశారు. ఆ సంస్థ నిర్మించిన వందేమాతరం, సుమంగళి, పోతన, దేవత, వేమన, స్వర్గసీమ లాంటి ఉత్తమ చిత్రాలకు ఆయనే కవి.

శ్రీ రఘవాచార్య చిన్ననాటి నుంచి కవి. భారతి వంటి సాహిత్య పత్రికలలో ఆయన ఖండకావ్యాలు, సారస్వత వ్యాసాలు వ్రాసేవారు. శతావధానాలు చేశారు. సంస్కృతాంధ్రాలలో పండితుడేకాక, శబ్ద మాధుర్యం తెలిసినకవి.

1902 లో గుంటూరు జిల్లాలో జన్మించిన శ్రీ రాఘవాచార్య తమ ముప్ఫయ్యవ ఏట మద్రాసు చేరి గూడవల్లి రామబ్రహ్మంగారి 'ప్రజామిత్ర' సంపాదకవర్గంలో పనిచేశారు. తరువాత పత్రికా రచన విడిచిపెట్టి సినిమా రచనను వృత్తిగా స్వీకరించారు.

సినిమా రచనలో తనకు సాటి మరొకరు లేరనిపించుకున్నారు. ముఖ్యంగా పాటల రచనలో తన

దరి జేరగలవారు లేరనిపించుకున్నారు. 'పోతన'కు ఆయన వ్రాసిన భక్తిగీతాలు, 'లైలామజ్నూ' 'దేవదాసు'లకు వ్రాసిన విషాద మధురభక్తి గీతాలు, 'విప్రనారాయణ'కు వ్రాసిన మధుర భక్తిగీతాలు ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించాయి; విశేష ప్రచారం పొందాయి: అంతే కాదు—సినిమా పాటలకు సాహిత్య గౌరవాన్ని సంపాదించి పెట్టాయి.

వ్యక్తిగా నిత్యతాంబూల చర్వణంతో, నిత్యదరహాసంతో ఆయన స్నేహానికి, సౌజన్యానికి మారుపేరుగా మద్రాసు చలనచిత్రరంగానికి అత్యంతాప్తులుగా మూడు దశాబ్దాలకు పైగా ప్రకాశించారు. ఆయన లేని లోటు తెలుగు చిత్రసీమకు ఎన్నటికీ తీరదు.

□□□

వాహినీలో ద్వాపరయుగం

మార్చి మధ్యలో మద్రాసు వాహినీస్టూడియోలో ద్వాపరయుగ వాతావరణం వెల్లివిరిసింది. త్రేతాయుగంలో శ్రీరామచంద్రునితో ప్రారంభమై ద్వాపరయుగంలో కృష్ణావతారంతో సంబంధం నెరపి కలియుగంలో సయితం చిరంజీవి అయిన 'వీరాంజనేయ'లో ద్వాపరయుగ ఘట్టాలు చిత్రీకరించారు. అంజనేయుడు ('భారత శ్రీ' అర్జా జనార్దనరావు) కొంత వృద్ధరూప ఆహార్యంలో వున్నారు. జులపాలు పెంచుకొని ఎక్కువగా భక్తి తత్వంలో వున్నారు.

అంతకుముందు వాహినీలోని వేరొక ఫ్లోర్‌లో కె. జగ్గయ్యపై కొన్ని ట్రిక్‌షాట్‌లు చిత్రీకరించారు. నేటి పార్లమెంటు సభ్యుడు నాటి ఇంద్రజిత్తు వేషం ధరిస్తున్నారు. శిరస్సుకు సంబంధించిన భాగమే ట్రిక్ ఫొటోగ్రఫీలో ఉపయోగించారు. శ్రీ జగ్గయ్య తన పాత్ర శిరస్సు ఏమికానున్నదో తెలిసికూడా నిశ్చింతగా ఏదో భావనాపథంలో వున్నారు.

రెండు ఫ్లోర్‌లలోను దర్శకుడు శ్రీ కమలాకర కామేశ్వరరావు, నటులకు ఆయా దృశ్యప్రాధాన్యాన్ని సమయోచితంగా వివరిస్తున్నారు. ఛాయాగ్రహణ దర్శకుడు ఎస్. వెంకటరత్నంకు ఏ అంశానికి, ఏ భాగానికి ప్రాధాన్యమివ్వాలో చెబుతున్నారు.

అర్జా జనార్దనరావు భారతదేశపు మొత్తంపై జరిగిన శరీరసౌష్టవం పోటీలో గెలుపొంది 'భారతశ్రీ' బిరుదు వహించి వున్నారు. నాటికీ నేటికీ ఈ బిరుదు వహించిన ఏకైక ఆంధ్రుడు ఈయనే.

వ్యాయామ దేవుడైన హనుమంతుని భూమికలో తాను హీరోగా పరిచయం కావడం తమ అదృష్టమని శ్రీ జనార్దనరావు ఈ లేఖకునితో ముచ్చటిస్తూ అన్నారు.

విజయా బి. నాగిరెడ్డివంటి



"లక్ష్మీనివాసం"లో భారతి

పెద్దల ఆశీస్సుతో మద్రాసురంగంలో అడుగుపెట్టిన అర్జా 'శ్రీ కృష్ణావతారం'లో భీమునిగా నటించారు. తొలి హీరోపాత్ర అంజనేయుడు. మొదట మహీజా నిర్మాత శ్రీ సి. హెచ్. ప్రకాశరావు శ్రీ అర్జాను బుక్ చేసి, షూటింగ్ సాగించినప్పటికీ వీరిచిత్రంకంటె శతదినోత్సవ చిత్రం "శ్రీ కృష్ణావతారం" విడుదలయింది. హీరోగా పరిచయమౌతున్నది ఏప్రిల్ ఆరంభంలో విడుదల కాబోతున్న "వీరాంజనేయ."

ఈ చిత్రంలో ఏయే ఘట్టాలలో బాగా నటించారనుకొంటున్నారు? అని ఈ లేఖకుడు ప్రశ్నించగా సీతాదేవిని లక్ష్మణుడు అరణ్యంలో వదలివచ్చాక ఆ సంగతి తెలిసి ఆవేదనపడ్డ ఘట్టమన్నాడు. స్వర్గీయ శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు ఆ సన్నివేశంతో హనుమంతుని విషయమై కొంత స్వేచ్ఛ తీసుకొని కలం సాగించినట్లు తోస్తున్నది.

ఎందుకంటె ఆ ఘట్టంలో ఆంజనేయుడు శ్రీరామచంద్రునే దాదాపు దూషిస్తాడు. ఈ రామునికంటె ఆ రావణుడే మేలన్న సూచన ధ్వనింపజేస్తాడు.

ఆ దృశ్యంలో ఎంత భావావేశం ప్రకటించగలిగానో ప్రథమ రామదర్శనమప్పుడు అంత భక్తి భావం ప్రదర్శించగలిగానన్నారు. అదిఅంతా మల్లాదివారి కలం మహిమ అన్నారు.

ఆ తర్వాత చెప్పుకోదగింది నారద తుంబుర గర్వభంగ ఘట్టమన్నారు.

ఆంజనేయునిగా నటిస్తున్నంత కాలమూ తను నిజజీవితంలో సయితం కఠిననియమాలు పాటిస్తున్నట్లు చెప్పారు

కాకినాడ నివాసి అయిన శ్రీ అర్జా బి. ఏ, బి ఎస్‌సి. డిగ్రీని పొందారు కలకత్తాలో ఇంటూ శరీర సౌష్ఠవ విద్యలో ఉన్నతశిక్షణ పొంది 'మిస్టర్ హెర్క్యులిస్' బిరుదు సంపాదించారు. 'మిస్టర్ ఆసియా' పోటీలలో తన తరగతిలో (పొడగరి) ప్రథమస్థానం వహించారు. దరిమిలా మద్రాసువచ్చి ఒక ఫిలిం స్టూడియోలో సౌండ్ రికార్డిస్టుగా పనిచేశారు. సమగ్ర చెన్న రాష్ట్రశ్రీ బిరుదు వహించారు. అనంతరం 'భారత శ్రీ' బిరుదు గడించారు. కాకినాడలో వ్యాయామశాల నిర్వహించి అనేక మంది నవయువకులకు తర్ఫీదు ఇచ్చారు. నాటకాలలోవున్న అసక్తి కొద్దీ అనేక నాటకాలు హైదరాబాద్ మొదలయినచోట్ల నిర్వహించి పాత్రధారణ చేశారు. వీరొకచెంప దేశీయ, విదేశీయ వ్యాయామ రీతులను అభ్యసించారు. జిమ్నాస్టిక్‌లో ఒక ప్రత్యేకత సంపాదించారు. దేశీయ, విదేశీయ రీతుల సమ్మేళనంలో పరిశోధన జరిపారు. ప్రస్తుత పరిస్థితులకు ఇది అవసరమంటారు.

మొత్తానికి ఏప్రిల్ అరంభం, శ్రీరామనవమి శుభసమయం తెలుగు తెరకు ఓ కొత్త హీరోను పరిచయం చేస్తున్నది.

మల్లాదివారి అత్మకు శాంతి



"మంచి కుటుంబం"లో నాగేశ్వరరావు, జానకి

కలుగజేయడానికి మహీజా యూనిట్‌లో పతిఒక్కరూ భక్తి ప్రపత్తులతో పాటుపడ్డారని దర్శకుడు శ్రీ కమలాకర కామేశ్వరరావు ఈ లేఖకునితో అన్నారు.

మల్లాదివారి సంభాషణలలో ఒక్క మాటయినా ఒక్క పొల్లు అయినా ఏ నటుడూ, ఏ నటీ మార్చ లేదన్నారు

అంజనేయ పాత్రకు వారూ, మహీజా యూనిట్ ఆశించినవ్యక్తి లభించారంటూ పూర్వం ఆంజనేయ పాత్రల మేకప్‌లను పరీక్షించి పరిశీలించి తమ అంజనేయునికి మేకప్ నిర్ధారణ చేశామన్నారు

యూనిట్‌లోని మరికొందరు ముఖ్యులు – కాంతారావు, రంగారావు, అంజలి, జి. వరలక్ష్మి, కాంచన, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, శివరామ్, వాసంతి, ముక్కామల, మిక్కిలినేని, రాజేశ్వరరావు, గోపాలరావు, కృష్ణారావు.

ఇతర భాషలు: తారల మాటలు

భాషావివాదం బారత తారలను కలచివేసినట్లు కనిపిస్తున్నది.

గోష్ఠులలో, సభలలో తారలు, ఇతర పెద్దలు ఈ సమస్యగురించి ప్రస్తావించారు.

సినిమాలు అనేవి భాషావాదానికి బలికారాదని, భావైక్యతకు, దేశైక్య

తకు దోహదమివ్వాలని, వీటికి సంబంధించి ఎటువంటి అగ్నిపరీక్షలు వచ్చినా నిలువడానికి సిద్ధపడాలని సినిమా వారు నొక్కిచెప్పారు. తెలుగువారు హిందీరంగంగురించి, హిందీవారు తెలుగురంగంగురించి ప్రస్తావించడం కూడా జరిగింది

దక్షిణభారతంలో, విశేషించి మద్రాసులో హిందీ చిత్రాలవల్ల నిరసన తీవ్రంగా వున్న సమయంలో అన్నపూర్ణా పిక్చర్స్ అధినేత శ్రీ డి. మధుసూదనరావు, మరికొందరు పెద్దలు ఒక హిందీ నటుప్రముఖుని ద్వారా పూలరంగడు' శతదినోత్సవపు బహుమతులు యిప్పించి కళకు ఏ అవధులూ లేవని నిరూపించారు.

మార్చి మూడవ తేదీన బసత్ టాకీసులో జరిగిన శతదినోత్సవ సభలో హిందీచిత్రనటుడు రాజేంద్ర కుమార్ షీల్డులు బహూకరించిన మీదట ప్రసంగిస్తూ దక్షిణభారత భాషా చిత్రాలపై ఉత్తరభారతంలో, హిందీచిత్రాలపై కొన్ని దక్షిణభారత ప్రాంతాలలో సాగిస్తున్న వ్యతిరేక విద్వేషకాండను ఖండించారు.

విద్యార్థులకు చదువులపైన అసక్తి పోయి ఏదో ఒక పేరుతో ఏదో ఒక ఆందోళనలో పాల్గొని రాళ్ళు రువ్వడంలో సరదా చూపడాన్ని ఖండించారు.

మద్రాసులో "పూలరంగడు" చిత్రం చూశానని సమాజంలోని చెడును అది బాగా చూపించదని అన్నారు. భాషాసమస్య కూడా సమాజంలోని ఒక చెడుకు కార్ణాణమన్నారు.

మంచి సినిమాలో అది ఏభాషదైనా భావం చక్కగా అందజేస్తారని, అలానే భారతీయులు తమ జీవితంలోకూడా బాష ఏదైనా ఒకే భావం పలుక నేర్చుకోవాలన్నారు.

దేశైక్యతకు, జాతీయైక్యతకు, భావైక్యతకు ఉత్తరాది నటులు దక్షిణాది చిత్రాలలోను. దక్షిణాదివారు ఉత్తరాది చిత్రాలలోను తరచు చిన్న చిన్న పాత్రలు ధరిస్తూవుండాలన్నారు. తెలుగు చిత్రాలలో స్వల్పభూమికలు ధరించేందుకు తాను సిద్ధమేనని, ఇందుకు తాను సమర్థుడనేనని అనుకొంటున్నానని, అవకాశాలు కల్పించవలసింది మీరేనని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు వైపు, శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు వైపు చూడగా వారు ఆమోదముద్ర చూపారు.

మూడవతేదీ సాయంకాలం హైదరాబాద్ సారథిస్టూడియోస్‌లో "పద్మశ్రీ" అక్కినేని నాగేశ్వరరావు అభినందన సభ నేత్రోత్సవంగా జరిగింది. ప్రత్యేక ఆహ్వానంపై పాల్గొని ప్రసంగించిన రాజేంద్ర కుమార్ అక్కడకూడా బొంబాయి ప్రసక్తి తెచ్చారు.

బొంబాయి సినిమా పరిశ్రమ తరపున ఆంధ్ర సినీపరిశ్రమకు చెందిన పద్మశ్రీ నాగేశ్వరరావును అభినందిస్తున్నానన్నారు. బిరుదసాధనఘనత ఒక్క అక్కినేనిది కాదని, హైదరా



"రాము"లో జమున, మాస్టర్ రాము, రామారావు

బాద్, మద్రాసు పరిశ్రమలది కాదని, మొత్తం భారత ఫిలింపరిశ్రమదని అన్నారు.

దాన్ని భారత సినిమా కుటుంబానికి లభించిన గౌరవంగా ఆయన అభివర్ణించారు.

శ్రీఅక్కినేని నాగేశ్వరరావు తమ సమాధానంలో భారత ఫిలింపరిశ్రమ పేరు ప్రఖ్యాతులకు తాను పాటుపడతానన్నారు.

"పద్మశ్రీ"ఎన్.టి.రామారావును హైదరాబాద్ విలేఖరులు కలుసుకొని మీరు హిందీచిత్రాలలో ఎందుకు నటించకూడదని, "ఉమ్మడి కుటుంబం" హిందీలో ఎందుకు తీయకూడదని అడిగారు.

హిందీ చిత్ర నిర్మాణం అనగానే అదొక విడి పరిశ్రమ, విభాగం అని, ప్రస్తుతం హిందీ సినిమాలలో శ్రీకృష్ణుని పాత్ర ధరించేందుకు తనను చాలామంది బొంబాయి



''తల్లిప్రేమ''లో గీతాంజలి

♦ ♦ ♦

''తల్లిప్రేమ''లో కాంచన



నిర్మాతలు కోరివున్నారని, అయితే తాను అంగీకరించ వీలుపడ లేదని అన్నారు.

ఆ పాత్రలు ధరిస్తున్నప్పుడు తాను నిత్యజీవితంలో అనేక కఠినమైన కట్టుబాట్లు అనుసరిస్తానని, మద్రాసు నిర్మాతలైతే ఆ సనాతన పద్ధతులకు అలవాటుపడి తనతో సర్దుకుపోతున్నారని, బొంబాయి పోయి బొంబాయి నిర్మాతలను ఇరకాటాన పెట్టడం తన కిష్టంలేదని అన్నారు.

భాషా వివాదంవల్ల కొంత దెబ్బ తిన్న హిందీ నటులలో ముఖ్యుడు రాజకపూర్, 'మేరే నామ్ జోకర్' హిందీ చిత్రాన్ని ఉదకమండలంలో (కొంత) తీస్తూ వుంటే ప్రదర్శకులు ఆపుచేయించారు. 'మీావూరి సౌందర్యం దేశదేశాలకు చాటుతాను కదా, మీాకేమైనా నష్టం వస్తుందా?' అని నవ్వుతూ రాజ్ అడిగాడు.

'అదంతా మాకు తెలియదు. మద్రాసునుంచి ఆదేశాలువచ్చాయి' అని వారన్నారు. వాదించగా వాదించగా కొద్దిరోజులకు రాజకపూర్ మళ్ళీ షూటింగ్ జరిపి, ఎలాగో అలా ముగించి బొంబాయి చేరుకొన్నారు.

తెలుగు, తమిళ భాషలలో సినిమాతీసిన తనే ఇటువంటి యిబ్బందికి గురికావడంపట్ల రాజకపూర్ విచారం ప్రకటించారు. కళకు, కళాకారులకు ఎటువంటి హద్దులువుండవని, తాము అన్నింటికీ అతీతులమని చెప్పారు.

భాషా వివాదం, మనకు, మన దేశానికి కళంకం తెస్తున్నదన్నారు. సినిమాలు దేశైక్యతకు పాటుపడాలని కోరారు.

మహారాష్ట్రలో "రామ్ ఔర్ శ్యామ్", "దోకలియన్" (రాముడు భీముడు, లేతమనసులు హిందీ చిత్రాలు) ప్రదర్శించబడడానికి చాలా చిక్కులు ఏర్పడ్డాయి. దోకలియన్‌పై ఒక నెల తన వాటా సొమ్మును కొయినా భూకంప బాధితులకు విరాళంగా యిస్తానని నిర్మాత శ్రీ ఏ.వి. మెయ్యప్ప చెట్టియార్ ప్రకటించారు భీమ్‌సింగ్ 'ఆద్మి'(హిందీ గుడిగంటలు) మటుకు ఎటువంటి అవరోధాలు లేకుండా ప్రదర్శించబడుతున్నది.

ఈ భాషావివాదం కనుక జూన్ ఆరంభానికి పరిష్కారం కాకపోతే బహుశా హైదరాబాద్‌కు తన స్టుడియో తరలిస్తానని ఏ. వి. మెయ్యప్ప చెట్టియార్ హెచ్చరించారు.

మద్రాసులో హిందీ చిత్ర నిర్మాణానికి కొంత ముప్పు ఏర్పడింది. నిర్మాతలు ధైర్యంచేసి డబ్బు పెట్టలేక పోతున్నారు.

స్వంత స్టుడియోలు వుంచుకొని కూడా మహారాష్ట్ర స్టుడియోలలో



''ముద్దుపాప'' చిత్రంలో జానకి

నిర్మించడం వారికి కంటక ప్రాయంగా వుంది

సినిమా రంగానికిది చాలా గడ్డు కాలం!

అవార్డులకు నిజమైన ఆదరణ : పెద్దల వ్యాఖ్య

నందీ అవార్డుల కేమి, రాష్ట్రపతి, ప్రధాని అవార్డుల కేమి తగినంత ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల కొందరు ఫిలిం పెద్దలు అసంతృప్తి ప్రకటించారు.

అవార్డుల సీజనులో ఈ విమర్శలు, వ్యాఖ్యలు రావడం గమనార్హం.

ఒక సంవత్సరంలో అవార్డు పొందిన చిత్రం నిర్మాతకు ఒక చిత్ర నిర్మాణ వ్యయం పారితోషికంగా ఇచ్చివేయాలని శ్రీ బి. నాగిరెడ్డి అన్నారు అంటే ఒక నిర్మాతకు ఐదు లక్షల రూపాయలకు తక్కువ కాకుండా డబ్బు యివ్వాలన్న మాట.

అవార్డు పొందిన చిత్రాలకు అసలు పన్నులే వుండరాదని శ్రీ సుందరలాల్ నహతా అన్నారు.

విశేషించి అవార్డు చిత్రాలకు, వీలయితే అన్ని చిత్రాలకు వినోదపు పన్ను పూర్తిగా ఎత్తివేయాలని శ్రీ ఏ. ఎల్. శ్రీనివాసన్ అన్నారు.

ఈ సంవత్సరం 'నందీ అవార్డులకు' 16 తెలుగు చిత్రాలు పోటీ పడ్డాయి అవార్డు కమిటీలో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి(అధ్యక్షుడు), శ్రీ అయ్యగారి వీరభద్రరావు, డాక్టర్ వి. వి. రామరాజు వున్నారు. అన్ని సంవత్సరాలలో కంటె పోటీ ఈ ఏడే తీవ్రాతితీవ్రం.

"పద్మశ్రీ" నాగేశ్వరరావు సన్మాన విశేషాలు

24 సంవత్సరాల సినీ జీవితంలో 128 చిత్రాలలో నటించి, అమెరికా, ఆస్ట్రేలియాలు సందర్శించి, 'పద్మశ్రీ' బిరుదు వహించిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావును ప్రముఖ ఫిలిం పెద్దలు ఆహ్వాన సంఘంగా ఏర్పడి మార్చి మూడవ తేదీ రాత్రి హైదరాబాద్ సారథి స్టూడియోస్‌లో ఘనంగా సన్మానించారు.

అప్పుడు వారు కురిపించిన ప్రశంసా వర్షంలోని తేనె చినుకులు మాత్రం దిగువ పొందువరుస్తున్నాం:

సభాధ్యక్షుడు: మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ – భాగ్యనగర్‌లో ఫిలిం పరిశ్రమ సౌభాగ్యానికి పునాదిరాయి వేసింది శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, ఆయన సహచరులూను. ఆయన కళా నైపుణ్యం ఎంతైనా కొనియాడతగింది.

ముఖ్య వక్త, హిందీ హీరో రాజేంద్రకుమార్: నాగేశ్వరరావు నిరాడంబరత్వం, సత్పురుష లక్షణాలు ఆదర్శప్రాయం.

పి. పుల్లయ్య: సెల్యులాయిడ్‌కు నాగేశ్వరరావు చేసింది సువర్ణాక్షరాలలో చరిత్ర కెక్కుతుంది.

గుమ్మడి వెంకటేశ్వరరావు: విమర్శలలో కంటె మెప్పులలో ముప్పు వుందని తెలుసుకొని తప్పులు ఒప్పులు చేసుకొన్న గొప్ప వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు.

జమున : శ్రీ నాగేశ్వరరావుగారి ఆత్మ విశ్వాసం ఇతర కళాకారులకు ఆదర్శం. ప్రజలకు పనికివచ్చే పనులు చాలా చేశారు.

డాక్టర్ ప్రభాకరరెడ్డి : అనేక వ్యక్తుల సమూహశక్తి ఒక్క నాగేశ్వరరావులో వుంది.

శ్రీ దుర్గాప్రసాదరావు స్వాగతం చెప్పగా శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

నాగేశ్వరరావు తన గురించి తను

సన్మాన సభలో "పద్మశ్రీ" నాగేశ్వరరావు తన గురించి [illegible] యిలా చెప్పుకొన్నారు.

"ప్రజలు [illegible] [illegible] నటిస్తారు. [illegible]




"తల్లిప్రేమ"లో రామారావు, సావిత్రి

చేసిన యూనిట్ల విజయాలు. హైదరాబాద్‌లో ఫిలిం పరిశ్రమను నిలబెట్టినది నవయుగ శ్రీనివాసరావు గారు. నిలబెట్టే ఉద్దేశంతో నేను హైదరాబాద్ రాలేదు. బంగారు అక్షరాలలో నా సంగతి వ్రాసినా వ్రాయకపోయినా నన్ను తిట్టకుండా వుంటే అదే వజ్రాభిషేకం అనుకొంటాను. పద్మశ్రీ నాకిచ్చిన వార్నింగ్ "మంచిని యింకా పెంచుకో" అని. ఇందుకు తలవొగ్గడమే రేవు నేను చేసేపని.

"పూలరంగడు" శతదినోత్సవ విశేషాలు

11 కేంద్రాలలో శతదినోత్సవం



"లక్ష్మీనివాసం"లో ఎస్. వి. రంగారావు



"పాపకోసం"లో దేవిక, బేబీ రాణి

జరుపుకున్న "పూలరంగడు"కు ఉమ్మడి శతమానం మార్చి మూడవ తేదీన హైదరాబాద్‌లోని బసంత్ టాకీస్‌లో జరిగింది.

మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

హిందీనటుడు శ్రీ రాజేంద్రకుమార్ బహుమతులు అందజేశారు.

నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు. తమ చిత్ర విజయానికి కారకులైన అందరికీ అభినందనలు తెల్పారు.

ఆ రోజు సభలో వక్తల ప్రసంగ సుమాలను యిక్కడ మాల గ్రుచ్చుడమైంది.

శ్రీ తిమ్మారెడ్డి: చిత్రాలలో అసభ్య సన్నివేశాలుంటేనే డబ్బు చేస్తాయని కొందరు అంటారు. అది

అబద్ధమని, 'పూలరంగడు' చూడమని వారిని ఇప్పుడు నేను కోరుతున్నాను.

రాజేంద్రకుమార్ : ప్రజలు మెచ్చుకొన్న చిత్రమే మంచి చిత్రం. పూలరంగడు మంచి చిత్రం.

అడుర్తి సుబ్బారావు : చిత్రం విజయం గురించి నేను ఆందోళన పడుతూ వచ్చాను. సమకాలిక సెక్సు చిత్రాలు నన్ను భయపెట్టాయి. ప్రేక్షకులు ఆదరించి నన్ను మరింత భయపెట్టారు. మా కంటె ప్రేక్షకులు తెలివైన వారన్న పాఠం నేర్చుకొన్నాను.

అక్కినేని నాగేశ్వరరావు : ప్రజలకు దగ్గరగా వస్తున్నా. ఇంతకు మించిన ఆనందం ఏముంది ?

జమున : భూమికకు తగిన భామను, పాత్రకు తగిన పురుషుని ఎన్నుకోవడంలో శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారిని, శ్రీ అడుర్తి సుబ్బారావుగారిని ముందు చెప్పి ఆ తర్వాతనే మరెవ్వరినైనా చెప్పాలి.

దాశరథి : కష్టంలోనే సుఖముందని, ముళ్ళలోనే పువ్వుందని పూలరంగడు చెప్పాడు.

డాక్టర్ సి. నారాయణరెడ్డి : పూలరంగడు శృంగార రంగడు కాదు. సభ్య రంగడు.

పి. సూరిబాబు కాలధర్మం

నాటకాలలోనేమి, సినిమాలలోనేమి మాటలను, అక్షరాలను ప్రస్ఫుటంగా పలికి పదాలను విరిచి చెప్పడంలో, పాడడంలో ఒక విశిష్ట స్థాయి అందుకొన్న పువ్వుల సూరిబాబు విజయవాడలో 12 వ తేదీన కాలధర్మం చెందారు. ఆయన వయసు 57 సంవత్సరాలు. వస్తుతః గుడివాడ వాస్తవ్యులు.

ఆ మధ్య ఉజ్బెక్ సంగీతకారులు భారతదేశంలో పర్యటించినప్పుడు రషీద్ గొంతు ఎత్తి పాడితే చాలా దూరాలకు స్పష్టంగా వినిపించింది. అప్పుడు అందరూ అమ్మో, ఎంత గట్టిగా పాడగలరు అని ఆయన్ను మెచ్చుకొన్నారు.

అప్పుడు ఈ లేఖకునికి అనిపించింది. అయ్యో మన సూరిబాబు ఇక్కడవుంటే రషీద్ బాబులాంటి పాటగాడు, కనీసం రషీద్ బాబూ వంటి సూరిబాబువున్నాడని ఛాలెంజి చేసి చెప్పేవాళ్ళం, చూపేవాళ్ళం కదా అని.

సూరిబాబువంటి బలమైనగొంతు, మధురమైన గొంతు, దమ్మువున్న గొంతు అవన్నీకలసివున్న గొంతు, అలా చాలా కాలంవున్న గొంతు చాలా అరుదు.

యడవల్లి సూర్యనారాయణ, మాధవపెద్ది వెంకట్రామయ్య, స్థానం నరసింహారావు వంటి మేటి నటుల సంభాషణల ఉచ్చారణకే, అనగా పద్యానికే కాక గద్యానికే 'వన్స్ మోర్'లు పడే బంగారు రోజులవి.

సూరిబాబు అప్పుడప్పుడే నాటక



''తిక్క శంకరయ్య''లో రేలంగి, రామారావు.

రంగంలో విజయప్రవేశం చేసి పెద్దలతో సమానమైన స్థానం అందుకోడానికి ఆశాభావం చూపాడు. దశరథుడు, బృహస్పతి, యోగి మొదలయిన భూమికలలో ఒక విశిష్టస్థానం గడించాడు.

'సీతాకళ్యాణం'లో గౌతముడుగా సినిమారంగ ప్రవేశం జరిపి కనకతార, మాలపిల్ల, ఆడగాగల చిత్రాలలో నటించి, సంసార నారదలో వినోద నాయకు స్థాయి అందుకొని, ఆ తదుపరి సహ చిత్రనిర్మాత కూడా అయ్యారు.

నటి రాజేశ్వరి ఈయన అర్ధాంగి.

ప్రత్యగాత్మ జానపదం

పెక్కు తెలుగు సాంఘిక చిత్రాలకు, ప్రస్తుత 'రాజా పేద' కలర్ హిందీచిత్రానికి దర్శకత్వం వహించిన కె. ప్రత్యగాత్మ ఒక తెలుగు జానపద చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. ఆలయావారు తీయనున్న ఆ జానపదానికి పింగళి నాగేంద్రరావు రచన సాగిస్తారు.

"అర్ధరాత్రి"

'అర్ధరాత్రి' అగ్నిజ్వాలలకు కారణం ఏమిటి? అన్న ప్రశ్నకు చివరివరకు ఆత్రంగా సమాధానం

కోసం వేచిచూడవలసిన హైద్రాబాదు మూవీస్ వారి "అర్ధరాత్రి" డిటెక్టివ్ చిత్రం కాకపోయినా ఆ తరగతి వాటిలోని పట్టు, ఉత్కంఠ కలిగిన చిత్రం

సాంఘికచిత్రాలలో ఒక కొత్త తరహా ముఖ్యభూమికను భారతి సమర్ధంగా నిర్వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. జగ్గయ్య కూడా ఇంతముఖ్యభూమికను ధరించి చాలా కాలమైంది.

పి. సాంబశివరావు అనే దర్శకుని పరిచయంచేసే ఈ చిత్రం నిర్మాత ఆయన సోదరుడు పి. గంగాధర రావు.

"బంగారు గాజులు"లో బంగారంవంటి పాటలు

రవీంద్ర ఆర్టు పిక్చర్స్ వారి "బంగారు గాజులు" హైదరాబాద్ శ్రీ సారథి స్టూడియోస్‌లో మరొక షెడ్యూలు ముగించుకొని సగానికి పైగా సిద్ధమైంది. ఘంటసాల సంగీతం ఇందులో ప్రత్యేకించి చెప్పతగింది. నాగేశ్వరరావు, భారతి విజయనిర్మల, రేలంగి, పద్మనాభం మొదలయినవారు తారాగణంలో వున్నారు. సారథులు సి.ఎస్. రావు, తమ్మారెడ్డి.

కొత్తకథల కథనాలు

మార్చిలో అంకురార్పణ జరిపిన "జన్మభూమి" లో దర్శకుడు, కథకుడు గిడుతూరి సూర్యం ఒక జాతీయవీరుని సాహసగాథ చిత్రిస్తున్నారు. ఆంధ్ర చారిత్రక గాథలు కొన్నింటిని గుది గ్రుచ్చారు.

మార్చిలోనే శ్రీకారంచుట్టిన ఎమ్. ఎస్. ఆర్. ప్రొడక్షన్సు "కోటి విద్యలు కూటికొరకే" ఒక స్త్రీ తన సంసారంకోసం అన్నివిద్యలు నేర్చుకొన్నరీతిని నిరూపిస్తుంది. దర్శకుడు గిడుతూరి సూర్యం.

దర్శకుడు తాతినేని రామారావు మార్చిలో మరికొన్ని రీళ్ళు చుట్టిన జనరంజక సాంఘికం సున్నితహృదయంగల ఒక అనాథ యువతి (జమున) పరిస్థితులకు తలవంచి నీతికి తలఎత్తిన గాథ చిత్రిస్తున్నది.

సావిత్రి "విన్నారి మనసులు" ప్రేమపాశంలోని ఒక విశిష్టరూపాన్ని అపురూపపద్ధతిలో చిత్రీకరించింది.

జమున ద్విపాత్రాభినయం చేస్తున్న సూర్యచిత్ర "పెళ్ళిరోజు" "జీవితాన మరువలేము ఒకేరోజు, ఇరు జీవితాలు ఒకటిగా ముడివేసే రోజు" అని వెల్లడిచేస్తుంది.

* * *

హైదరాబాద్‌లో ఉదయశ్రీవారి "అమాయకుడు" మళ్ళీ కెమెరా దర్శనం చేసుకొన్నది. జమున, కృష్ణ కాంబినేషన్.

Edited and Published by V. V. Raghavaiah
and Printed by him at Jyothi Printers,
Congressoffice Road, Governorpet, Vijayawada-2.

THI, APRIL-68
GD NO. H 368



ందులో ప్రత్యేకించి చెప్పతగింది. నాగేశ్వరరావు, భారతి విజయనిర్మల, రేలంగి, పద్మనాభం మొదలయినవారు తారాగణంలో వున్నారు. సారథులు సి.ఎన్. రావు, తమ్మారెడ్డి.

ఇ
రోజు

*

హైదరాబా
'అమాయకుడు' మళ్ళీ
దర్శనం చేసుకొన్నది. జమున, కృష్ణ కాంబినేషన్.

Edited and Published by V. V. Raghavaiah
and Printed by him at Jyothi Printers,
Congressoffice Road, Governorpet, Vijayawada-2.